# బేసిక్స్

పుస్తకం 2

దేవుని స్వరూపం



క్రీస్తు సేవలో వున్న సహోదర సహోదరీలకు
సంపూర్ణ శిష్యత్వం

harvest

Works by Harvest or Harvest staff:

***BASICS Wholistic Discipleship***
- Book I: *Jesus the King*
- Book II: *The Image of God*
- Book III: *The Church*

***If Jesus Were Mayor: Transformation and the Local Church***
- International edition
- Abridged version

***On Earth as It Is in Heaven*** (12-part video series and workbook)

***Skills for Community Development***
- Participatory Learning
- Leadership
- Project Management

***The Church as a Window*** (video)

***Wholistic Ministry Training***
- A Christian Response to Human Need
- Biblical Wholism
- Servanthood
- The Kingdom of God
- Kingdom Math
- The Church as a Window
- Seed Projects
- Discipline of Love

***Vision for Carapita*** (video)

బేసిక్స్ పుస్తకం 2

# దేవుని స్వరూపం

క్రీస్తు సేవలో వున్న సహోదర సహోదరులకు సంపూర్ణ శిష్యత్వం

May be copied or cited without expressed permission—to advance the Kingdom.
May not be sold for profit.
May be translated or adapted with written permission.

Scripture taken from the HOLY BIBLE, NEW INTERNATIONAL VERSION.
Copyright © 1973, 1978, 1984 by International Bible Society. Used by permission.

Hymns cited in full are in the public domain.

BASICS
Wholistic Discipleship for Brothers and Sisters in Christ's Service
Book II: The Image of God
Copyright © 2005 by Harvest Foundation
Printed in India

Author: Robin Steen
Field Testers: Harvest Staff Worldwide
Cover and Workbook Design: Brian Gammill
Editor: Karla Tesch
Illustrations: Robin Steen, Babette Wood

Inquiries about this and other wholistic ministry materials:
Harvest
PO Box 2670
Phoenix, Arizona 85002-2670 USA
Telephone: (602) 258-1083

Harvest teaching materials in English and other languages
may be downloaded from our Web site:

www.harvestfoundation.org

మనల్ని తన స్వరూపంలో సృష్టించి,
తన పోలికలోనికి మార్చుకొని, తన స్వభావాన్ని
ప్రతిబింబించేలా సిద్ధపరిచిన దేవునికి
సంపూర్ణ స్తుతి కలుగు గాక

## తర్ఫీదు ఇచ్చేవారి ముఖ్య లక్షణం

ఒకరోజు కార్ల్ బార్త్ అనే వేదాంతపండితుడు సెమినరీలోని విద్యార్థులకు బోధిస్తున్నాడు. సంఘకాపరి విజయాలు సాధించాలంటే ఏం చేయాలో ఆయన వారికి బోధిం చాలనుకున్నాడు. విద్యార్థులు పుస్తకాలు చేతిలో పట్టుకొని బార్త్ చెప్పే విషయాలు వ్రాసుకోడానికి సిద్ధంగా వున్నారు. పుస్తకాలు ప్రక్కన పెట్టమని బార్త్ చెప్పారు. ఎందుకంటే బార్త్ చెప్పే విషయాన్ని ఎవరూ మర్చిపోలేరు.

ఆయన చెప్పిన రహస్యంలో మూడు విషయాలున్నాయి. మొదటిది – మనుష్యుల్ని ప్రేమించండి. రెండవది – మనుష్యుల్ని ప్రేమించండి. తర్వాత విషయమేమిటో ఊహిం చండి! మూడవది – మనుష్యుల్ని ప్రేమించండి.

శిష్యత్వం విజయం సాధించాలన్నా ఇదే కీలకమైనది. మీ సందేశాలు, మీ బోధనోపకరణాలు ఎంత మంచివైనప్పటికీ, మీరు శిష్యుల్ని ప్రేమించనట్లయితే, మీరు ప్రయోజనకరమైన తర్ఫీదు దారుడు కాలేరు.

తర్ఫీదుదారునిగా విజయాలు సాధించాలనుకుంటున్నారా? అయితే ‘‘శిష్యుల్ని ప్రేమించండి.’’

# విషయ సూచిక

**బేసిక్స్**కు ఆహ్వానం –సాటిలేని శిష్యత్వపు అనుభవం ........ ix

అన్వేషణాత్మక అధ్యయనం ........ x

## బేసిక్స్ –2 పాఠాలు

నమూనా పాఠం ........ 1

1. దేవుని స్వరూపం ........ 13
2. ఆదిలో దేవుడు ........ 25
3. ఆయన మహోన్నత పరిపాలకుడు ........ 35
4. తండ్రి హృదయం ........ 49
5. దేవుడు క్షమామూర్తి ........ 63
6. దేవుడు దీర్ఘశాంతుడు ........ 77
7. దేవుడు పరిశుద్ధుడు ........ 89
8. ఏకత్వం, మరియు త్రిత్వం ........ 101
9. ఆత్మతో నింపబడడం ........ 113
10. పరిశుద్ధాత్మ పరిచర్య ........ 127
11. దేవుడు, మరియు అదృశ్యలోకం ........ 139
12. నాలో ఉన్న దైవస్వరూపం ........ 155

## శిక్షకుని తర్ఫీదుదారు మార్గదర్శి

**బేసిక్స్** గురించి ........ 167

# బేసిక్స్‌కు ఆహ్వానం —
## సాటిలేని శిష్యత్వపు అనుభవం

ప్రియ శిక్షకా,

శిక్షకునిగా పరిచర్య చేస్తున్నందుకు, **బేసిక్స్** పాఠ్యాంశాలను ఉపయోగించుకోవాలని నిర్ణయించుకున్నందుకు ధన్యవాదాలు.

**బేసిక్స్-1**లో మీరు సాటిలేని శిష్యత్వపు అనుభవం గురించి తెలుసుకొని ఉండవచ్చు. లేనట్లయితే, మిమ్మల్ని ఇప్పుడు **బేసిక్స్**కు ఆహ్వానిస్తున్నాం. నూతన, మరియు పరిణతి చెందిన విశ్వాసులను సంపూర్ణ మరియు వాక్యానుసారమైన జీవనవిధానానికి నడిపించడానికి ఈ పాఠ్యాంశాలు శిక్షకులకు ఒక ఉపయోగకరమైన సాధనం.

వాక్యం గురించి అవగాహన ఉన్న క్రైస్తవ శిష్యుల్ని, దేవుడు ప్రేమిస్తున్న సర్వలోకానికి తమ జీవితాల ద్వారా దేవుని స్వరూపాన్ని ప్రతిబింబిస్తున్నవారిని కూడా **బేసిక్స్** పాఠ్యాంశాలు అభివృద్ధి పథం లోనికి నడిపిస్తాయి. ఆంగ్ల భాషలో BASICS అనే పదం Brothers And Sisters In Christ's Service లోని తొలి అక్షరాల సముదాయం. క్రీస్తు శిష్యత్వపు మూలసూత్రాలను బోధించడం మరియు దేవుణ్ణి పొరుగువారిని ప్రేమించడంలో అవగాహన కల్పించడమే ప్రధానోద్దేశంగా కలిగిన ఈ పాఠ్యాంశాలకు **బేసిక్స్** అనే పేరు సార్థకత నిస్తోంది.

**బేసిక్స్ పాఠ్యపరంపర ప్రత్యేకతలు:**

- **బేసిక్స్** సంపూర్ణమైనది. దేవునికి తన సృష్టిపట్ల ఉన్న శ్రద్ధను ఇది నొక్కి చెబుతుంది.
- **బేసిక్స్** వాక్యానుసారమైంది.
- **బేసిక్స్** చిన్న బృందాలకు, సంస్థాగత సభ్యత్వంలేని కూడికలకు వ్యక్తిగత సలహాదారుల సంబంధ బాంధవ్యాల్లోను ఉపయోగకరంగా వుంటుంది. శిక్షకులు తరగతి గదిలో బోధించే ఉపాధ్యాయులు కాదు, వారు స్నేహభావం కలిగిన సహకారులు. చురుకుగా పరస్పర అధ్యయనంలో పాల్గొనే అభ్యర్థులే శిష్యులు.
- **బేసిక్స్** అన్వేషణాత్మక అధ్యయనాన్ని, ఈ అధ్యయనాన్ని బలోపేతం చేయడానికి అభ్యాసాలను అందిస్తుంది.
- **బేసిక్స్** ఆచరణాత్మకమైనది. శిష్యులు బృంద సమావేశాల మధ్య పాఠాలను ఆచరణలో పెట్టాలి.

**బేసిక్స్ 2** పేరు **దేవుని స్వరూపం.** ఈ పుస్తకంలోని పన్నెండు పాఠాల్లో శిష్యులు సృష్టికర్త గురించి త్రిత్వం గురించి పరిశుద్ధాత్మ గురించి దేవుని స్వభావ లక్షణాల గురించి దృశ్యాదృశ్యమైన జగత్తుపై దేవుని సార్వభౌమత్వం గురించి దేవుని స్వరూపంలో సృష్టించబడిన తమ గురించి పరిశోధనాత్మకంగా అధ్యయనం చేయడంతోబాటు ఆ ఆధ్యయనాన్ని ఆచరణలో కూడ పెడ్తారు:

- **బేసిక్స్ 2 పాఠ్యాంశాలు:** ప్రధాన పాఠం, మరియు పన్నెండు శిష్యత్వ పాఠాలు
- **శిక్షకుని మార్గదర్శి: బేసిక్స్** గురించి శిష్యత్వం గురించి సహాయకరమైన సమాచారం
- **అధ్యయన మార్గదర్శి:** శిష్యుల కొరకు ముఖ్యమైన పాఠ్యభాగాలు

మొదలైన వాటిని మీరు చూడగలరు.

దేవుని స్వరూపాన్ని ప్రతిబింబించే శిష్యులను సిద్ధం చేయడానికి ప్రభువు మిమ్మల్ని నడిపించు గాక.

క్రీస్తు పరిచర్యలో సహోదర సహోదరీలు

# హార్వెస్టు సిబ్బంది

# అన్వేషణాత్మక అధ్యయనం

## చిన్న బృందాల పర్యవేక్షణకు తగు సూచనలు

- కుర్చీలను వృత్తాకారంలో అమర్చి అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొనేలా చేయండి.
- బృందాన్ని నడిపించేటప్పుడు మీరు కూర్చోండి, నిలబడవద్దు. మీరు కూడా అభ్యర్థులతోబాటు అధ్యయనం చేస్తూ వారికి సలహాల నిస్తూ బృందానికి మీ సహాయ సహకారాల నందించండి.
- వాక్యం గురించి, సంబంధిత సందేహాల గురించి బృందాన్ని చర్చలో నడిపించండి.
- శిష్యులు చర్చతో సంబంధమున్న తమ వ్యక్తిగత అనుభవాలను ఇతరులతో పంచుకోవాలి.
- అభిప్రాయ సేకరణ జరిపి శిష్యులు సూచించిన పరిష్కారాలను బోర్డుపైన లేక కాగితంపైన వ్రాయండి.
- విపుల చర్చ అవసరమైన సందర్భాల్లో శిష్యులను చిన్న బృందాలుగా చేయండి. తర్వాత, ఈ బృందాలన్నీ తమ నివేదికలను ఐక్య బృందంగా సమావేశమై చర్చించాలి.
- భావనల గురించి వర్ణించడానికి బొమ్మలు రేఖాచిత్రాలు వస్తువులు కథలు మొదలైనవాటిని ఉపయోగించండి.
- అభ్యర్థులు జవాబులను అన్వేషించాలి, సమస్యలకు మీ అంతట మీరే పరిష్కారాలను సూచించవద్దు.
- బోధించకండి. మీ వివరణలు మితంగా ఉండాలి. బదులుగా, శిష్యులు వాక్యాన్ని పఠిస్తూ ఆచరణలో అనువర్తించుకుంటునప్పుడు పాఠోద్దేశాన్ని రాబట్టండి.
- పాఠంలోని ప్రతి భాగంలోను, అంటే ప్రార్థనల్లోను ఆలోచనల్లోను కార్యక్రమంలో పాల్గొనడం లోను అనువర్తనలోను శిష్యుల పాత్రను ప్రోత్సహించండి.
- తప్పు జవాబులను సరిదిద్దేటప్పుడు అత్యుత్సాహాన్ని చూపకండి. ఇది విశాలభావాలకు బృందచర్చకు ఆటంకం కలిగిస్తుంది.
- శిష్యులు పాఠాలను ఆచరణలో పెట్టేలా ప్రోత్సహించండి.

## ప్రశ్నలు

- చర్చకు దారితీసే విధంగా శిష్యులను ప్రశ్నల నడగండి. కేవలం 'అవును', లేక 'కాదు' అనే జవాబు కలిగిన ప్రశ్నల నడగకపోవడమే మంచిది.
- ఒక అభ్యాసం, లేక వచనం తర్వాత దిగువ పేర్కొన్న క్రమంలో ప్రశ్నల నడగండి.

- ❑ మీరు ఏమి విన్నారు? ఏమి చూశారు?
- ❑ మీరు వినిన, లేక చూచిన సంగతుల అర్థమేమిటి?
- ❑ మీరు వినిన, లేక చూచిన సంగతుల గురించి ఏమి ఆలోచిస్తున్నారు?
- ❑ వాటిని ఏ విధంగా అనువర్తించవచ్చు?

**శిక్షకునికి ఉండవలసిన లక్షణాల**

- జీవం ఉట్టిపడేలా ఉత్సాహంతో బోధించండి. శిష్యులను మీ జీవితానుభవాల్లోనికి చేర్చుకోండి.
- సత్యాన్వేషణలో ఇతరులను ప్రోత్సహించండి.
- నిర్దిష్ట సమావేశాల మధ్య లభించిన కొద్ది సమయంలో మీరు శిష్యులతో సంభాషిస్తూ వారికి వివరించండి, వారిని బలపర్చండి, ప్రోత్సహించండి, సలహాలివ్వండి, మాదిరి చూపండి.
- పాఠాన్ని బోధించడానికి అధ్యాత్మికంగా మానసికంగా సిద్ధపడండి. వాక్యపఠనంలోను ధ్యానంలోను ప్రార్థనలోను దేవునితో సమయం గడపండి.
- క్రీస్తును వెంబడించడం గురించి మీకు తెలిసిన సంగతులన్నీ మెలకువతో బోధించండి.

# పాఠాలు



- ప్రధాన పాఠ్యాంశదర్శిని
- పన్నెండు శిష్యత్వ పాఠాలు

# నమూనా పాఠం

పాఠం #

శిక్షకులు: **బేసిక్స్** లోని ప్రతి పాఠాన్ని మీరెంత బాగా చెప్పగలరో తెలుసుకోడానికి ప్రధాన పాఠ్యాంశదర్శినిని చదవండి. ప్రయోజనకరమైన వయోజనుల అధ్యయనం కొరకు పరిశోధనా ఫలితంగా రూపు దిద్దుకున్న ప్రామాణిక పాఠ్యక్రమాన్ని **బేసిక్స్** అనుసరిస్తోంది.

మొదటగా, శిష్యులు పాఠానికి అవసరమైనవాటిని కలిగి ఉండేలా చూడండి:

- శిషుల వద్ద **బేసిక్స్ 2** ఉన్నట్లయితే, వారిని అధ్యయన మార్గదర్శి ప్రతిని చూడమనండి. ఇది పుస్తకం చివర ఉంటుంది. (అన్వేషణ త్వరితంగా పూర్తయ్యేలా శిష్యులు ఈ సమావేశాల్లో క్లుప్త ప్రతిని మాత్రమే ఉపయోగించాలి.)
- శిష్యుల వద్ద **బేసిక్స్ 2** లేనట్లయితే అధ్యయన మార్గదర్శిలో కంఠత వచనం ఉన్న పుటలను నకళ్లు తీసి ఇవ్వండి.

ప్రతి పాఠం మొదట్లో 'ఫలితాలు' అనే విభాగం పాఠ్య లక్ష్యాలను తెలియజేస్తుంది:

> **ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు తప్పనిసరిగా . . .**
>
> ➢ **ఫలితం 1**
>
> ➢ **ఫలితం 2**

- 'ఫలితాలు' శిష్యుల్లో నిర్దేశిత లక్ష్యాలను తెలియజేస్తుంది. శిష్యుల అవగాహన, మరియు ప్రవర్తనలు సంగ్రహరూపమిది.
- ప్రతి పాఠం పూర్తయిన తర్వాత, శిక్షకులు వాస్తవ ఫలితాలను నిర్దేశిత లక్ష్యాలతో సరిపోల్చి చూడడానికి 'ఫలితాలు' విభాగం ఉపయోగపడుతుంది.

### ప్రారంభ ప్రార్థన

పాఠాన్ని ప్రార్థనతో ప్రారంభించాలని ప్రారంభ ప్రార్థన జ్ఞాపకం చేస్తుంది. ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:



ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.

ప్రారంభ పాఠాల్లో శిక్షకుడు ఈ క్రింది విషయాల్లో మాదిరి చూపించాలి:

- దేవుడు వెల్లడి చేసిన తన సత్యమునే ఈవి కొరకు ఆయణ్ణి ఆరాధించండి.

- సత్యాన్ని గ్రహించేలా, సత్యాన్ని అనుసరించేలా హృదయాలను తెరవమని పరిశుద్ధాత్మను అడగండి.
- ప్రార్థనకు జవాబిస్తున్నందుకు ప్రభువుకు వందనాలు చెల్లించండి.
- అభ్యర్థుల అవసరతలకొరకు విజ్ఞాపన చేయండి.



## సమీక్ష

గత పాఠంలోని ఫలితాల లక్ష్యసిద్ధి గురించి తెలుసుకోడానికి సమీక్ష సహాయపడుతుంది. సమీక్షలో మూడు భాగాలున్నాయి:

**పాఠం సమీక్ష**
**అనువర్తన అనుభవాలు**
**శిక్షకుని పరిశీలనలు**

### పాఠం సమీక్ష

ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

సూచనలు:

- గత పాఠంలోని చిత్రపటాలను చూపించడం ద్వారా ఆ పాఠాన్ని శిష్యులకు జ్ఞాపకం చేయండి.
- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించమని శిష్యుల నడగండి.
- గత పాఠంలోని ప్రధాన వచనాన్ని గుర్తు చేసుకొని మళ్లీ చెప్పమని శిష్యుల నడగండి.

### అనువర్తన అనుభవాలు

ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

సూచనలు:

- తమ స్వంత అనువర్తన అనుభవాలను క్లుప్తంగా వివరించమని శిష్యుల నడగండి.

- బృందంలోని శిష్యుల సంఖ్య ఎనిమిదిని మించినట్లయితే, వారిని చిన్న బృందాలుగా విభజించండి.
- సాధ్యమైనంత ఎక్కువగా శిష్యుల నివేదికలను వినడానికి ప్రయత్నించండి. విమర్శించ వద్దు. బృందంలో ఎవరైనా ఒకరు నివేదికలను చదివేలా చేయండి.

**శిక్షకుని పరిశీలనలు**

ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.

సూచనలు:

- శిష్యులు తమ అధ్యయనాన్ని అనువర్తించేలా, వారి ప్రయత్నాలను ఆమోదించండి. వారిలోని సామర్థ్యాలను ఎత్తి చూపండి. అవసరమైన సందర్భాల్లో వారిని మృదువుగా సరిదిద్దండి. నిరుత్సాహపర్చవద్దు.
- ఎవరికైనా సమస్య ఎదురైనప్పుడు పరిష్కారాన్ని సూచించమని బృందాన్ని అడగండి.



## పరిచయం

పరిచయంలో మూడు భాగాలున్నాయి:

**ప్రధాన అభ్యాసం**
**సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు**
**వారధి**

**ప్రధాన అభ్యాసం**



రూపకం

ప్రధాన అభ్యాసం ఒక రూపకం గానీ సచిత్రవర్ణన గానీ, పాట గానీ లేక పఠనం గానీ కావచ్చు. ఇది పాఠ్యాంశాన్ని పరిచయం చేస్తుంది. ప్రతి పాఠంలోను నిర్దిష్టమైన ఆదేశాలున్నాయి. వీటిని నకళ్లు తీసి అందరికి అందేలా ముందుగా సిద్ధపడండి.

ప్రధాన అభ్యాసం సచిత్రవర్ణన అయినట్లయితే, ఆ పటాన్ని అధ్యయన మార్గదర్శి ప్రతిలో గాని లేక పాఠం నకలు ప్రతిలో గాని చూడమని శిష్యులకు చెప్పండి.

### సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు

**బేసిక్స్**లో పుట ఉపాంతంలో కొన్ని చిహ్నాలు కనిపిస్తాయి. ఇవి పాఠంలో మీరెక్కడ ఉన్నారో సూచిస్తాయి. **బేసిక్స్**లో వివిధ సంకేతాలు కూడా కనిపిస్తాయి:

- ఇవి ఆదేశాలను సమాచారాన్ని సూచిస్తాయి.

❑ ఇవి అన్వేషణ కొరకు ప్రశ్నల్ని సూచిస్తాయి.

☑ ఇవి బృందాన్వేషణలో సంభావ్యమైన ప్రతిస్పందనలను సూచిస్తాయి.

సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు ప్రధాన అభ్యాసంలో పరిచయమైన భావనల మీద చర్చను ప్రోత్సహిస్తాయి. ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- శిష్యులు అభ్యాసాన్ని లోతుగా అన్వేషించేలా వారిని ప్రశ్నలడగండి.

సూచనలు:

- ఈ ప్రశ్నల్ని మార్గదర్శకాలుగా ఉపయోగించండి. ప్రశ్నల నడగడానికి సందేహించకండి.
- శిష్యుల పరిశీలనలపై, పాఠ్యాంశంపై, పాఠ్యాంశంలో పరిచయమైన బైబిలు ఆదేశంపై, బైబిలు ఆదేశానికి శిష్యులకు మధ్య ఉన్న సాపేక్షత గురించి ప్రశ్నల నడగండి.

### వారధి

ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- పరిచయం నుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

సూచన:

- పాఠంలోని ప్రకటనను, లేక విభాగాల మధ్య ఉన్న ఇటువంటిదాన్ని దేన్నైనా వారధిగా ఉపయోగించండి.

## అధ్యయనం

**ప్రధాన వచనం**

**ప్రతి పాఠంలోని ప్రధాన వచనం గ్రంథపుచుట్ట పైన కనిపిస్తుంది.**

అధ్యయనం పాఠంలోని ప్రధాన భాగం. ఈ భాగంలోనే శిష్యులు వాక్యాన్ని అధ్యయనం చేసి లోతుగా అన్వేషిస్తారు. అధ్యయన మార్గదర్శిలో ఇది ఒక శీర్షిక (పుస్తకం చివర్లో ఉన్న అధ్యయన మార్గదర్శిని శిష్యులు పాఠాల మధ్యలో ఉపయోగించుకోవాలి). అధ్యయనంలో మూడు భాగాలున్నాయి:

**ప్రధాన వచనం, మరియు అన్వేషణ ప్రశ్నలు**

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**

**అదనపు శక్తి**

**సంగ్రహ వచనం**

### ప్రధాన వచనం

పాఠంలోని ప్రధానాంశం ఈ వచనంలో ఇమిడి ఉంటుంది.

- ప్రధాన వచనాన్ని చూడమని శిష్యుల నడగండి. ఆ వచనం చదవండి. లేక, బృందంలో ఎవరైనా ఒకరు ఆ వచనాన్ని బిగ్గరగా చదవండి. అన్వేషణ ప్రశ్నల విషయంలో కూడా ఈ ప్రకారమే చేయండి.

### అన్వేషణ ప్రశ్నలు

బృంద సభ్యులు ప్రధాన వచనపు భావాన్ని, ఆ వచనంలో అంతర్లీనంగా ఉన్న భావనలను తెలుసుకొనేలా అన్వేషణ ప్రశ్నలు సహాయపడతాయి. ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- ప్రశ్నలపైన క్లుప్త చర్చను నడిపించండి.

సూచనలు:

- తమ అభిప్రాయాలను అవగాహనను వెల్లడి చేయమని శిష్యుల నడగండి. నిర్దిష్టమైన జవాబుకొరకు ఎదురు చూడకండి. ''మీరేమనుకుంటున్నారు?'' అని అందరినీ ప్రశ్నించండి.
- అన్వేషణ కొరకు ఈ సమయాన్ని ఉపయోగించండి. పాఠంలోని సిద్ధాంత భావనలను అప్పుడే బోధించవద్దు.

### ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు

ఆలంబన వచనాలు ప్రధాన వచనాన్ని విశదీకరిస్తాయి. ఆలంబన వచనాల్లో కూడా శిష్యుల అన్వేషణ కొరకు కొన్ని అన్వేషణ ప్రశ్నలు కనిపిస్తాయి. ప్రధాన భావనను నొక్కి చెప్పడానికి, లేక బలపర్చడానికి శిక్షకులు అదనపు వాక్య భాగాలను సైతం పరిచయం చేయవచ్చు.


బృందాన్వేషణ

ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- అన్వేషణ ప్రశ్నల నుపయోగిస్తూ వాక్యాన్ని అన్వేషించమని శిష్యుల నడగండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.

సూచనలు:

- ప్రతి చిన్న బృందానికి ఒక బైబిలు ఉండాలి; నాయకుడు కూడా ఉండాలి.
- బైబిలు వచనాలను పఠించి, ప్రశ్నలను చర్చించమని బృందాల నడగండి.
- ప్రతి బృందనాయకుడు తన బృందం సూచించిన పరిష్కారాలను ఇతరులతో పంచుకోవాలి.
- మీరు సూచించిన పరిష్కారాలను ఒక బోర్డుపైనగానీ, లేక కాగితంపైన గానీ వ్రాయవచ్చు. దృశ్యమాధ్యమం అన్వేషణలను బలపరుస్తుంది.
- ప్రతిస్పందనలను విమర్శించవద్దు. బదులుగా, ఇతర వివరణల నడగండి. జవాబులను ''ఒప్పు'' మరియు ''తప్పు'' అని తీర్మానించవద్దు.
- శిష్యుల వద్ద పుస్తకాలు గానీ నకళ్లు గానీ లేనట్లయితే, పాఠం ప్రారంభించడానికి పూర్వం, అందరికి కనబడేలాగా ప్రశ్నలను బోర్డుపైన వ్రాయండి.

**అదనపు శక్తి**

శిష్యుల అధ్యయనానికి ఇది అదనపు శక్తి నిస్తుంది. అదనపు శక్తిలో మూడు భాగాలున్నాయి: అభ్యాసం, కంఠస్థం చేయడం, మరియు ప్రధాన భావనల సమీక్ష.

<u>అభ్యాసాలు</u>


పాట

పాఠ్యబోధనకు అదనపు శక్తినిచ్చే రూపకం సచిత్రవర్ణన పాటలు లేక పఠనాల్లాగానే అభ్యాసాలు కూడా అధ్యయన పరికరాల్లోనివే. ప్రతి పాఠంలోను నిర్దిష్టమైన ఆదేశాలున్నాయి. వీటిని నకళ్లు తీసి అందరికి అందేలా ముందుగా సిద్ధపడండి.

ప్రధాన అభ్యాసం సచిత్రవర్ణన అయినట్లయితే, ఆ పటాన్ని అధ్యయన మార్గదర్శిలోగానీ లేక పాఠం నకలు ప్రతిలో గానీ చూడమని శిష్యులకు చెప్పండి.

<u>కంఠస్థం చేయడం</u>

ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- అధ్యయన మార్గదర్శిలోని కంఠత వచనాల కార్డుల నుపయోగిస్తూ బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేయండి.

సూచనలు:

- కంఠత వచనం పుటలను నకళ్లు తీసి దళసరిగా ఉన్న అట్టపై అతికించి కత్తిరించండి. అందరికి సరిపోయేలా కావలసినన్ని సిద్ధపరచండి. ప్రస్తుత పాఠ్యాంశపు ప్రధాన వచనపు కార్డులను శిష్యులకు పంచి పెట్టండి.
- బృందమంతా వచనాన్ని సమీక్షించండి. అవసరమైనట్లయితే, వచనాన్ని పదాలవారీగా విడదీయండి. కార్డు చూడకుండా మళ్లీ మళ్లీ పలుకుతూ వచనాన్ని కంఠస్థం చేయండి.
- శిష్యులు వచనపు కార్డును కనబడేలా పెట్టుకొని సమావేశాల మధ్యలో తరచుగా సమీక్షిస్తూ ఉండాలి.

<u>ప్రధాన భావనల సమీక్ష</u>

వచనాలు, చర్చ, మరియు అభ్యాసాల ద్వారా అధ్యయనం చేసిన ప్రధానాంశాలను సమీక్షించడానికి ఇదొక చక్కని అవకాశం. ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

పెంపొందించ వలసిన భావనలు

- పాఠంలోని ప్రధాన భావన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. శిష్యులు వాటిని గుర్తిస్తూ ఉన్నప్పుడు వారు ప్రధానాంశాలను గుర్తించారని నిర్ధారించడానికి ఈ క్రింది పట్టికను టూకీగా చూడండి.

సూచనలు:

- పాఠాన్ని అర్థమయ్యేలా వివరించడం కొరకు ముందుగానే ఈ విభాగాన్ని చదవండి.
- అధ్యయనం ద్వారా శిష్యులు నేర్చుకున్న అంశాలను సంగ్రహంగా పేర్కొనమని అడగండి. శిష్యులు పలు భావనలను గుర్తించేవరకు చర్చను కొనసాగించండి. మర్చిపోయిన అంశాల కొరకు టూకీగా పట్టికను సమీక్షించండి.
- ఈ చర్చా సమయంలో ప్రధాన భావనల పట్టికను శిష్యులకు చదివి వినిపించ వద్దు. ఆ పట్టికను వారికి చూపించవద్దు.

**సంగ్రహ ప్రకటన**

ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- సంగ్రహ ప్రకటను బిగ్గరగా చదవండి. పాఠాన్ని మీ స్వంత మాటల్లో కూడా సంగ్రహంగా చెప్పవచ్చు.



# అనువర్తన

అనువర్తన పాఠంలో అతి ప్రధానమైన భాగం! పాఠంలో అంతర్లీనంగా ఉన్న అంశాలను శిష్యులు అన్వేషించడానికి, తదుపరి వారు పాఠాన్ని అనువర్తించడంలో ముందడుగు వేయడానికి ఇది సహాయం చేస్తుంది. ఈ విభాగంలో అయిదు భాగాలున్నాయి. మొదటిది:

**మాదిరి ప్రశ్నలు . . .**

**. . . సంభావ్యమైన ప్రతిస్పందనలు**



బృందాన్వేషణ

శిష్యులు ఒక బృందంగా అన్వేషణ చేయడానికి, పాఠాన్ని ఎవరికి వారు తమ జీవితానికి అనువర్తించుకోడానికి ఇది సహాయపడ్తుంది. ప్రతి పాఠంలోను, అనువర్తన గురించి ఒక ప్రశ్న (❑), ప్రతిస్పందన పట్టిక (☑) కనిపిస్తాయి. ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- శిష్యులు పాఠాన్ని తమ జీవితానికి అనువర్తించుకొనేలా సహాయం చేయండి.

సూచనలు:

- సంభావ్యమైన అనువర్తనలపై చర్చను నడిపించండి.
- అవసరమైనట్లయితే సూచించబడిన ప్రతిస్పందనల నుపయోగిస్తూ బృందంలో చింతనాసక్తికి నాంది పలకండి.
- వ్యక్తిగత ధ్యానం కొరకు, పర్యావలోకనం కొరకు, అనువర్తన కొరకు అధ్యయన మార్గదర్శి చివర్లో ఉన్న అదనపు వచాలను శిష్యులకు సూచించండి.
- ఈ ప్రశ్నలు ప్రతిస్పందనలు బృందచర్చలో చోటు చేసుకొనే సాధారణ ఉదాహరణలని గుర్తించండి. ప్రశ్నల పొందిక విషయంలో బృందం గురించి మీకు ఉన్న అవగాహన నుపయోగించండి.

**వ్యక్తిగత పర్యావలోకనం, మరియు నిర్ణయం**

శిష్యులు వ్యక్తిగతంగా ఆలోచన చేయడానికి, పాఠాన్ని తమ జీవితానికి అనువర్తించుకొనేలా నిర్ణయం తీసుకోడానికి ఇది ఒక చక్కని అవకాశాన్నిస్తుంది. ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తిస్తారో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యుల ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:
  - వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?
  - మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

**విజ్ఞాపన**

శిష్యులు తమ అనువర్తన తీర్మానాలను ఇతరులతో పంచుకొని పరస్పరం ప్రార్థించడానికి ఇది ఒక అవకాశాన్నిస్తుంది. ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్లు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

**వారధి ప్రశ్న**

ఇది తదుపరి పాఠానికి దారితీసే క్లుప్త ప్రశ్న. ఈ ప్రశ్నకు జవాబు చెప్పనక్కర్లేదు. ఈ ప్రశ్నను తదుపరి పాఠంలో చర్చించాలి. ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- వారధి ప్రశ్న నడగండి. అయితే, ఈ ప్రశ్నకు జవాబు చెప్పనక్కర్లేదు, చర్చించ నక్కర్లేదు.

**ముగింపు**

ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించేముందు తుది ఆదేశాలన్నిటిని చెప్పండి.


ప్రార్థన

సూచనలు:

- పాఠం గురించి ఒక పంక్తిలో సంగ్రహంగా వ్రాయండి.
- ప్రధాన వచనాన్ని, కంఠత వచనపు కార్డుల ఉపయోగాన్ని సమీక్షించండి. అలాగే, శిష్యులు ఆలంబన వచనాలను కూడా ధ్యానం చేయాలని చెప్పండి.
- శిష్యులు తదుపరి సమావేశంలో తమ అనువర్తన అనుభవాల గురించి ఒక నివేదికను సమర్పించాలని జ్ఞాపకం చేయండి. జ్ఞానం కొరకు ధైర్యం కొరకు పాఠాన్ని అనువర్తించు కొనే సిద్ధమనస్సు గురించి కూడా ప్రార్థించాలని జ్ఞాపకం చేయండి.

- ప్రార్థనలో నడిపించండి; లేక ప్రార్థనలో నడిపించమని ఎవరినైనా అడగండి:
  - అధ్యయనంలో దేవుడు తన ఆత్మ ద్వారా నడిపిస్తున్నందుకు వందనాలు చెల్లించండి.
  - అధ్యయనంలో మీరు నేర్చుకున్నవాటి గురించి వందనాలు చెల్లించండి.
  - శిష్యులు తమ అధ్యయనాన్ని అనువర్తించుకొనేలా సహాయపడమని దేవుణ్ణి వేడుకోండి.

**అనుసరణ**

బృందసమావేశాల మధ్యన ఉన్న సమయం అనుసరణకు అనుకూలంగా ఉంటుంది. శిక్షకులు శిష్యుల జీవితాలను అనుసరణవైపు మళ్లించడానికి ఈ సమయం అనువైనది కూడా. శిష్యత్వంలో ఇది చాలా ముఖ్యమైన అంశం! ఈ క్రింది విధంగా చేయాలని పాఠం ఆదేశిస్తుంది:

**అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు తప్పకుండా ఉండవలసినవి:**

- **సమావేశాల మధ్య ఉపదేశం**
- **సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు**

**(శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)**

సూచనలు:

- సమావేశాల నడుమ ప్రతి శిష్యుణ్ణి కనీసం ఒక్కసారైనా పలకరించండి. అలా పలకరించడం వీలుకానట్లయితే, కనీసం టెలిఫోన్ ద్వారానైనా పలకరించండి. పాఠం అనువర్తన విషయంలో శిష్యులను ధైర్యపర్చి వారికి సహాయం చేయడానికి ఈ సమయం అనుకూలంగా ఉంటుంది.
- శిష్యత్వ శిక్షణ కాలంలో ఈ క్రింద పేర్కొన్న కార్యక్రమాల ద్వారా బృంద సభ్యులతో వ్యక్తిగత పరిచయాన్ని పెంచుకొనండి:
  - శిష్యులను వారి గృహాల్లో ఉద్యోగ స్థలాల్లో దర్శించండి.
  - వారి కుటుంబసభ్యుల గురించి సహోద్యోగుల గురించి స్నేహితుల గురించి తెలుసుకోండి.
  - మీరు వెళ్లిన స్థలాలకు, లేక మీ పరిచర్యలో వారిని వెంటబెట్టుకొని వెళ్లండి. వారు మిమ్మల్ని పరిశీలించాలి. మీతో కార్యక్రమాల్లో పాల్గొనాలి. వారు మీతోబాటు పరిచర్యలో ఉన్నప్పుడు వారి గురించి మీరు ఎక్కువగా తెలుసుకోగలరు. క్రియాశీలక శిష్యత్వమంటే ఇదే!

# దేవుని స్వరూపం

పాఠం 1

ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .

- "దేవుని స్వరూపం" అనగా ఏమిటో అన్వేషించాలి
- క్రీస్తు "దేవుని స్వరూపమని" గ్రహించాలి
- మానవజాతి "దేవుని స్వరూపం"లో సృష్టించబడిందని గ్రహించాలి
- మనలోని దేవుని స్వరూపాన్ని పాపం పాడుచేస్తుందని తెలుసుకోవాలి
- క్రీస్తులోని నూతనజీవం మనలోని దేవుని స్వరూపాన్ని పునరుద్ధరిస్తుందని తెలుసుకోవాలి


ప్రార్థన

### ప్రారంభ ప్రార్థన

- ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించమని ఒకరు లేక ఇద్దరు శిష్యుల నడగండి.



## పరిచయం

### ప్రధాన అభ్యాసం


రూపకం

- <u>నిశ్శబ్ద రూపకం</u>: "దేవుని స్వరూపంలో సృష్టించబడడం"

  <u>పాల్గొనేవారు</u> (పాత్రధారులు – 6): "దేవుడు" ఆదాము హవ్వ వృక్షం పక్షి జంతువు.
  *(<u>గమనిక</u>: పాత్రధారులు ముగ్గురు మాత్రమే ఉన్నట్లయితే, వారు "దేవుడు" ఆదాము హవ్వ పాత్రలు పోషించాలి)*

  <u>సంగీతం</u> (ఇష్టమైనట్లయితే): వాద్య సంగీతం, లేక సృష్టి గురించి వర్ణనాత్మక సంగీతం.

  <u>రంగస్థలం</u>: ప్రేక్షకులకు అభిముఖంగా "దేవుడు" పాత్రను పోషించే వ్యక్తి నిలబడి ఉండాలి. ఇతర పాత్రధారులు "దేవునికి" అభిముఖంగా నేలపై మోకరించాలి.

ప్రదర్శన – పాత్రధారులు – 6

1. ''దేవుడు'' పాత్రధారి విశ్వాన్ని సృష్టిస్తున్నట్టు చేతిని అటు ఇటు త్రిప్పుతూ అభినయించాలి. ఆయన అంతరిక్షంలో నక్షత్రాలను సృష్టిస్తాడు. ప్రదర్శనలో హావభావాలు అభినయం ప్రేక్షకుల మనస్సును ఆకట్టుకొనేలా మెల్లగా సాగాలి. ''దేవుడు'' విశ్వాన్ని చూస్తూ మందహాసం చేస్తాడు.

2. ''దేవుడు'' మొదటి పాత్రధారుణ్ణి తాకాలి. ఆ వ్యక్తి లేచి ''వృక్షం'' లాగా అభినయించి, చలనం లేకుండా నిలబడతాడు. ''దేవుడు'' సంతోషిస్తాడు.

3. ''దేవుడు'' రెండవ పాత్రధారుణ్ణి తాకాలి. ఆ వ్యక్తి కొంతసేపు పక్షి ఎరిగినట్టు అభినయించి చలనం లేకుండా ''పక్షి'' లాగా నిలబడాలి. ''దేవుడు'' సంతోషిస్తాడు.

4. ''దేవుడు'' మూడవ పాత్రధారుణ్ణి తాకాలి. ఆ వ్యక్తి కొంతసేపు జంతువు నడిచినట్టు అభినయించి చలనం లేకుండా ''జంతువు'' లాగా నిలబడాలి. ''దేవుడు'' సంతోషిస్తాడు.

5. దేవుడు మిగిలిన ఇద్దరు పాత్రధారులను తాకాలి. వీరు ఆదాము హవ్వలు. ఆదాము హవ్వలు కొంతసేపు ఆహ్లాదంగా ఉన్నట్టు అభినయించి చలనం లేకుండా నిలబడాలి. ''దేవుడు'' పాత్రధారి వారివైపు తన వైపు మార్చి మార్చి చూస్తాడు. అంటే, ఇది వారు దేవుని పోలికలో ఉన్నారనడానికి గుర్తు. ''దేవుడు'' ఆదాము హవ్వలను చూసి సంతోషిస్తాడు.

6. ''దేవుడు'' పాత్రధారి రంగస్థలం మధ్యకు నడిచి సృష్టి యావత్తునూ చూస్తూ సంతోషంతో తల ఆడించాలి. పాత్రధారులందరూ తలవంచి నమస్కరిస్తూ అంతర్ధానమవ్వాలి.

ప్రదర్శన – పాత్రధారులు – 3

(2) (3) (4) వద్ద ఉన్న అభియాన్ని ఇతర పాత్రధారులు లేకుండా ''దేవుడు'' పాత్రధారి మాత్రమే అభినయించి చూపాలి. ఇక్కడ ''దేవుడు'' పాత్రధారి చెట్లను పక్షులను జంతువులను సృష్టిస్తున్నట్టు అభినయించాలి.

ఆదాము హవ్వల పాత్రధారులు (5) (6) వద్ద ఉన్నట్టు అభినయించాలి.

### సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు

- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించడానికి వారిని ప్రశ్నల నడగండి.
  - ❑ మీరు రూపకంలో ఏమి చూశారు?
  - ❑ దేవునికి తన సృష్టిమీద ఉన్న అభిప్రాయమేమిటి?
  - ❑ మానవజాతి సృష్టి గురించి భిన్నమైన దేదైనా ఉందా?
  - ❑ ఇది దేవుని గురించి ఏమి చెబుతోంది? మన గురించి ఏమి చెబుతోంది? సృష్టిలోని మిగిలినవాటి గురించి ఏమి చెబుతోంది?

### వారధి

- పరిచయం నుండి అధ్యయనానికి నడిపిస్తూ ఒక ప్రకటన చేయండి.

**బేసిక్స్-1** లో మనం అనేక ఆశ్చర్యకరమైన సంగతులను అధ్యయనం చేయడంతో బాటు వాటిని లోతుగా అన్వేషించాం కూడా. యేసు మన రాజని, మనం ఆయన రాజ్యపౌరులమని నేర్చుకున్నాం. మనం దేవుణ్ణి, తోడి శిష్యులను, మన పొరుగువారిని ప్రేమించడం ద్వారా మన రాజుకు విధేయత చూపుతున్నాం. **బేసిక్స్2**లో మనం దేవుని గురించి ఇంకా ఎక్కువగా తెలుసుకుంటాం. మనం ఈ పాఠాలను మన దైనందిన జీవితానికి మన ఆరాధనకు అనువర్తించుకొంటున్నప్పుడు దేవుని స్వరూపంలో సృష్టించబడడమంటే ఏమిటో తెలుసుకుంటాం. ఇప్పుడు మనం **బేసిక్స్2** లోని అన్ని పాఠాలకు ఆధారాంశమైన ''దేవుని స్వరూపం''తో ప్రారంభిద్దాం.

## అధ్యయనం

**ప్రధాన వచనం**

**దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను;**
**స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను.**
**ఆదికాండము 1:27**

**అన్వేషణ ప్రశ్నలు**

- ప్రశ్నలపై క్లుప్త చర్చను నడిపించండి.
  - ❑ దేవుడు మానవుణ్ణి సృష్టించినప్పుడు ఆయన ఎవరిని ఆదర్శంగా తీసుకున్నాడు?*
  - ❑ దీని వలన మానవజాతికి ప్రత్యేకత లభించినదా? ఎందువలన?
  - ❑ స్త్రీపురుషులిరువురూ దేవుని స్వరూపంలో సృష్టించబడ్డారా?
  - ❑ ఎవరు గొప్ప – పురుషులా? లేక, స్త్రీలా?

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**


బృందాన్వేషణ

- అన్వేషణ ప్రశ్నల నుపయోగిస్తూ వాక్యాన్ని అన్వేషించమని శిష్యుల నడగండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.

<u>యేసు – దేవుని స్వరూపం</u>

- *కొలొస్స 1:15*
- *హెబ్రీ 1:3-4*
  - ❑ దేవుడు మానవుడిలాగా దృశ్యమానమైన రూపం కలిగినవాడా? మానవులు దేవుణ్ణి చూడగలరా? లేక, ఆయన కంటికి కనిపించని ఆత్మా?
  - ❑ యేసు, దేవుని స్వరూపంలో సృష్టించబడ్డాడా? లేక ఆయన దేవుని స్వరూపమా? ఈ రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసమేమిటి?
  - ❑ హెబ్రీ ఒకటవ అధ్యాయంనుండి యేసు ఎవరో, ఆయన ఏం చేశాడో గుర్తించండి.
  - ❑ యేసు, దేవుని స్వరూపమని ఈ వచనాలు ఎలా వివరిస్తున్నాయి?

<u>మానవజాతి – దేవుని స్వరూపంలో సృష్టించబడడం</u>

- *ఆది 5:1,2*
- *ఆది 9:6*
  - ❑ ఎవరు దేవుని స్వరూపంలో సృష్టించబడ్డారు?
  - ❑ దేవుని పోలికలో సృష్టించబడడమంటే అర్థమేమిటి? మానవులు దేవుని పోలికలో ఎలా ఉండగలరు? మానవులు దేవుని పోలికలో ఎలా ఉండలేరు?
  - ❑ ఎందుకు మన జీవితాలకు సాటిలేని విలువ ఉంది? నరహత్యకు ఎందుకంత తీవ్రమైన శిక్ష ఉంది?

---

** గమనిక: ఆది 1:27లో ఉన్నట్టు "నరుడు" అనే పదం దేవుని పోలికలో వున్న నరుణ్ణి నారిని సూచిస్తుంది.*

మానవజాతి – పాపంచేత పతనం చెందడం

- ఆది *3:1-6, 22,23*
- రోమా *1:28-31*

- ❑ మానవజాతి దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడం గురించి ఆదికాండం మూడవ అధ్యాయంలో ఉంది. ఈ తిరుగుబాటు అనంతరం, మానవునిలో ఉన్న దేవుని స్వరూపం ఏమయ్యింది?
- ❑ మీరు గ్రహించిన దేవుని స్వరూపాన్ని, రోమా పత్రికలో మీరు చదివినదానితో పోల్చి చూడండి. పాపం మనలోని దేవుని స్వరూపాన్ని ఏం చేసింది?
- ❑ మానవుల్లో విభేదాలు కలిగించేవేమి?
- ❑ సర్వత్రా మానవ జీవితం పలువిధాలుగా పతనమౌతోంది. మన సమాజంలో ఇటువంటి ఉదాహరణలేవి?
- ❑ సంఘాల్లో కూడా ఈ విధంగా జరుగుతోందా? మీ జవాబులు వివరించండి.

మానవజాతి – దేవుని స్వరూపంలోనికి పునరుద్ధరించబడడం

- ఎఫెసీ *4:22-24*
- కొలొస్స *3:9,10*
- *2 కొరింథీ 3:18*

- ❑ మనలోని నూతన రూపం ఏ విధంగా దేవుని స్వరూపంలోనికి సృష్టించబడ్తుంది? కొన్ని అభ్యాసపూర్వక ఉదాహరణలను పేర్కొనండి.
- ❑ మనలో పరివర్తన ఎలా జరుగుతుంది? మనం మానవ ప్రయత్నాల ద్వారా దేవుని స్వరూపాన్ని పొందగలమా?

అసత్య రూపాలు

- రోమా *1:22,23*
- కీర్తన *135:15-18*

- ❑ ప్రతిరూపాలను ఆరాధించేవారు తాము జ్ఞానవంతులమని భావిస్తారు. అయితే, దేవుడు వారి గురించి ఏమనుకుంటున్నాడు?
- ❑ ప్రతిరూపాన్ని ఆరాధించడం ఏ విధంగా అవివేకమౌతుంది?
- ❑ మనం ప్రతిరూపాలను ఆరాధించినట్లయితే, మనకు వ్యక్తిగతంగా ఏమి సంభవిస్తుంది? ప్రతిరూపాలను ఆరాధించే సమాజానికి ఏమి సంభవిస్తుంది?
- ❑ మనం నిజదేవుణ్ణి ఆరాధించినప్పుడు ఏం జరుగుతుంది? ఇందువల్ల మన సమాజంలో జరిగే శుభపరిణామమేమిటి?
- ❑ దేవుని స్వరూపానికి మానవనిర్మిత ప్రతిరూపాలకు మధ్య ఉన్న వ్యత్యాసమేమిటి?

## అదనపు శక్తి

అభ్యాసం



- అధ్యయన మార్గదర్శిలో 1.1 వద్ద ఉన్న చిత్రపటాన్ని చూడమని బృందానికి చెప్పండి.
  - ❑ సచిత్రవర్ణనలో మీరేమి చూశారు?
  - ❑ ఈ వ్యక్తి తనను తాను ఏమని ప్రశ్నించుకుంటున్నాడు?
  - ❑ అతని ప్రశ్నలకు తగినటువంటి జవాబులేమి?

కంఠస్థం చేయడం

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనపు కార్డుల నుపయోగిస్తూ బృంద మంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేయాలి.

  *ఆది 1:27*

ప్రధాన భావనల సమీక్ష



పెంపొందించ వలసిన భావనలు

- పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను చెబుతున్నప్పుడు వారు ప్రధానాంశాలను పట్టుకోగలిగారని నిర్ధారించుకోడానికి ఈ క్రింది పట్టికను చూడండి.

  యేసు – దేవుని స్వరూపం

  – దేవుడు అగోచరుడు; ఆయన భౌతిక వ్యక్తి కాడు. దేవుడు ఆత్మ. మనమాయన్ని చూడలేం.

  – యేసు, దేవుని స్వరూపంలో సృష్టించబడలేదు. ఆయనే దేవస్వరూపుడు. యేసు మాటలను ఆయన మాదిరిని చూడడం ద్వారా మనం దేవుడు ఎలా ఉంటాడో తెలుసుకోగలం.

  – యేసు దేవుడు. అయితే, యేసు వేరు; తండ్రి వేరు.

  – యేసులో దివ్యమహిమ ప్రకాశిస్తోంది. ఆయన దేవుడు కాబట్టి ఆయనలో దేవస్వరూపం మూర్తీభవించి ఉంది.

  మానవజాతి – దేవుని స్వరూపంలో సృష్టించబడడం

  – యేసు దేవస్వరూపుడు. మానవజాతి దేవుని స్వరూపంలో సృష్టించబడింది.

  – మానవజాతి దేవుని స్వరూపాన్ని, లేక పోలికను ప్రతిబింబించడానికి సృష్టించ బడింది.

పెంపొందించ వలసిన భావనలు

– పురుషుడు మరియు స్త్రీ (సంగ్రహ నామం – నరుడు) దేవుని స్వరూపంలో సృష్టించబడ్డారు. అంటే, ఇరువురూ సమానమే.
– మన ఐశ్వర్యం జ్ఞానం సౌందర్యం జాతి కులం వృత్తి హోదా తెలివితేటలు మొదలైనవి మనకు ఏ ప్రత్యేకత నివ్వవు. వాస్తవానికి మనకున్న సాటిలేని ప్రత్యేకత దేవుని స్వరూపంలో సృష్టించబడడమే.
– దేవుని దృష్టిలో ''ప్రాణం'' విలువైనది. దేవుని స్వరూపంలో ఉన్న నరుణ్ణి చంపడం దేవుని దృష్టిలో తీవ్రమైన నేరం.

<u>మానవజాతి – పాపంచేత పతనం కావడం</u>

– ఆదాము హవ్వలు పాపం చేశారు. వారి పాపం, తిరుగుబాటు (పతనం చెందడం) వలన వారిలోని దేవుని స్వరూపానికి హాని కలిగింది. అప్పటినుండి మనలోని దేవుని స్వరూపానికి పాపం వలన హాని జరుగుతూనే ఉంది. పాపం వలన పవిత్రుడు నీతిమంతుడు అయిన దేవునికి వ్యతిరేకమైన ఆలోచనలు ఉద్దేశాలు క్రియలు మనలో ఏర్పడతాయి. వాస్తవానికి మనం పవిత్రులుగా నీతిమంతులుగా ఉండాలని దేవుని ఉద్దేశం.
– సమాజం దేవుని స్వరూపం గురించి తెలుసుకోలేనప్పుడు మానవ జీవితానికి విలువ లభించదు. భ్రూణహత్య, స్త్రీల పట్ల న్యూనత, మనుషుల పట్ల పాశవికంగా ప్రవర్తించడం, మనిషి ప్రాణానికి ఏ విలువ ఇవ్వకపోవడం వంటి పనుల ద్వారా మానవ సమాజం దేవుని స్వరూపాన్ని అర్థం చేసుకోలేదని తెలుస్తోంది.
– వినాశనానికి దారితీసే పాపం సంఘంలోనూ, సంఘం వెలుపలా కనిపిస్తోంది.

<u>మానవజాతి – దేవుని స్వరూపంలోనికి పునరుద్ధరించబడడం</u>

– మానవజాతికి ఆదిలో ఉన్న దేవుని స్వరూపానికి పునరుద్ధరణ కలగాలని దేవుని ఉద్దేశం.
– మనం మనలోని ప్రాచీన స్వభావాన్ని విడిచిపెట్టి, నూతన స్వభావాన్ని ధరించుకోవాలని బైబిలు చెబుతోంది. మనం పరిశుద్ధాత్మతోబాటు పునరుద్ధరణ ప్రక్రియలో పాలుపుచ్చుకోవాలి.
– ఈ ప్రక్రియకు అవసరమైనవి: దైవసంబంధమైన జ్ఞానం, వాక్యాన్ని అనువర్తించుకోడం, ప్రభువు ఆత్మ జరిగించే కార్యాలు.

<u>అసత్య రూపాలు</u>

– దేవుడు తన స్వరూపంపట్ల పౌరుషాన్ని చూపిస్తాడు. ఆయన తన మహిమను ప్రతిరూపాలతో పంచుకోడు. దేవుని స్వరూపానికి వికృతరూపాన్నిచ్చి సృష్టికర్త మహిమను సృష్టిస్థాయికి దిగజార్చే విగ్రహారాధన దేవుని దృష్టిలో నిషిద్ధమైనది.

- మన ఆరాధన మనమేమిటో తెలియజేస్తుంది. మనం బైబిల్లో చెప్పబడిన దేవుణ్ణి ఆరాధించినట్లయితే, మనం ఆయన స్వరూపంలోనికి మార్చబడతాం. మనం మానవనిర్మిత ప్రతిమలను ఆరాధించినట్లయితే, మనలో కూడా అసత్యరూపమే ఉంటుంది. మన సమాజం, లేక మన జాతి మానవనిర్మిత విగ్రహాలను ఆరాధించినట్లయితే, సమాజం లేక దేశంలోని నీతినియమాలు క్రియలు అసత్యంమీదనే ఆధారపడి ఉంటాయి.
- మనం తన పోలికలో ఉండాలని దేవుడు మనల్ని తన స్వరూపంలో సృష్టించాడు. మానవనిర్మిత ప్రతిరూపాలు ఇందుకు భిన్నంగా ఉంటాయి. అవి దేవునికి ప్రతీకలు కావు కాబట్టి అవి ఆరాధ్యనీయమైనవి కావు. ప్రతిరూపాలను ఆరాధించడం అవివేకమైనదే కాక పాపభూయిష్టమైనది కూడా. పాఠం – *11* చూడండి.

**సంగ్రహ ప్రకటన**

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి. లేక, పాఠాన్ని మీ స్వంత మాటల్లో స్థూలంగా చెప్పండి.

యేసు, దేవుని స్వరూపంలో సృష్టించబడలేదు. దేవుడు మానవజాతిని తన స్వరూపంలో సృష్టించాడు. మనం ఆయనను పోలి ఉండేటట్లు ఆయన స్వరూపంలో సృష్టించబడ్డాం. దేవుని స్వరూపంలో సృష్టించబడిన మనం, ఆయనను మన రూపంలో "సృష్టించ" కూడదు. దేవత్వంలోనూ సర్వశక్తిలోనూ కాదు గాని, మనం ఆయన స్వభావంలో నిరంతరం ఎదగవలసి ఉన్నాం.

మానవజాతి దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినప్పుడు, లోకంలో పాపం ప్రవేశించింది. మానవునిలో ఉన్న దేవుని స్వరూపానికి భంగం వాటిల్లింది. అందువల్ల, మనలో దేవునినీతికి బదులు దుష్టత్వం చోటు చేసుకుంది. అయితే మనం పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుని స్వరూపంలోనికి మార్పు చెందుతున్నాం. విశ్వాసం నిండిన హృదయాలతో మనం బైబిలు చదువుతూ, అందులోని సత్యాలకు విధేయత చూపించినట్లయితే మనలోని పాపపు పాతస్వభావం తొలగిపోతుంది. మనం దేవుని స్వరూపమైన నూతన స్వభావాన్ని ధరించుకోగలం.



# అనువర్తన



బృందాన్వేషణ

**మాదిరి ప్రశ్నలు . . .**

**. . . సంభావ్యమైన ప్రతిస్పందనలు**

- శిష్యులు పాఠాన్ని తమ జీవితానికి అనువర్తించుకొనేలా సహాయం చేయండి.

  ❑ తదుపరి సమావేశం ప్రారంభం కావడానికి పూర్వం శిష్యులు ఏ యే విధంగా ఈ పాఠాన్ని తమకు అనువర్తించుకోగలరు? ఈ క్రింద కొన్ని మాదిరి ప్రతిస్పందనలు ☑ ఇవ్వబడ్డాయి:

  ☑ మనలో పాపాలు ఉన్నట్లయితే, పరస్పరం వాటిని ఒప్పుకుందాం.

  ☑ మన స్నేహితులు దేవుని స్వరూపాన్ని అర్థం చేసుకొనేలా, వారు ఆయన స్వరూపంలో ఎదిగేలా నిర్దిష్టమైన సహాయం చేయండి.

  ☑ అధ్యయన మార్గదర్శి చివర్లో పేర్కొన్న అదనపు వచనాలను చదవండి. వాక్యాన్ని మన జీవితంలో ప్రతిబింబించడంలోను ప్రార్థించడంలోను వాక్యాన్ని అనువర్తించుకోవడంలోను ముందడుగు వేద్దాం.

**వ్యక్తిగత పర్యావలోకనం, మరియు నిర్ణయం**

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తించుకుంటారో తెలుసుకొనేలాగా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:
  – వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?
  – మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

**విజ్ఞాపన**

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్లు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

**వారధి ప్రశ్న**

- వారధి ప్రశ్న నడగండి. అయితే, ఈ ప్రశ్నకు జవాబు చెప్పనక్కర్లేదు, చర్చించ నక్కర్లేదు.

  దేవుడు మానవజాతిని తన స్వరూపంలో సృష్టించాడని, మనం ఆయన స్వరూపాన్ని కలిగి ఉండాలని కోరుకుంటున్నాడని తెలుసుకున్నాం. సచిత్రవర్ణనలో కనిపించే వ్యక్తిలాగా, ఇదేమిటని మనం అడుగుతామేమో! దేవుని స్వరూపం గురించి తదుపరి పాఠాలు వివిధ కోణాల్లో వివరిస్తాయి. ఈ పాఠాల తర్వాత, మనల్ని మనం ఈ విధంగా ప్రశ్నించుకోవాలి: ''దేవుని స్వభావం గురించి మనం ఇంత వివరంగా తెలుసుకున్న తర్వాత, మనం మరెక్కువగా ఆయనలాగా ఉండడమెలా?'' తదుపరి సమావేశంలో జగత్సృష్టికర్తయైన దేవుని గురించి ఇంకా ఎక్కువగా తెలుసుకుందాం.


ప్రార్థన

**ముగింపు**

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించేముందు తుది ఆదేశాలన్నిటిని చెప్పండి.


**అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు తప్పకుండా ఉండవలసినవి:**

- **సమావేశాల మధ్య ఉపదేశం**
- **సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు**

**(శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)**

# అనువర్తన ప్రణాళిక

# "నేనా? దేవుని స్వరూపంలోనా?"




సచిత్రవర్ణన *1.1*

# ఆదిలో దేవుడు

పాఠం 2

ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .

- గత పాఠంలోని బోధనలను అనువర్తనలను సమీక్షిస్తారు.
- దేవుడు సర్వాన్ని సృష్టించిన సృష్టికర్త అని, ఆయనను ఎవరూ సృష్టించలేదని, ఆయనకు ఆది లేదని తెలుసుకుంటారు.
- దేవుడు తాను సృష్టించినవాటిలో ఘనత పొందేటట్లు చూడండి.
- మానవులు దేవుని స్వభావంలో సృష్టించబడ్డారు కాబట్టి వారు విలువైనవారని, ఇది మన జీవితాలను సంబంధ బాంధవ్యాలను ప్రభావితం చేస్తుందని పునరుద్ఘాటించండి.

**ప్రారంభ ప్రార్థన**



ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.



## సమీక్ష

**పాఠం సమీక్ష**

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

**అనువర్తన అనుభవాలు**

- తమ అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

**శిక్షకుని పరిశీలనలు**

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.



# పరిచయం

**ప్రధాన అభ్యాసం**



- అధ్యయన మార్గదర్శిలో 2.1 నుండి 2.4 వరకున్న సచిత్రవర్ణనలు బృందానికి చూపించండి.

**సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు**

- శిష్యులు అభ్యాసాన్ని లోతుగా అన్వేషించేలా వారిని ప్రశ్నల నడగండి.
  - ❑ ఈ చిత్రాల్లో మీరేమి చూస్తున్నారు?
  - ❑ మీరు చూసినవాటన్నిటిలో, అత్యంత ముఖ్యమైనదేది?
  - ❑ దేవుని సృష్టిలో మకుటం అనదగినదేది?

**వారధి**

- పరిచయం నుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  దేవుడు శూన్యంనుండి సమస్తాన్ని సృష్టించాడు. అయితే, ఆయన నెవరూ సృష్టించ లేదు. విశ్వం దేవుని శక్తి మహిమలకు సాక్ష్యం పలుకుతోంది. మానవజాతి సృష్టి ఆయన ఘనప్రేమకు నిదర్శనం. సకల విశ్వాన్ని సృష్టించిన దేవునికి మనల్ని కూడా సృష్టించాలనే ఆలోచన వచ్చింది.

# అధ్యయనం

**ప్రధాన వచనం**

**ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను**

**ఆదికాండము 1:1**

**అన్వేషణ ప్రశ్నలు**

- ప్రశ్నలపైన క్లుప్త చర్చను నడిపించండి.
  - ❑ ఆది ఎప్పుడు జరిగింది? ఆదిలో ఎవరున్నారు?
  - ❑ ఆదికి ముందు ఏమైనా ఉందా? సృష్టించబడినదేది?
  - ❑ విశాల విశ్వం గురించి, మరియు దేవుడు సమస్తాన్ని సృష్టించాడని మీరు ఆలోచిస్తున్నప్పుడు మీకెలాంటి అనుభూతి కలుగుతుంది? మీకేమి అర్థమౌతుంది?

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**


బృందాన్వేషణ

- అన్వేషణ ప్రశ్నల నుపయోగిస్తూ వాక్యాన్ని అన్వేషించమని శిష్యుల నడగండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.

<u>సృష్టికర్త</u>

- *యెషయా 37:16*
  - ❑ దేవుడు ఏమేమి సృష్టించాడు?
  - ❑ సృష్టికర్తలైన దేవుళ్లు ఎందరున్నారు?

<u>దేవుడు మహిమాన్వితుడు</u>

- *1 కొరింథీ 8:5,6* • *కొలొస్స 1:15–18* • *కీర్తన 104:30*
  - ❑ 1 కొరింథీ పత్రికలో, కొలొస్స పత్రికలో, కీర్తనల్లో సృష్టికర్త ఎవరని పేర్కొనబడింది?
  - ❑ తండ్రియైన దేవుడు, యేసు క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ ఈ ముగ్గురికీ విశ్వ సృష్టిలో ప్రమేయం వుందా?

<u>మానవజాతి యోగ్యత, మరియు దేవుని ప్రేమ</u>

- *యిర్మీయా 10:11,12*
  - ❑ మన దేవుడు నిజదేవుడని నిర్ధారణగా తెలుసుకోవడమెలా?
  - ❑ మన సంస్కృతిలో ఇంకేమైనా సృష్టిగాథలు, లేక అభిప్రాయాలున్నాయా? అవి నిజమైనవేనా? ఇతర ''దేవుళ్లకు'' ఏం జరుగుతుంది?

- *ప్రకటన 4:11*
  - ❑ దేవుడు ఒక్కడే మహిమా ఘనత ప్రభావాలు పొందడానికి అర్హుడు. ఏమిటి? ఎందుకు?

- *కీర్తనలు 139:13-18*
    - ❑ మానవజీవితపు యోగ్యత గురించి ఈ వచనాలేమి చెబుతున్నాయి?
    - ❑ దేవుడు మనల్ని సృష్టించడంలో ఎటువంటి శ్రద్ధాసక్తులు చూపించాడు? మీ గురించి నా గురించి ఆయన వ్యక్తిగతంగా ఏమనుకుంటున్నాడు? దేవుడు మనతో అత్యంత సన్నిహితమైన వ్యక్తిగత సంబంధాన్ని కలిగి ఉండాలని కోరుకుంటున్నాడని మీరు భావిస్తున్నారా?

<u>మానవునిలో సృజన ఉంది</u>

- *నిర్గమ 31:1-5*
- *నిర్గమ 35:25,26*
    - ❑ ఈ రెండు వాక్యభాగాల్లో కనిపించే వ్యక్తుల్లో ఉన్న విశిష్ట గుణాలేమిటి?
    - ❑ సృజన, నైపుణ్యం, సామర్థ్యం – ఇవి మనకెలా లభిస్తాయి?
    - ❑ మనలో ఉన్న సృజనాత్మకశక్తిని మనమెలా ఉపయోగించాలి?

**అదనపు శక్తి**

<u>అభ్యాసం</u>


పాట

- <u>సృష్టికర్తను ఆరాధించండి</u>: బృందమంతా ప్రార్థనతోను పాటతోను సృష్టికర్తను ఆరాధించండి. ఈ అధ్యయనంలో మీరు నేర్చుకున్న అంశాలపై దృష్టి నిలుపుతూ మీ స్తుతి కృతజ్ఞతలు చెల్లించండి.

<u>కంఠస్థం చేయడం</u>

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనపు కార్డుల నుపయోగిస్తూ బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేయాలి.

    *ఆదికాండము 1:1*

<u>ప్రధాన భావనల సమీక్ష</u>


ప్రధాన భావనల సమీక్ష

- పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను చెబుతున్నప్పుడు వారు ప్రధానాంశాలను పట్టుకోగలిగారని నిర్ధారించుకోడానికి ఈ క్రింది పట్టికను చూడండి.

    <u>సృష్టికర్త</u>

    – దేవుడు శూన్యంనుండి సమస్తాన్ని సృష్టించాడు. సృష్టికి పూర్వం, దేవుడు తప్ప మరేదీ లేదు.

– ఆయన ఆకాశాలను భూమిని వాటిలోని సమస్తాన్ని సృష్టించాడు.

– దేవుడు అనాదిగా ఉన్నాడు. ఆయనకు ఆది లేదు.

– సర్వాన్ని సృష్టించిన దేవుడు ఏకైక నిజదేవుడు.

<u>దేవుడు మహిమాన్వితుడు</u>

– మన దేవునికంటె ఘనమైనవారెవరూ లేదు. సృష్టిలో ఇది విశదమౌతోంది. దేవుడు తన సృష్టి ద్వారా మహిమ పొందుతున్నాడు.

– మనం సృష్టిని చూసినప్పుడు మనలో దేవుని పట్ల భయభక్తులతో కూడిన పూజ్యభావం కలుగుతుంది.

<u>మానవజాతి యోగ్యత, మరియు దేవుని ప్రేమ</u>

– దేవుడు మానవుణ్ణి తన స్వరూపంలో సృష్టించాడు. ఇది మనకున్న విలువను నిర్వచిస్తోంది. ఈ విలువ మన సామర్థ్యం రూపం వివేకం ఐశ్వర్యం వలన వచ్చినది కాదు.

– మన సృష్టికర్త మనల్ని సృష్టించడం చూస్తుంటే భయం ఆశ్చర్యం కలుగుతాయి.

– మన గురించి దేవునికి అంతా తెలుసు. ఆయన మన గురించి సదా ఆలోచిస్తుంటాడు. ఆయన మనతో సన్నిహితమైన సంబంధ బాంధవ్యాలను కలిగి ఉండాలని కోరుకుంటున్నాడు.

<u>మానవజాతిలో సృజన ఉంది</u>

– దేవుడు తన స్వరూపంలో మనల్ని సృష్టించడం ఈ సృజనకు కారణం.

– దేవుడు శూన్యంనుండి సమస్తాన్ని సృష్టించినట్టు, మనం సృష్టించలేం. అయితే, ఆయన సృష్టించిన పదార్థాలతో అందమైన ఉపయోగకరమైన వస్తువులను చేయగలం.

– మన మనస్సులు గొప్ప వనరులు. మంచికొరకు దేవుడు మన కనుగ్రహించిన వనరులను మనం సృజనాత్మకంగా వినియోగించాలి.

**సంగ్రహ ప్రకటన**

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి, లేక, పాఠాన్ని మీ స్వంత మాటల్లో స్థూలంగా చెప్పండి.

దేవుణ్ణి ఎవరూ సృష్టించలేదు. ఆయనే సమస్తాన్ని సృష్టించాడు. ఆయనే అద్వితీయుడైన దేవుడు. ఆయన తన సృష్టి ద్వారా మహిమ పొందుతున్నాడు. ఆయనే అన్నిటిని సృష్టించాడు గనుక ఆయనే స్తోత్రార్హుడు.

మనమాయన స్వరూపంలో సృష్టించబడ్డాము. దేవుడు మనల్ని శ్రద్ధాసక్తులతో ఆశ్చర్యం కలిగించే విధంగా సృష్టించాడు. మన గురించి దేవునికి అంతా తెలుసు. ఆయన మనతో అన్యోన్యత కోరుకుంటున్నాడు. మనలో ఉన్న దేవుని స్వరూపం మనకు సృజనాత్మకశక్తి నిస్తోంది.



## అనువర్తన

**మాదిరి ప్రశ్నలు . . .**

**. . . సంభావ్యమైన ప్రతిస్పందనలు**

- శిష్యులు పాఠాన్ని తమ జీవితానికి అనువర్తించుకొనేలా సహాయం చేయండి.



బృందాన్వేషణ

❑ తదుపరి సమావేశం ప్రారంభం కావడానికి పూర్వం శిష్యులు ఏ యే విధంగా ఈ పాఠాన్ని తమకు అనువర్తించుకోగలరు? ఈ క్రింద కొన్ని మాదిరి ప్రతిస్పందనలు ☑ ఇవ్వబడ్డాయి:

☑ దేవుని సృష్టి గురించి ఆయన మహాత్మ్యం గురించి మన పిల్లలకు చెప్పాలి.

☑ పర్యావరణాన్ని (దేవుని సృష్టి) కాపాడే ఒక చిన్న పథకాన్ని రూపొందించండి.

☑ అధ్యయన మార్గదర్శి చివర్లో పేర్కొన్న అదనపు వచనాలను చదవండి. వాక్యాన్ని మన జీవితంలో ప్రతిబింబించడంలోను ప్రార్థించడంలోను వాక్యాన్ని అనువర్తించుకోడంలోను ముందడుగు వేద్దాం.

☑ ఇంతకు ముందెవరూ చేయని విధంగా ఇతరులకు సేవ చేయడంలో క్రొత్త మార్గాలను ప్రయత్నించండి.

☑ దేవుని సృష్టి గురించి ఇతరులకు వివరిస్తూ, సృష్టినిబట్టి ఆయనకు స్తుతులు చెల్లించండి.

**వ్యక్తిగత పర్యావలోకనం, మరియు నిర్ణయం**

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తిస్తారో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.

- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:
  – వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?
  – మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

**విజ్ఞాపన**

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్లు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

**వారధి ప్రశ్న**

- వారధి ప్రశ్న నడగండి. అయితే, ఈ ప్రశ్నకు జవాబు చెప్పనక్కర్లేదు, చర్చించ నక్కర్లేదు.

  దేవుడు సర్వాన్ని సృష్టించిన సృష్టికర్త అని తెలుసుకున్నాం. ఆయన సర్వసృష్టిని పరిపాలిస్తున్నాడు కూడ. అంటే ఏమిటి? దేవుని సార్వభౌమత్వమంటే ఏమిటి?

**ముగింపు**

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించేముందు తుది ఆదేశాలన్నిటిని చెప్పండి.


ప్రార్థన

**అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు తప్పకుండా ఉండవలసినవి:**

- **సమావేశాల మధ్య ఉపదేశం**
- **సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు**


**(శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)**

# అనువర్తన ప్రణాళిక

# సృష్టి




సచిత్రవర్ణన *2.1*



సచిత్రవర్ణన *2.2*



సచిత్రవర్ణన *2.3*



సచిత్రవర్ణన *2.4*

# ఆయన మహోన్నత పరిపాలకుడు

పాఠం 3

ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .

- గత పాఠంలోని బోధనలను అనువర్తనలను సమీక్షిస్తారు.
- దేవుడు "మహోన్నత పరిపాలకుడు" అంటే ఏమిటో తెలుసుకుం టారు.
- సర్వసృష్టిపై, మరీ ముఖ్యంగా తమ జీవితాలపై దేవుని సర్వాధిపత్యం గురించి తెలుసుకుంటారు.
- దేవుడు సర్వాంతర్యామి సర్వజ్ఞుడు సర్వశక్తిమంతుడని తెలుసు కుంటారు.
- తమ జీవితాలెటువంటివో తెలుసుకొని, దేవుని పట్ల మరి ఎక్కువగా వినయవిధేయతలు చూపడానికి ముందడగు వేస్తారు.

### ప్రారంభ ప్రార్థన


ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.



## సమీక్ష

### పాఠం సమీక్ష

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

### అనువర్తన అనుభవాలు

- తమ అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

### శిక్షకుని పరిశీలనలు

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.



# పరిచయం

## ప్రధాన అభ్యాసం



రూపకం

- <u>రూపకం</u>: ‘‘అగోచరుడైన దేవుడు?’’

  <u>సిద్ధపాటు</u>: ఈ పాఠం చివర్లో ఉన్న రూపకాన్ని మూడు నకళ్లు తీయండి. ముగ్గురు పాత్రధారుల నెన్నుకొని వారిచేత పూర్వాభినయం చేయించండి.

  <u>ప్రదర్శన</u>: ఇప్పుడు పాత్రధారులు రూపకాన్ని ప్రదర్శించాలి.

## సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు

- శిష్యులు అభ్యాసాన్ని లోతుగా అన్వేషించేలా వారిని ప్రశ్నల నడగండి.

  - [ ] భూమి గోళాకారంలో కాక, సమతలంగా ఉందని నమ్మేవారు ఇంకా ఉన్నారంటారా? మీరు భూమి గోళాకారంలో ఉండడం చూశారా? భూమి గోళాకారంగా ఉందని ఎలా కచ్చితంగా చెప్పగలరు?

  - [ ] మీరు ఎప్పుడైనా దేవుణ్ణి చూశారా? మీకు దేవునిలో విశ్వాసముందా? ఉన్నట్లయితే, దేవుడున్నాడని కచ్చితంగా ఎలా చెప్పగలరు?

  - [ ] మీరు రాజునుగానీ రాణినిగానీ దేశాధ్యక్షుణ్ణిగానీ దేశప్రధానినిగానీ స్వయంగా చూశారా? చూడకపోయినట్లయితే, వారున్నారని మీరు నమ్ముతారా? వారు అత్యున్నత పదవిలో ఉన్నారని మీరు నమ్ముతున్నారా? మీరు కచ్చితంగా నమ్మడానికి ఆధారమేమిటి? *(<u>గమనిక</u>: ఇది రాజకీయ చర్చకు దారి తీయకూడదు)*

## వారధి

- పరిచయం నుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  దేవుడు సమస్తాన్ని సృష్టించిన సృష్టికర్త అని గత పాఠంలో మనం చూశాం. దేవుడు మహోన్నత పరిపాలకుడని ఈ పాఠంలో చూస్తాం. మనం ఏ వ్యక్తినైనా ‘‘మహోన్నతుడు’’ అని పిలిచినప్పుడు ఆ వ్యక్తికి అత్యున్నత హోదా అధికారం శక్తి ఉన్నాయని అర్థం. దేవుడు సమస్తాన్ని ఎలా పరిపాలిస్తున్నాడో, ఆయన ఎలా రాజులకు రాజై ఉన్నాడో ఈ పాఠంలో చూస్తాం.

## అధ్యయనం

### ప్రధాన వచనం

**అయితే యేసు వారియొద్దకు వచ్చి -పరలోక మందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది....**

**మత్తయి 28:18**

**అన్వేషణ ప్రశ్నలు**

- ప్రశ్నలపైన క్లుప్త చర్చను నడిపించండి.
  - ❑ యేసు అధికారం ఎంత విస్తృతమైనది?
  - ❑ యేసుకు ఎవరు "పరలోకంలో సర్వాధికారాన్ని" ఇచ్చారు?
  - ❑ పరలోకంలో యేసుకు ఎవరిపై అధికారం గలదు?
  - ❑ భూమ్మీద యేసుకు ఎవరిపై అధికారం గలదు?
  - ❑ ఇటువంటి అధికారం కలిగినవారికి మనముపయోగించే బిరుదులేవి?

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**


బృందాన్వేషణ

- అన్వేషణ ప్రశ్నల నుపయోగిస్తూ వాక్యాన్ని అన్వేషించమని శిష్యుల నడగండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.

<u>దేవుడు రాజు</u>

- *1 సమూయేలు 8:6,7*
  - ❑ ప్రజలు తమకు రాజు కావాలని అడగడానికి సమూయేలు వద్దకు వెళ్లినప్పుడు వారు ఎవరిని నిరాకరించారు?
  - ❑ దేవుడు ఇశ్రాయేలీయులతో ఎటువంటి సంబంధాన్ని కోరుకుంటున్నాడు?
  - ❑ దేవుడు తన ప్రజలపై తన అధికారాన్ని బలవంతంగా చూపిస్తాడా?

యేసు రాజు

- *దానియేలు 7:13,14*
    - ❑ దానియేలు దర్శనంలోని "మహావృద్ధుడు" ఎవరు?
    - ❑ "మనుష్యకుమారుని" పోలినవాడు యేసు. ఆయనకు ఏమి ఇవ్వబడింది? ఆయన నెవరు ఆరాధించారు? మీ మనోచిత్రం గురించి వర్ణించండి.
- *మత్తయి 19:28*
    - ❑ ఈ వచనంలో యేసు దేని గురించి వర్ణిస్తున్నాడు? సింహాసనం దేనికి గుర్తు?
- *హెబ్రీ 1:3,8*
    - ❑ దేవుడు రాజు అని మొదటి సమూయేలు గ్రంథంలో తెలుసుకున్నాం. యేసు రాజు అని దానియేలు మరియు మత్తయి గ్రంథాల్లో ఉంది. హెబ్రీ మొదటి అధ్యాయంలో ఈ విషయం మనకెలా స్పష్టమౌతోంది?
    - ❑ హెబ్రీ ప్రకారం యేసు ఎవరిలాగా ఉన్నాడు? ఆయన ఎక్కడ కూర్చొని ఉన్నాడు? తండ్రియైన దేవుడు యేసును ఏ పేరుతో పిలుస్తున్నాడు?

దేవుని స్వభావం

- *యిర్మీయా 23:24*
    - ❑ ఈ వాక్యభాగంలో మీకేమి కనిపిస్తోంది? దేవునికి కనిపించని ప్రదేశమేదైనా ఉందా? ఎందుకని లేదు?
    - ❑ దేవుడు భూమ్యాకాశాల నెలా ఆవరించి ఉన్నాడు? ఆయన ఒక కాలును భూమ్మీద మరో కాలును ఆకాశంలోను ఉంచాడా? మనం మరో గ్రహానికి వెళ్లినట్లయితే, అక్కడ దేవుడు ఉంటాడా?
    - ❑ దేవుడు ఏక కాలంలో ప్రపంచంలోని ప్రజలందరి ప్రార్థనలు వినగలడా?
- *రోమా 1:20*
    - ❑ సృష్టిలో మనమేమి చూస్తున్నాం? వాటినన్నిటినీ ఎవరు సృష్టించారు?
    - ❑ ఆకాశంలో కోటానుకోట్ల నక్షత్రాలను వాటి వాటి స్థానాల్లో ఉంచడానికి ఎంత శక్తికావాలి? అనేక నక్షత్రాలు పరిమాణంలో సూర్యునికంటె పెద్దవి.
    - ❑ అటువంటి శక్తిమంతుడైనవానితో మీరెటువంటి సంబంధాన్ని కోరుకుంటున్నారు?

- హెబ్రీ 4:13

  - ❑ దేవునికి ఏమేమి తెలుసు? మీ గురించి దేవునికి అంతా తెలుసా? అందరి గురించి తెలుసా?
  - ❑ దేవునికి అన్నీ తెలిసి ఉండడం ఎలా సాధ్యం?

  ఈ వాక్యభాగాల్లో దేవుని స్వభావం గురించి మూడు అంశాలు కనిపిస్తాయి:

  – ఆయన సర్వాంతర్యామి
  – ఆయన సర్వశక్తిమంతుడు
  – ఆయన సర్వజ్ఞుడు

  - ❑ సమస్తాన్ని పరిపాలించడానికి దేవునికి ఉండవలసినవన్నీ ఉన్నాయంటారా?
  - ❑ సర్వాంతర్యామి సర్వశక్తిమంతుడు సర్వజ్ఞుడైన దేవునికి మనం లోబడి ఉండి లెక్క చెప్పవలసి ఉండడం గురించి మీరేమనుకుంటున్నారు?

<u>మహోన్నత పరిపాలకుడైన దేవుని పట్ల మన ప్రతిస్పందన</u>

- కీర్తనలు 139:1–10


  - ❑ ఈ వచనాల్లో దేవుని గురించి ఉన్న వర్ణన చదివి మీరేమనుకుంటున్నారు? దేవుని గురించి మీ మనస్సుల్లో ఉన్న భావనలను ఆరవ వచనమెలా ప్రతిబింబిస్తోంది?
  - ❑ మీరు దేవునితో సరైన సంబంధాన్ని కొనసాగించకపోతున్నట్లయితే, యేడవ వచనం గురించి మీరేమనుకుంటున్నారు? పదవ వచనం కీర్తనలోని మిగిలిన వచనాలతో ఎటువంటి సమతౌల్యత కలిగి ఉంది?

- దానియేలు 2:20–23

  - ❑ దేవుడు మనల్ని అన్నీ తెలిసినవారిగా, మహా బలవంతులుగా, అన్ని చోట్లా ఏక కాలంగా ఉండగలిగినవారిగా సృష్టించలేదు. అయినప్పటికీ, దేవుడు దానియేలుకు అవసరమైనప్పుడు జ్ఞానాన్ని శక్తిని ఇచ్చాడు. దానియేలు ప్రతిస్పందననుండి మనమేమి నేర్చుకుంటున్నాం?

- యాకోబు 4:12

  - ❑ మనం దేవుని స్వరూపంలో సృష్టించబడినప్పటికీ, మనం సార్వభౌములమా? మనం ఆరాధించబడడానికి అర్హులమా? మనం అధికారాన్ని కలిగి ఉన్నామా?



## అదనపు శక్తి

<u>అభ్యాసం</u>

- అధ్యయన మార్గదర్శిలోని 3.1 వద్ద ఉన్న చిత్రపటాన్ని చూడమని బృందాన్ని అడగండి. మత్తయి 19:28 లేక దానియేలు 17:13,14 వచనాల ఆధారంగా చిత్రపటాన్ని గీయమని బృందాన్ని అడగండి. *(<u>ఇష్టమైనట్లయితే</u>: చిన్న బృందాలు పెద్ద కాగితం, వివిధ రంగుల కలాల సాయంతో ఈ అభ్యాసాన్ని చేసేలా చూడండి.)*

  <u>నివేదిక</u>: మీ చిత్రాల్లో కళానైపుణ్యం ఉండాలని దిగులు పడకండి. చిత్రంలో ప్రధాన భావనలపై దృష్టి నిలపండి. సమయమున్నట్లయితే మీ నివేదికలను చూపండి. లేక, వాటిని తదుపరి బృందసమావేశానికి తీసుకొని రండి.

<u>కంఠస్థం చేయడం</u>

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనపు కార్డుల నుపయోగిస్తూ బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేయాలి.

  *మత్తయి 28:18*



ప్రధాన భావనల సమీక్ష

<u>ప్రధాన భావనల సమీక్ష</u>

- పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను చెబుతున్నపుడు ప్రధానాంశాలను పట్టుకోగలిగారని నిర్ధారించు కోడానికి ఈ క్రింది పట్టికను చూడండి.

  <u>దేవుడు రాజు</u>

  – దేవుడు తన రాజ్యాన్ని సదాకాలం పరిపాలిస్తున్నాడు. వాక్యంలో ఈ పాలననే దేవుని రాజ్యమని లేక పరలోక రాజ్యమని ప్రస్తావించడం జరిగింది.

  – దేవుడు ఇశ్రాయేలుకు రాజుగా ఉండాలని కోరుకుంటున్నాడు. ఇశ్రాయేలు ప్రజలు తమకు రాజు కావాలని సమూయేలును వత్తిడి చేయడం ద్వారా దేవుణ్ణి తమ రాజుగా నిరాకరించారు.

  – దేవుడు తన సార్వభౌమత్వాన్ని అంగీకరించమని మనల్ని వత్తిడి చేయడు. ఆయనకు విధేయత చూపాలని మనమే కోరుకోవాలి. ఆ విధంగా కోరుకోగలిగిన సంకల్పబలం మనలో ఉంది. దీన్నే ''ఇచ్ఛాపూర్వకమైన మనస్సు'' అంటారు.

యేసు రాజు

- దానియేలుకు ప్రవచనపూర్వకమైన దర్శనం కలిగింది. ఆ దర్శనంలో రాజ్యాన్ని పరిపాలించే సకలాధికారాలను పొందడానికి యేసు తండ్రియైన దేవుని సన్నిధిలోనికి ప్రవేశించాడు. యేసు సకల ప్రపంచంపై శాశ్వతమైన సార్వభౌమాధికారాన్ని కలిగి ఉన్నాడు.
- యేసు భూమ్మీద ఉన్నప్పుడు నిరాడంబరంగా జీవించాడు. ఆయన తన పునరుత్థానం తర్వాత పరలోకానికి ఆరోహణుడై తండ్రియైన దేవుని కుడి పార్శ్వాన సింహాసనంపై ఆసీనుడయ్యాడు. ఆయనకు సర్వాధికారం ఇవ్వబడింది. ఆయన తన తండ్రితో సదాకాలం రాజ్యపరిపాలన చేస్తాడు.

దేవుని స్వభావం

- యిర్మీయా దేవుని సర్వాధికారాన్ని చూసి ఆశ్చర్యం చెందాడు. దేవుడు తనను విడిచిపెట్టడని తన నెల్లకాలం ఆదుకుంటాడని ఆయన ఏమి చేయడానికైనా శక్తి కలిగినవాడని తెలుసుకోవడం యిర్మీయాకు ఆదరణ నిచ్చింది.
- ఈ పాఠం దేవుని మూడు ధర్మాల గురించి విశదీకరిస్తోంది – సర్వాత్మకత (సర్వాంతర్యామి), సర్వశక్తత, సర్వజ్ఞత. ఇది వేదాంతపరమైన పదాలు.
  - సర్వాత్మకత అంటే అన్ని సర్వకాలాల్లో సర్వస్థలాల్లో దేవుని సముక్షం ఉండడమని అర్థం. దేవుడు ఆత్మ గనుక ఆయన సర్వాంతర్యామి.
  - సర్వశక్తత అంటే దేవునికి అన్నిటిపైన సంపూర్ణాధికారం ఉందని అర్థం.
  - సర్వజ్ఞత అంటే దేవునికి సమస్తం తెలుసని అర్థం.
- ఈ మూడు ధర్మాలు దేవుని స్వభావం గురించి వర్ణిస్తున్నాయి. ఇవి, వాటితోబాటు ఆయనకున్న సాధికారత ఆయనను రారాజుగా మహోన్నత పరిపాలకునిగా చేస్తున్నాయి.

మహోన్నతుడైన దేవునిపట్ల ప్రతిస్పందన

- దేవుడు మహోన్నత పరిపాలకుడనే భావన మనలో ఆయనపట్ల భయభక్తులను ఆరాధనాభావాన్ని కలిగించాలి.
- మనందరం వ్యక్తిగతంగా చేయవలసిన ముఖ్యమైన పని, ఆయనను మన ఏలికగా స్వీకరించడం. మనం మన జీవితాలను ఆయన సార్వభౌమాధికారానికి లోబర్చాలి.

– మనం దేవుని స్వరూపంలో సృష్టించబడినప్పటికీ మనకు సర్వాధికారం లేదు. దేవుడు మాత్రమే సమస్తం పైన సర్వాధికారం కలిగినవాడు గనుక ఆయన మాత్రమే ఆరాధ్యనీయుడు. పరలోక భూలోకాల్లో ఆయనకు మాత్రమే సర్వాధికారం ఉంది.

– జ్ఞానానికి శక్తికి దేవుడే మూలం కాబట్టి మన మాయనను స్తుతించాలి; జ్ఞానం కొరకు వివేకం కొరకు వినమ్రతతో ఆయనకు వందనాలు చెల్లించాలి.

– ఆయన రాజు. మనమాయన ప్రజలము రాజ్యపౌరులము కావడం మనకు లభించిన ఆధిక్యత.

**సారాంశ ప్రకటన**

- సారాంశ ప్రకటనను బిగ్గరగా చదవండి. లేక, పాఠాన్ని మీ స్వంత మాటల్లో స్థూలంగా చెప్పండి.

దేవుడు జగత్ప్రభువు. ఆయన రాజైనప్పటికీ ఆయన తనకు ఇష్టపూర్తిగా లోబడనివారిపై ఆయన తన చిత్తాన్ని అధికారాన్ని అమలు చేయడు. ఆయన మనకు స్వేచ్ఛాపూర్వకమైన మనస్సు నిచ్చాడు. ఆయన అధికారానికి మనఃపూర్వకంగా విధేయత చూపడం మన ఇష్టంపై ఆధారపడి ఉంది. దేవుడు సర్వాంతర్యామి, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు. ఈ ధర్మాలు ఆయన స్వభావం కూడా. ఆయన స్వభావం ఆయణ్ణి మహోన్నతుడైన ప్రభువును చేసింది.

తండ్రితోబాటు యేసు పరిపాలిస్తున్నాడు. ఆయన తన తండ్రి కుడి పార్శ్వాన ఆసీనుడై ఉన్నాడు. పరలోక భూలోకాల్లో ఆయనకు సర్వాధికారం ఇవ్వబడింది. ఆయన పాలన సదాకాలముండే నిత్యపాలన.

దేవుడు సదా మనతో ఉన్నాడనే భావన, మనల్ని ఆయన సదా కాపాడుతూ మనకు బలాన్ని జ్ఞానాన్ని అనుగ్రహిస్తున్నాడనే ధైర్యం ఆయన ప్రజలమైన మనకు గొప్ప ఆదరణ నిస్తోంది. ఆయన సర్వసృష్టికి సకల రాజ్యాలకు రాజు; మన వ్యక్తిగత జీవితాలకు కూడా. మనం దేవుని స్వరూపంలో సృష్టించబడ్డాం. మనలో ఆయన స్వరూపం పలు విధాలుగా వుంది. అయితే, ఆయన తన సార్వభౌమాధికారాన్ని మనతో పంచుకోడు. ఆయన మాత్రమే రాజు.



# అనువర్తన

**మాదిరి ప్రశ్నలు . . .**

**. . . సంభావ్యమైన ప్రతిస్పందనలు**

- శిష్యులు పాఠాన్ని తమ జీవితానికి అనువర్తించుకొనేలా సహాయం చేయండి.



బృందాన్వేషణ

❑ తదుపరి సమావేశం ప్రారంభం కావడానికి పూర్వం శిష్యులు ఏ యే విధంగా ఈ పాఠాన్ని తమకు అనువర్తించుకోగలరు? ఈ క్రింద కొన్ని మాదిరి ప్రతిస్పందనలు ☑ ఇవ్వబడ్డాయి:

☑ ఆయన అధికారానికి మనఃపూర్వకంగా లోబడడం, ఆయన ఆదేశాలకు ఆజ్ఞలకు విధేయత చూపడానికి మనల్ని మనం అప్పగించుకోవడం.

☑ అధ్యయన మార్గదర్శి చివర్లో పేర్కొన్న అదనపు వచనాలను చదవండి. వాక్యాన్ని మన జీవితంలో ప్రతిబింబించడంలోను ప్రార్థించడంలోను వాక్యాన్ని అనువర్తించుకోడంలోను ముందడుగు వేద్దాం.

☑ దేవుడు తన శక్తితో మనతో ఉన్నాడనే భావనతో మన పరిచయస్థుల్లో ఎవరికైనా మనఃపూర్వకంగా సహాయం చేయడం.

**వ్యక్తిగత పర్యావలోకనం, మరియు నిర్ణయం**

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తిస్తారో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:

– వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?

– మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

**విజ్ఞాపన**

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్లు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.



ప్రార్థన

**వారధి ప్రశ్న**

- వారధి ప్రశ్న నడగండి. అయితే, ఈ ప్రశ్నకు జవాబు చెప్పనక్కర్లేదు, చర్చించనక్కర్లేదు.

  దేవుడు సర్వాధికారం కలిగిన రాజని తెలుసుకున్నాం. ఆయణ్ణి మన తండ్రియైన దేవుడనడంలో తాత్పర్యమేమిటి?

**ముగింపు**

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించేముందు తుది ఆదేశాలన్నిటిని చెప్పండి.

**అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు**
**తప్పకుండా ఉండవలసినవి:**

- సమావేశాల మధ్య ఉపదేశం
- సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు

(శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)

# అనువర్తన ప్రణాళిక



రూపకం

# అగోచరుడైన దేవుడు?

<u>పాత్రధారులు</u>

- జగమొండి జగన్
- విజ్ఞాన్
- సిద్ధాంతి

జగమొండి: హాయ్! నన్నందరూ జగమొండి అంటారు! అలా ఎందుకంటారో నాకు తెలీదు! (బృందంతో మాట్లాడుతూ) గానీ నా కళ్లతో స్వయంగా చూస్తే తప్ప దేన్నీ నమ్మను. నేనెప్పుడూ ఈ సంగతే చెబుతుంటాను!

విజ్ఞాని: జగన్! ఏమిటది?

జగమొండి: ఏం లేదు, విజ్ఞాన్. నేను స్వయంగా చూస్తేనే గానీ దేన్నీ నమ్మనని వీళ్లకు చెబుతున్నాను.

విజ్ఞాన్: అన్నీ అంతేనా?

జగమొండి: అవును. అంతే!

విజ్ఞాన్: నిజంగా? సైన్సు పత్రికలో నేనొక వ్యాసం చదివాను. భూగోళం చుట్టూ తిరిగే అత్యాధునిక ఉపగ్రహాలు భూమి గుండ్రంగా ఉందని నిరూపిస్తున్నాయి . . .

జగమొండి: ఆగు! ఇంకా మాట్లాడకు! భూమి గుండ్రంగా ఉందని నాకు చెబుతున్నావా?

విజ్ఞాని: అవును. భూమి గుండ్రంగానే ఉంది మరి! ఎప్పటినుండో ఈ సంగతి చెబుతూనే ఉన్నారు కదా!

జగమొండి: గుండ్రంగా ఉండడం నువ్వు చూశావా?

విజ్ఞాన్: జగన్, నేను అంతరిక్షంనుంచి తీసిన ఫోటోలు చూశాను. వాటి గురించి చదివాను కూడా.

జగమొండి: (చేతులు అడ్డంగా ఊపుతూ అపనమ్మకపు చూపులతో అటు ఇటు చూస్తూ) అదే నేనంటున్నది మరి! నేను స్వయంగా చూస్తేనే గానీ నా మట్టుకు నేను నమ్మను! నేను నమ్మాలంటే, చూడాలి మరి.

సిద్ధాంతి: (ప్రవేశిస్తూ) హాయ్! జగన్!

జగమొండి: హాయ్! సిద్ధాంతి!

సిద్ధాంతి: నేనొక విషయం గురించి ఆలోచిస్తున్నానని నీకు తెలుసనుకుంటా . . .

జగమొండి: వద్దులే, మళ్లీ చెప్పకు!

సిద్ధాంతి: నేను రాజులకు రాజైన యేసు గురించి ఆలోచిస్తున్నాను . . .

జగమొండి: యేసు గురించా? ఆయన రాజులకు రాజా?

సిద్ధాంతి: అవును, నిజమే! ఆయన రాజులకు రాజు. నీకు తెలీదా?


జగమొండి: యేసు సింహాసనం మీద కూర్చోడం నువ్వు చూశావా?

సిద్ధాంతి: చూడలేదు. అయితే నేను బైబిల్లో ఆ సంగతి చదివాను. నా జీవితాన్ని ఆయన చిత్తానికే అప్పగించాను. దేవుడు సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, సర్వాంతర్యామి. అన్నీ ఆయన ఆధీనంలోనే ఉన్నాయి. ఆయన సర్వలోకానికి రారాజు.

జగమొండి: (వెనుదిరుగుతూ) కాదు, కాదు! నాకు కాదు! దేవుడు ఏక కాలంలో అన్ని చోట్లా ఉంటూ అన్నీ తెలుసుకోగలడా? నేన్నమ్మను! నేను మీ రాజును చూడలేదు. ఆయన అగోచరుడంటున్నారు, నేను మీ మాటలు నమ్మను. నాకు మాత్రం ఆయన రాజు కాడు! నేనెప్పుడూ ఏం చెబ్తానో మళ్లీ అదే చెబ్తున్నాను: నా కళ్లతో నేను స్వయంగా చూస్తే గానీ ఏదీ నమ్మను.

# పరలోక భూలోకాల్లో సర్వాధికారం

*మత్తయి 19:28, లేక దానియేలు 7:13,14 వచనాలను ఆధారం చేసుకొని ఒక చిత్రపటాన్ని గీయండి.*



చిత్రపటం 3.1

# తండ్రి హృదయం

పాఠం 4

**ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .**

- **గత పాఠంలోని బోధనలను, మరియు అనువర్తనలను సమీక్షిస్తారు.**
- **తండ్రి తన పిల్లలతో సన్నిహితత్వాన్ని కోరుకున్నట్లుగా, దేవుడు మనతో సన్నిహితత్వాన్ని కోరుకుంటున్నాడని తెలుసుకుంటారు.**
- **తండ్రి తన పిల్లల అన్ని అవసరాలపట్ల శ్రద్ధ చూపిస్తాడని తెలుసుకుంటారు.**
- **తమ పరలోకపు తండ్రి మంచి తండ్రికి పరిపూర్ణమైన ఆదర్శమని గమనిస్తారు.**
- **దేవుని బిడ్డలుగా తమకున్న అధికారాలను ఆధిక్యతలను తెలుసుకుంటారు.**
- **దేవుని ప్రేమపూర్వకమైన క్రమశిక్షణకు లోబడడం నేర్చుకుంటారు.**
- **తాము కూడ తమ తండ్రిలాగా ఉండాలని, విధవరాండ్రపట్ల, అనాధలపట్ల, అవసరాల్లో ఉన్నవారిపట్ల శ్రద్ధాసక్తులు చూపించడాన్ని లక్ష్యంగా ఎంచుకుంటారు.**


ప్రార్థన

### ప్రారంభ ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.



## సమీక్ష

### పాఠం సమీక్ష

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

### అనువర్తన అనుభవాలు

- అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

### శిక్షకుని పరిశీలనలు

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.



## పరిచయం

### ప్రధాన అభ్యాసం



నాటకీయ పఠనం

- నాటకీయ పఠనం: పందులు, పొట్టు (లూకా 15:11-32)

  ఇది నాటకీయ పఠనం. పాత్రధారులు ప్రేక్షకులకు అభిముఖంగా నిలబడి, లేక కూర్చుని రూపకాన్ని చదవాలి. వారు కథనానికి అభినయాన్ని జోడించనక్కర్లేదు. అయితే, అభినయించి కూడ చూపవచ్చు.

  సిద్ధబాటు: ఈ పాఠం చివర్లో ఉన్న రూపకాన్ని అయిదు నకళ్లు తీయించండి. అయిదుగురు సమర్థులైన పాఠకుల నెన్నుకోండి. వారు కథ గురించి బాగా తెలుసుకొనేలా వారు భావోద్వేగాలతో కథ చదివేలా వారిని ప్రోత్సహించండి.

  ప్రదర్శన: ఈ రూపకానికి మూలం లూకా 15వ అధ్యాయమని ప్రేక్షకులకు చెప్పండి. పాత్రధారులను వారు అభినయించే పాత్రలను పరిచయం చేయండి. వారు నాటకీయ పఠనాన్ని చదవాలి. తర్వాత ప్రశ్నల నన్వేషించాలి.

### సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు

- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించేలా ప్రశ్నల నడగండి.
  - ❑ యేసు, తండ్రి ప్రేమ ఎటువంటిదో చూపించడానికి ఈ కథ చెప్పాడు. తండ్రిలో మీరేం గమనించారు? తండ్రి ఏం చేశాడు? తండ్రి ఏం చెప్పాడు? తండ్రి ప్రేమలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశమేది?
  - ❑ మీరు పఠనంలోని కుమారుల్లాగా ఉన్నారా? ఎవరిలాగా ఉన్నారు? ఎందుకు?
  - ❑ తండ్రి-కుమారుడు, వీరి మధ్య నున్న సంబంధాల్లో ప్రముఖ విషయాలేమిటి?

### వారధి

- పరిచయంనుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  గత పాఠంలో దేవుడు సర్వాధిపతి అని తెలుసుకున్నాం కదా. ఆయన రాజులకు రాజు. ఈ పాఠంలో మనం తండ్రియైన దేవుని గురించి తెలుసుకుంటాం. దేవుడు సర్వశక్తిమంతుడైన రాజైనప్పటికీ ఆయన మనల్ని దూరంగా వుంచడు. మనపట్ల

అనాసక్తి చూపడు. మన జీవితం పట్ల ఉదాసీనత చూపడు. ఇందుకు భిన్నంగా, ఆయన మనకు చాలా దగ్గరగా ఉన్నాడు. ఆయన మనపట్ల శ్రద్ధ చూపిస్తున్నాడు. ఆయన మనల్ని తన పిల్లలుగా చేసుకున్నాడు!

## అధ్యయనం

### ప్రధాన వచనం

**ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము-అబ్బా తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము. మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చు చున్నాడు.**

రోమా 8:15,16

**అన్వేషణ ప్రశ్నలు**

- ప్రశ్నలపై క్లుప్త చర్చను నడిపించండి.

  - ❑ యేసు, ఆయన శిష్యులు అరామీ భాష మాట్లాడారు. అరామీ భాషలో అబ్బా అంటే తండ్రిని అనునయంతో పిలిచే పేరు. మనం తండ్రిని అనునయంతో ఏమని పిలుస్తాం?

  - ❑ దేవుణ్ణి మీ తండ్రిగా భావించండి. ఈ భావన మీరు తండ్రి గురించి ఏమని ఆలోచించేలా చేస్తుంది?

  - ❑ పరిశుద్ధాత్మ మన అంతరంగంలో తండ్రిపట్ల గాఢమైన అపేక్షను కలిగిస్తాడని ఈ వచనం చెబ్తోంది. అందువల్లనే మనం దేవుణ్ణి తండ్రీ అని పిలవగలుగుతున్నాం. మీరు తండ్రికి బాగా దగ్గరైన సందర్భాలను పేర్కొనగలరా?

- ❑ తండ్రికి బిడ్డకు మధ్య సన్నిహితమైన సత్సంబంధం నెలకొనడానికి ఏమేం కావాలి? దేవుడు తన బిడ్డలు తనతో సన్నిహిత సంబంధం కలిగి ఉండడానికి ఏం చేశాడు?

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**



బృందాన్వేషణ

- శిష్యులు అన్వేషణ ప్రశ్నల సహాయంతో వాక్యాన్ని అన్వేషించాలని చెప్పండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు, లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.

<u>తండ్రికి చెందిన పిల్లలు</u>

- *1 యోహాను 3:1*
- *ఎఫెసీ 1:4,5*

- ❑ పిల్లలు తమ తండ్రి వద్దనుండి ఏ యే అధికారాలు ఆధిక్యతలు పొందుతారు? దేవుడు మన పట్ల తన ప్రేమను వెల్లడి చేయడానికి చేసిన అత్యంత ఘనమైన కార్యమేది?
- ❑ తండ్రి పిల్లలు కలిసి ఉన్నప్పుడు మీరేం గమనించారు? వారు ఒకే పోలికలో ఉంటారా? క్రైస్తవేతరులు మనల్ని గమనించినప్పుడు వారు దేవుని గురించి ఏం తెలుసుకుంటారు?
- ❑ దేవుడు మనల్ని తనకొరకు ఏర్పరుచుకోవాలని ఎప్పుడు తలంచాడు? ఈ విషయం మీకేం బోధిస్తోంది? మీరు ఈ విషయం గురించి ఆలోచించినప్పుడు ఎటువంటి అనుభూతి పొందుతారు? ఎందుకు?
- ❑ దేవుడు మనల్నెందుకు సృష్టించాడని, ఆయన మనతో సహవాసాన్నెందుకు కోరుకుంటున్నాడని మీరనుకుంటున్నారు? దేవుడు తన ప్రేమనుబట్టి మనల్ని తన బిడ్డలుగా స్వీకరించాడని తెలుసుకున్నప్పుడు మీరేం ఆలోచించారు?

<u>తండ్రి వాత్సల్యం</u>

- *ద్వితీ 1:31*
- *కీర్తనలు 68:5*

- ❑ మోషే నేతృత్వంలో ఇశ్రాయేలీయులు నలభై సంవత్సరాలు అరణ్యంలో ప్రయాణించారు. మోషే ద్వితీయోపదేశకాండాన్ని రచించాడు. దేవుడు ఇశ్రాయేలీయులను అరణ్యంలో కాపాడడం గురించి మోషే ఎలా వర్ణించాడు?
- ❑ తండ్రి చేతుల్లో ఉన్న బిడ్డ అనుభూతిని మీరెలా వర్ణిస్తారు? దేవుడు మనల్ని ఎత్తుకుంటాడనే భావన గురించి మీరేమనుకుంటున్నారు?


- ❑ విధవరాండ్రు, మరియు తండ్రిలేని పిల్లలు భూమ్మీద సంరక్షణలేనివారని కీర్తన 68 జ్ఞాపకం చేస్తోంది. తండ్రియైన దేవుడు వారినెలా కాపాడుతున్నాడు?
- ❑ దేవుని దృష్టిలో మనం ఎన్నికైనవారం కావాలంటే మనకు కీర్తిప్రతిష్ఠలు, తెలివితేటలు, ధనధాన్యాలు మొదలైనవి ఉండాలని ఈ వాక్యభాగాలు చెబుతున్నాయా? ఈ విషయం గురించి వ్యక్తిగతంగా మీరేమనుకుంటున్నారు?

<u>తండ్రి హృదయాన్ని పెంపొందించుకోడం</u>

- *యాకోబు 1:27*
  - ❑ తండ్రియైన దేవుడు మనమేం చేయాలని చెబుతున్నాడు?
  - ❑ విధవరాండ్రు, ఏకాకి తల్లి లేక ఏకాకి తండ్రి, విడాకులు తీసుకున్నవారు – వీరి కెదురయ్యే సమస్యలేమిటి?
  - ❑ విధవరాండ్రు, ఏకాకి తల్లి లేక ఏకాకి తండ్రి, విడాకులు తీసుకున్నవారికి మనం క్రైస్తవులంగా ఎటువంటి సహాయం చేయగలం?

- *హెబ్రీ 12:7,8*
  - ❑ ఈ వచనాల ప్రకారం ప్రభువు మనల్ని క్రమశిక్షణలో పెట్టడం మన మంచి కొరకే నంటారా?
  - ❑ దేవుడు మనల్నెందుకు క్రమశిక్షణలో పెడ్తాడు? ఆయన ఉద్దేశమేమిటి? ఆయన మనకు కష్టాలనెందుకు అనుమతిస్తాడు?
  - ❑ దేవుని క్రమశిక్షణపట్ల మనుషులు వివిధ రకాలుగా ఎలా స్పందిస్తారో పేర్కొనండి. మనలో కలిగే ఎటువంటి ప్రతిస్పందనలు దేవుని ఉద్దేశాలను నెరవేరుస్తాయి?
  - ❑ తండ్రి దగ్గరగా ఉన్నట్లయితే, చాలా మంది పిల్లలు మంచి ప్రవర్తన కలిగి ఉంటారంటారా? దేవుడు ఎప్పుడూ మనతో ఉంటాడు. ఈ భావన మన జీవితంలో ఎటువంటి మార్పుకు దోహదం కాగలదు?
  - ❑ తండ్రి తన పిల్లలను క్రమశిక్షణలో పెట్టడం మంచిదేనంటారా? ఏది సరియైన క్రమశిక్షణ? ఏది సరియైన ప్రేరణ?

## అదనపు శక్తి



### అభ్యాసం

- అధ్యయన మార్గదర్శిలోని 4.1 చిత్రపటాన్ని బృందాలకు చూపించండి.
  - ❑ ఈ చిత్రపటంలో తండ్రియైన దేవుని హృదయం గురించి మీరేం చెబ్తారు?
  - ❑ పిల్లల గురించి మీరేం చెబ్తారు?
  - ❑ మీరు ఏ పిల్లవాణ్ణి ఇష్టపడతారు?

### కంఠస్థం చేయడం

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనం కార్డుల సహాయంతో బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేసేలా చూడండి.

  *రోమా 8:15,16*

### ప్రధాన భావనల సమీక్ష



ప్రధాన భావనల సమీక్ష

- ఈ పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను తెలియజేసేటప్పుడు వారు ప్రధాన భావనలను గ్రహించారని తెలుసుకోడానికి ఈ దిగువ పట్టిక చూడండి.

  తండ్రికి చెందిన పిల్లలు

  – దేవుడు మనకు అన్ని అధికారాలను ఆధిక్యతలను ఇచ్చి తన కుటుంబం లోనికి మనల్ని చేర్చుకున్నాడు.
  – మనం మన ఇహలోక తండ్రితో ఎక్కువ సమయం గడిపినప్పుడు, ఆయణ్ణి పరిశీలించినప్పుడు, ఆయణ్ణి అనుకరించినప్పుడు మనం ఆయణ్ణి పోలిన వారమౌతాం. ఆ ప్రకారమే మనం మన పరలోక తండ్రితో ఎక్కువ సమయాన్ని గడిపినప్పుడు మనం మన పరలోక తండ్రిని పోలినవారమౌతాం.
  – ప్రజలు మనల్ని చూచినప్పుడు, తండ్రియైన దేవుడు ఎలా ఉంటాడో తెలుసుకుంటారు.
  – దేవుడు మనల్ని తన పిల్లలుగా చేర్చుకోడం జగత్తు సృష్టించబడకపూర్వమే ఆయనకున్న ఉద్దేశం.
  – దేవుడు సమస్తాన్ని సృష్టించడానికి కారణం మనతో ప్రేమపూర్వకమైన కుటుంబ సంబంధమే.

<u>తండ్రి వాత్సల్యం</u>

– ఇశ్రాయేలీయులు నలభై సంవత్సరాలబాటు అరణ్యంలో సంచరించినప్పుడు దేవుడు వారిపట్ల శ్రద్ధను వాత్సల్యాన్ని చూపించాడు. వారికి అవసరమైనవన్నీ అంటే ఆహారం నీరు వస్త్రాలు మార్గదర్శనం ఇచ్చి వారిని శత్రువులనుంచి కాపాడాడు. ఆ ప్రకారమే దేవుడు మనల్ని ప్రతి విషయంలోను కాపాడ తాడు.

– తండ్రియైన దేవుడు తన పిల్లలందరిపట్ల శ్రద్ధ చూపిస్తున్నాడు. వారి ఆర్థిక స్థాయి, సమాజంలో హోదా ఎటువంటివైనా సరే దేవుడు అందరినీ సమా నంగా చూస్తున్నాడు.

– ఏ దిక్కులేని విధవరాండ్రకు అనాధలకు దేవుడు అత్యంత సమీపంగా ఉన్నాడు. ఆయన వారిపట్ల శ్రద్ధ చూపిస్తూ వారిని కాపాడుతున్నాడు.

<u>తండ్రి హృదయాన్ని పెంపొందించుకోడం</u>

– మనం తండ్రి హృదయాన్ని ప్రతిబింబిస్తున్నప్పుడు మనం దేవుని స్వరూపాన్ని ప్రతిబింబిస్తున్నామని అర్థం.

– సంఘం విధవరాండ్రపట్ల అనాధలపట్ల శ్రద్ధ చూపాలని దేవుడు కోరుకుంటు న్నాడు.

– విధవరాండ్రకు ఏకాకిగా ఉన్న తల్లులకు కొన్ని ప్రత్యేక అవసరాలుంటాయి. అంటే, ఒంటరిగా పిల్లల్ని పెంచడం, ఆర్థికపరమైన సమస్యలు, అభద్రతా భావం, మరియు ఒంటరితనం.

– మంచి తండ్రి తన పిల్లల్ని మంచి మార్గంలో నడిపించడానికి వారిని క్రమ శిక్షణలో పెడ్తాడు. ఆయన వారికి సవాళ్లను కల్పించి వారు బలంగా ఎదిగేలా చేస్తాడు.

– మంచి తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రమశిక్షణలో పెంచుతారు.

– మనం ఆధ్యాత్మికంగా బలపడి దైవిక స్వభావాన్ని పెంపొందించుకొని దేవుని స్వరూపాన్ని కలిగి ఉండడానికి దేవుడు మనల్ని కూడ క్రమశిక్షణలో పెడ్తాడు. దేవుడు మనల్ని సరిదిద్దినప్పుడు మనం భయభక్తులతో ఆయనకు విధేయత చూపడం ఉత్తమం.

– మనల్ని సరిదిద్దే విషయంలో దేవుడే మనకు మంచి మాదిరి. (పిల్లల్ని బెది రించడం, కొట్టడం, గాయపర్చడం, తిట్టడం సరైన పనులు కావు)

– మనం సదా దేవుని సమక్షంలో ఉన్నాం. మనం మన తండ్రియైన దేవుణ్ణి ఘనపర్చి ఆయణ్ణి మహిమపర్చాలనుకుంటున్నాం కాబట్టి మనం తండ్రి యైన దేవుని సమక్షంలో ఉన్నామనే భావన మనం తప్పులు చేయకుండా కాపాడుతుంది.

**సంగ్రహ ప్రకటన**

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి, లేక పాఠాన్ని మీ స్వంత మాటల్లో సంగ్రహ పర్చండి.

మన దేవుడు దూరంగా లేడు. ఇందుకు భిన్నంగా, దేవునికి మనకు మధ్య సన్ని హిత సంబంధం ఉంది. ఆయన మన ప్రియమైన తండ్రి. దేవుడు మనల్ని తన కుటుంబంలోనికి చేర్చుకొని మనకు తన పిల్లలుగా అన్ని అధికారాలను ఆధిక్యత లను ఇచ్చాడు. ఆయన మన తండ్రిగా మన పట్ల శ్రద్ధ చూపిస్తూ మన బాగు కోసం మనల్ని సరిదిద్దుతున్నాడు. ఆయన మన పట్ల చూపిస్తున్న ప్రేమకు ప్రతిస్పందనగా మనం ఆయన చేస్తున్నట్లే చేయాలి. మనం కూడ దిక్కులేనివారిపట్ల శ్రద్ధ చూపాలి. మనం ఆయనలాగా ఉండాలని ఆయన స్వరూపాన్ని పొంది ఉండాలని ఆయన కోరుకుంటున్నాడు.



## అనువర్తన

**మాదిరి ప్రశ్నలు. . .**
**. . . సంభావ్య స్పందనలు**



బృందాన్వేషణ

- శిష్యులు తమంతట తాము పాఠాన్ని అనువర్తించుకోగలిగేలా సహాయం చేయండి.

❑ తదుపరి సమావేశానికి పూర్వం, మనం ఈ పాఠాన్ని వ్యక్తిగతంగా ఏ యే విధాలుగా అనువర్తించుకోగలం? దిగువ కొన్ని మాదిరి ప్రతిస్పందనలు ☑ కనిపిస్తాయి.

☑ దేవుని మాటలు వినడానికి ఆయనకు విధేయత చూపడానికి బుద్ధిపూర్వ కంగా ప్రయత్నించండి. మరీ ముఖ్యంగా, మన జీవితంలో దేన్నైనా సరిదిద్దుకో డానికి మనం విముఖత చూపిస్తున్నట్లయితే, లేక మనల్ని ప్రేమిస్తున్న పరలోక తండ్రి పట్ల అపనమ్మకంతో ఉన్నట్లయితే ఈ విధేయత మరీ అవసరం.

- ☑ మీ పిల్లలపట్ల వాస్తవికమైన మరియు నూతనమైన పద్ధతి ద్వారా మీ ప్రేమను చూపించండి.
- ☑ ఒంటరిగా ఉన్నవారెవరిపట్లనైనా (అంటే విధవరాలు, లేక దిక్కులేని పిల్ల వాడు) దైవప్రేమను పోలిన ప్రేమను చూపించండి.
- ☑ అధ్యయన మార్గదర్శి చివర్లో ఉన్న అదనపు వచనాలను చదవండి. వాక్యాన్ని మననం చేసికొని ప్రార్థించండి; అనువర్తించుకోడానికి ప్రయత్నించండి.

## వ్యక్తిగత పర్యావలోకనం, మరియు తీర్మానం

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తించుకోగలరో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:
  - వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?
  - మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

## విజ్ఞాపన

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్టు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

## వారధి ప్రశ్న

- వారధి ప్రశ్న నడగండి. అయితే, ఈ ప్రశ్నకు జవాబు చెప్పనక్కర్లేదు, చర్చించనక్కర్లేదు.

  ఈ అధ్యయనంలో మనం తండ్రియైన దేవుడు మనల్ని తన కుటుంబంలోనికి ఎలా చేర్చుకున్నాడో, ఆయన మనపట్ల వాత్సల్యం చూపిస్తూ మనం దైవసంబంధమైన స్వభావాన్ని కలిగి ఉండేలా మనల్ని ఎలా సరిదిద్దుతున్నాడో చూశాం. మనం ఆయన లాగా ఉండాలని ఆయన స్వరూపాన్ని పొందాలని దేవుడు కోరుకుంటున్నాడు. తదు పరి పాఠంలో మనం దేవుని స్వభావం గురించి మరెక్కువగా తెలుసుకుందాం. ఇది మన గురించి ఏం చెబుతుంది?



ప్రార్థన

ముగింపు

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించే ముందు తుది ఆదేశాలన్నిటిని చెప్పండి.

> అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు
> తప్పకుండా ఉండవలసినవి:
>
> ➢ సమావేశాల మధ్య ఉపదేశం
>
> ➢ సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు
>
> (శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)

## అనువర్తన ప్రణాళిక

# పందులు, పొట్టు

*లూకా 15:11–32 వచనాల్లోంచి నాటకీయ పఠనం*

నాటకీయ పఠనం

<u>పాత్రధారులు</u>

- యేసు
- చిన్న కుమారుడు
- తండ్రి
- పెద్ద కుమారుడు
- సేవకుడు

యేసు: అనగనగా ఒక మనిషికి ఇద్దరు కుమారులున్నారు. ఒక రోజు చిన్న కుమారుడు తన తండ్రితో . . .

చిన్న కుమారుడు: నాన్నగారూ, ఆస్తిలో నా వాటా నాకు పంచి ఇవ్వండి.

యేసు: తండ్రి తన ఆస్తిని ఇద్దరు కుమారులకు పంచి ఇచ్చాడు. వెంటనే చిన్న కుమారుడు తన ఆస్తినంతా తీసుకొని దూరదేశానికి వెళ్లాడు. అక్కడతను తన ఆస్తినంతా దుబారాగా ఖర్చు చేశాడు. డబ్బంతా ఖర్చు చేసిన తర్వాత ఆ దేశంలో ఘోరమైన కరవు వచ్చింది. చిన్న కుమారుని దగ్గర ఏమీ మిగల్లేదు. అందువల్ల అతను ఆ దేశంలోని ఒక యజమాని దగ్గరకు వెళ్లి అతని ఇంట్లో పనికి కుదిరాడు. ఆ యజమాని అతణ్ణి పందులు మేపడానికి పంపించాడు. చిన్న కుమారుని ఆకలి ఎంత తీవ్రంగా ఉందంటే, తినడానికి ఏమీ లేక అతను పందులు తినే పొట్టుతో కడుపు నింపుకున్నాడు. అతనికెవరూ ఏ సహాయం చేయలేదు. చివరకు చిన్నకుమారునికి బుద్ధి వచ్చింది. అప్పుడతను . . .

చిన్నకుమారుడు: మా నాన్నగారి దగ్గర చాలా మంది పనివాళ్లకు అన్నం సమృద్ధిగా ఉంది. ఇక్కడ నేను ఆకలితో చచ్చిపోతున్నాను. నేను వెంటనే మా నాన్నగారి దగ్గరికి వెళ్తాను. ఆయనతో నేను, ‘‘నాన్నగారూ, నేను పరలోకం యెదుట మీ యెదుట పాపం చేశాను. మీ కొడుకుననిపించుకోడానికి నేను యోగ్యుణ్ణి కాను. నన్ను మీ పనివాడిగా పెట్టుకోండి’’ అని అడుగుతాను.

యేసు: చిన్న కుమారుడు వెంటనే బయలుదేరి తన తండ్రి ఇంటికి వెళ్లాడు. ఇంకా అతను దూరంగా ఉండగానే అతని తండ్రి అతణ్ణి చూసి అతని పట్ల జాలిపడి పరుగెత్తికొని వెళ్లి అతణ్ణి కౌగిలించుకొని ముద్దు పెట్టుకున్నాడు.

చిన్న కుమారుడు: నాన్నగారూ, నేను పరలోకం యెదుట మీ యెదుట పాపం చేశాను. మీ కొడుకుననిపించుకోడానికి నేను యోగ్యుణ్ణి కాను. నన్ను మీ పనివాడిగా పెట్టుకోండి.

యేసు: అయితే తండ్రి తన సేవకులతో. . .

తండ్రి: మీరంతా ఎక్కడున్నారు? తొందరగా రండి! మంచి బట్టలు తెచ్చి చినబాబు కివ్వండి. అతనికి ఉంగరం పెట్టి కాళ్లకు చెప్పులు తొడగండి. మంచి వేటను కోయించండి. పిండివంటలు మాంసం కూరలతో విందు భోజనం సిద్ధం చేయండి. బంధువులకు స్నేహితులకు కబురు పెట్టండి. ఇవాళ మనందరం సరదాగా గడపాలి. ఎందుకంటే నా చిన్న కొడుకు చచ్చి బ్రతికాడు; తప్పిపోయి దొరికాడు.

యేసు: వాళ్లంతా బాగా సంతోషిస్తున్నారు. ఇదంతా జరుగుతున్నప్పుడు పెద్ద కుమారుడు పొలంలో ఉన్నాడు. అతను ఇంటి సమీపానికి వచ్చినప్పుడు అతనికి ఇంట్లోంచి సంగీతం వినిపించింది, నాట్యం చేస్తున్న కోలాహలం వినిపించింది. అతను వెంటనే సేవకుల్లో ఒకరిని పిలిచి . . .

పెద్ద కుమారుడు: ఇంట్లో ఎవరున్నారు? అసలేం జరుగుతోంది?


సేవకుడు: ఆయ్, పెదబాబుగారూ! పొలంనుంచి ఎప్పుడొచ్చారండీ! చిన్నబాబుగారు ఇంటికి మళ్లొచ్చేశారండీ! ఆయ్! పెద్దయ్యగారు వేటను కోయించారండీ. వంటవాళ్లు విందు భోజనాలు సిద్ధం చేస్తున్నారండీ! ఆయ్! చిన్న బాబుగారు క్షేమంగా వచ్చారు కదండీ! పెద్దయ్యగారు చాలా సంతోషంగా ఉన్నారండీ! ఆయ్!

యేసు: పెద్ద కుమారుడు కోపగించుకున్నాడు. అతను లోపలికెళ్లడానికి ఇష్టపడలేదు. అతని తండ్రి బయటికి వెళ్లి అతణ్ణి బ్రతిమిలాడాడు. అయితే పెద్ద కుమారుడు తన తండ్రితో . . .

పెద్ద కుమారుడు: చూడండి! నాన్నగారూ! నేనింత కాలం ఒక బానిసలాగా పనిచేశాను. మీ మాట ఎప్పుడూ కాదన లేదు. న్యాయం చెప్పండి! మీరెప్పుడైనా నా కోసం వేటను కోయించి విందు చేయించారా? నా స్నేహితులతో సరదాగా గడపనిచ్చారా? ఇప్పుడు చూడండి. మీ ముద్దుల కొడుకు ఆస్తంతా వేశ్యల కొరకు ఖర్చు పెట్టి వట్టి చేతుల్తో ఇంటికి తిరిగి రాగానే గొప్పగా విందు చేస్తున్నారు! ఇది మీకు న్యాయంగా ఉందా?

తండ్రి: పెద్దోడా, నువ్వెప్పుడూ నా దగ్గరే ఉన్నావుగా బాబూ! నాదంతా నీదే కదరా పెద్దోడా! ఇది సరదాగా గడిపే సందర్భం బాబూ! కోపం తెచ్చు కోకు పెద్దోడా! మీ తమ్ముడు చచ్చి బ్రతికాడు, తప్పిపోయి దొరికాడు.

# దేవుని పిల్లలు



సచిత్రవర్ణన 4.1

# దేవుడు క్షమామూర్తి

పాఠం 5

ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .

- గత పాఠంలోని బోధనలను, మరియు అనువర్తనలను సమీక్షిస్తారు.
- క్షమాగుణం దేవుని స్వభావాన్ని ప్రతిబింబిస్తుందని తెలుసుకుంటారు.
- దేవుడు తానే మొదట మనల్ని క్షమించాడని, తాము ఒకరినొకరు క్షమించుకోవాలని తెలుసుకుంటారు.
- యేసు తన జీవితంలో ఎటువంటి క్షమాగుణాన్ని చూపించాడో నేర్చుకుంటారు.
- యేసు క్షమించినట్టుగా తాము కూడా క్షమించడాన్ని సవాలుగా తీసుకుంటారు.



ప్రార్థన

### ప్రారంభ ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.



## సమీక్ష

### పాఠం సమీక్ష

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

### అనువర్తన అనుభవాలు

- అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

### శిక్షకుని పరిశీలనలు

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.



# పరిచయం



పాట

## ప్రధాన అభ్యాసం

- <u>ప్రారంభ గీతం :</u> ''ప్రభువు ప్రార్థన'' (మత్తయి 6:9-13)

అందరూ కలిసి ప్రభువు ప్రార్థనను పాటగా ఆలపించండి. అటువంటి పాట లేనట్లయితే, అందరూ కలిసి ప్రభువు ప్రార్థన చేయండి.

*పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడుగాక,*
*నీ రాజ్యము వచ్చుగాక,*
*నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు*
*భూమియందును నెరవేరును గాక,*
*మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము.*
*మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము*
*మా ఋణములు క్షమించుము.*
*మమ్మును శోధనలోకి తేక దుష్టునినుండి మమ్మును తప్పించుము.*
*రాజ్యము, బలము, మహిమయు నీవైయున్నవి, ఆమేన్.*

## సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు

- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించేలా ప్రశ్నల నడగండి.
  - ❑ ''ప్రభువు ప్రార్థన'' లోని ఏ యే అంశాలను మనం గత పాఠాల్లో నేర్చుకున్నాం?
  - ❑ క్షమించడం గురించి యేసు తన శిష్యులకు ఏమని ప్రార్థించాలని బోధించాడు?
  - ❑ దేవుడు మన పాపాల్ని నిజంగా క్షమించేటట్లయితే, మనం ఇతరులను క్షమించడ మెందుకు?
  - ❑ ఈ మాటలు గమనించండి: ''మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము.'' దేవుడు మనల్ని క్షమించడానికి, మనం ఇతరులను క్షమించడానికి మధ్య ఉన్న సంబంధమేమిటి? మీ దృష్టిలో ఈ మాటలకు అర్థమేమిటి?

## వారధి

- పరిచయంనుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  గత పాఠంలో మీరు దేవుడు మన పరలోక తండ్రి అనీ, మనం ఆయన పిల్లలమనీ తెలుసుకున్నాం. ఈ పాఠంలో మనం మన పరలోక తండ్రియైన దేవుని ముఖ్యమైన స్వభావమైన ''క్షమాగుణం'' గురించి తెలుసుకుంటాం. మనం కూడా ఈ స్వభావాన్ని కలిగి ఉండాలి. క్రీస్తు మనల్ని క్షమిస్తున్నాడని, ఆయన మనల్ని క్షమించడం మనం ఇతరులను క్షమించడానికి ఆధారంగానూ మాదిరిగానూ ఉండాలని వాక్యం సెలవిస్తోంది.

# అధ్యయనం


### ప్రధాన వచనం

**ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.**

ఎఫెసీ 4:32

## అన్వేషణ ప్రశ్నలు

- ప్రశ్నలపై క్లుప్త చర్చను నడిపించండి.
  - ❑ ఎవరు ముందు క్షమించాలి?
  - ❑ క్షమాపణ విషయంలో మనకు మాదిరి ఎవరు? మనం ఇతరుల్ని క్షమించే విషయంలో ఈ విషయం మనకేం బోధిస్తోంది?
  - ❑ క్రీస్తు మనల్ని క్షమిస్తున్నాడని వివరించే మాటలేమి?



## సచిత్రవర్ణన

- అధ్యయన మార్గదర్శిలో 5.1 వద్ద ఉన్న చిత్రపటాన్ని బృందానికి చూపించండి.

**అన్వేషణ ప్రశ్నలు**

- ప్రశ్నలపై క్లుప్త చర్చను నడిపించండి.
  - ❑ 5.1 వద్ద ఉన్న చిత్రపటం ప్రధాన వచనాన్నెలా వివరిస్తోంది?
  - ❑ ఈ వర్ణననుంచి మనమేం నేర్చుకుంటున్నాం?

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**



బృందాన్వేషణ

- శిష్యులు అన్వేషణ ప్రశ్నల సహాయంతో వాక్యాన్ని అన్వేషించాలని చెప్పండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు, లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.

<u>దేవుడు క్షమామూర్తి</u>

- *మీకా 7:18,19*
- *1 యోహాను 1:9*
  - ❑ తండ్రియైన దేవుడు ఇష్టపూర్వకంగా ఏం చేస్తున్నాడు? ఆయనకు సంతోషం కలిగించేదేమిటి?
  - ❑ “మన దోషములను అణచివేయును, వారి పాపములన్నిటిని సముద్రపు అగాధములలో నీవు పడవేతువు” మీరు ఈ మాటలు విన్నప్పుడు మీ మనసులోని ఊహాచిత్రం ఎలా ఉంటుంది?
  - ❑ మనం మన పాపాలను ఒప్పుకున్నట్లయితే దేవుడు మనల్ని క్షమిస్తాడనే నిశ్చయత మనకెలా కలుగుతుంది?

<u>యేసు క్షమాపణను నిరూపించి చూపించాడు</u>

- *లూకా 5:17–25*
  - ❑ ఈ కథలోని మనుషులు యేసు తమ స్నేహితుణ్ణి క్షమించేలా ఏ యే ప్రయత్నాలు చేశారు?
  - ❑ పక్షవాతరోగి స్నేహితుల విశ్వాసాన్ని చూసిన యేసు ఆ రోగితో మొట్టమొదటగా ఏమన్నాడు? ఆ రోగి స్నేహితులెలా ఆలోచించి ఉంటారు?
  - ❑ యేసు ఆ రోగిని స్వస్థపర్చడానికి ముందు అతణ్ణెందుకు క్షమించాడు? యేసు కెటువంటి అధికారముందో ఈ స్వస్థతకార్యమెలా చూపించింది?

- *లూకా 23:34*

  - ❑ తనను కొరడాలతో కొట్టి గాయపర్చి, పిడికిళ్లతో కొట్టి అవమానపర్చి, తలపై ముళ్ల కిరీటం పెట్టి, మాటలతో అపహాస్యం చేసి, తన చేత సిలువ మోయించి, తనను సిలువవేసిన రోమా సైనికుల పట్ల యేసు సిలువమీదనుంచి చూపిన ప్రతిస్పందన యేమిటి?
  - ❑ సాధారణంగా ప్రజలెలా ప్రతిస్పందిస్తారు?

- *అ.కా. 7:59,60*

  - ❑ స్తెఫను ఆ విధంగా ప్రతిస్పందించడం ఎక్కడనుంచి నేర్చుకున్నాడు?
  - ❑ స్తెఫను తనకు తానుగా ఆ విధంగా చేయగలిగాడా? (గమనిక: అ.కా. 7:55 చూడండి)
  - ❑ మనం ఈ దృష్టాంతం నుండి ఏం నేర్చుకోగలం?

<u>యేసు క్షమించిన ప్రకారం క్షమించడం</u>

- *మత్తయి 18:21,22*
- *మత్తయి 6:14,15*

  - ❑ మన పట్ల తప్పు చేసినవారిని మనమెన్ని సార్లు క్షమిస్తున్నాం? మనమెన్నిసార్లు క్షమించామో లెక్కించాలా?
  - ❑ మనం ఏ యే సందర్భాల్లో ఎదుటివారిని క్షమించవలసి ఉన్నాం?
  - ❑ మనం క్షమించక పోయినట్లయితే ఏమవుతుంది? క్షమాపణ మన ఇష్టానుసార మైనదా?

- *ఎఫెసీ 4:29-32*

  - ❑ వచనం 31లో ప్రస్తావించిన దుర్గుణాలవలన ఏ యే సంబంధాలకు హాని కలుగుతుంది? ఈ దుర్గుణాలు పరిశుద్ధాత్మ నెందుకు దుఃఖపరుస్తాయి?
  - ❑ పౌలు ఈ దుర్గుణాలకు ముప్పైరెండో వచనంలో పరిష్కారాన్ని చూపిస్తున్నాడు. దేవుడు క్రీస్తుద్వారా మనల్ని ఏ యే విధాలుగా క్షమించాడు? మరి అలాంటప్పుడు మనం ఒకరినొకరం ఎలా క్షమించుకోవాలి?
  - ❑ క్షమాపణ లేనప్పుడు సంబంధబాంధవ్యాలకు ఏం జరుగుతుంది? క్షమాగుణం లేని మనుషులకు ఏం జరుగుతుంది?

## అదనపు శక్తి

<u>అభ్యాసం</u>


నాటకీయ పఠనం

- <u>నాటకీయ పఠనం:</u> క్షమాగుణం లేని సేవకుడు

  <u>సిద్ధబాటు:</u> ఈ పాఠం చివర్లో ఉన్న నాటకీయ పఠనభాగాన్ని నాలుగు నకళ్లు తీయండి. నలుగురు పాఠకుల నెన్నుకోండి. వారు ముందుగా పఠనభాగాన్నొకసారి చూడాలి. వారు పఠనభాగాన్ని భావోద్వేగపూరితంగా చదవాలని ప్రోత్సహించండి.

  <u>ప్రదర్శన:</u> మొదటగా, మత్తయి 18:21,22 వచనాలను బిగ్గరగా చదవండి. తర్వాత, యేసు పేతురు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఈ కథ చెప్పాడని వివరించండి. నాట కీయంగా చదువుతూ అన్వేషణ ప్రశ్నల నడగండి.

  <u>సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు</u>

  - ❑ ఈ ఉపమానంలోని ఏ పాత్ర దేవుని స్వభావానికి ప్రతీకగా ఉంది?
  - ❑ ఏ పాత్ర మనకు ప్రతీకగా ఉంది? ఏ పాత్ర మన చుట్టూ ఉన్నవారికి ప్రతీకగా ఉంది?
  - ❑ ఈ ఉపమానం ద్వారా యేసు ఏం బోధించాలనుకున్నాడు?

<u>కంఠస్థం చేయడం</u>

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనం కార్డుల సహాయంతో బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేసేలా చూడండి.

  *ఎఫెసీ 4:32*

<u>ప్రధాన భావనల సమీక్ష</u>


ప్రధాన భావనల సమీక్ష

- ఈ పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను తెలియజేసేటప్పుడు వారు ప్రధాన భావనలను గ్రహించారని తెలుసుకోడానికి ఈ దిగువ పట్టిక చూడండి.

  <u>దేవుడు క్షమామూర్తి</u>

  – తండ్రియైన దేవుడు మనల్నెప్పుడూ క్షమిస్తూనే ఉన్నాడు. ఆయన ఇశ్రాయేలీయులను చాలా సార్లు క్షమించాడు. యేసు సిలువ మరణం దేవుని క్షమాపణ విషయంలో మనకొక నూతన మార్గాన్ని సిద్ధం చేసింది.

– మనం మన పాపాల నొప్పుకున్నట్లయితే దేవుడు నమ్మదగినవాడు. ఆయన న్యాయవంతుడు. ఆయన మన పాపాల్ని క్షమించి మనల్ని ప్రతి దుర్నీతినుంచి శుద్ధి చేస్తాడు.

– దేవుడు మనల్ని సంపూర్తిగా క్షమిస్తాడు. ఆయన మన పాపాలన్నిటినీ దోషాలన్నిటినీ క్షమించి తొలగిస్తాడు. దేవుడు మన పాపాల భారాన్నంతా సిలువవేయబడిన యేసుపై మోపాడు.

– దేవుడు యేసును నీతిమంతుడుగా ఎలా చూస్తున్నాడో, పాపవిముక్తులను కూడ నీతిమంతులుగానే చూస్తున్నాడు.

<u>యేసు క్షమాపణను నిరూపించి చూపించాడు</u>

– పక్షవాతరోగి స్నేహితులు అతణ్ణి స్వస్థత కొరకు యేసు వద్దకు తీసుకొచ్చి నప్పుడు యేసు అతని పాపాలు క్షమించాడు. మొట్టమొదట యేసు చేసిన కార్యం చాలా ఉదాత్తమైన కార్యం. యేసు అతని పాపాలు క్షమించడం యేసుకున్న సర్వాధికారాన్ని ఎత్తి చూపుతోంది.

– యేసు శ్రమ ననుభవించినప్పుడు సిలువపై మరణించినప్పుడు ఆయన తనపై తాను సానుభూతిని చూపుకోలేదు. తనను అవమానపర్చిన రోమా సైనికులపై దురాలోచనలు పెంచుకోలేదు. బదులుగా ఆయన వారిని క్షమించాడు.

– బహుశా స్తెఫనుకు యేసు క్షమాగుణం గురించి కచ్చితంగా తెలిసి ఉంటుంది. యేసు సిలువమీద క్షమాపణ చూపించిన ప్రకారంగానే స్తెఫను కూడా తనను రాళ్లతో కొట్టి చంపుతున్నవారిని క్షమించాడు.

<u>యేసు క్షమించిన ప్రకారం క్షమించడం</u>

– యేసు క్షమించిన ప్రకారం మనం కూడ ఇతరుల్ని క్షమించినప్పుడు మనమాయన స్వరూపంలో ఉన్నామని అర్థం. దేవుడు మనల్ని ఏ యే విష యాల్లో క్షమించాడో గుర్తించినప్పుడు మనం కూడా ఇతరులను క్షమించ డంలో ఉదారంగా ఉండాలని తెలుసుకుంటాం.

– యేసు క్షమాపణ విషయంలో మనకు మాదిరిని ప్రేరణను ఆదేశాన్ని ఇచ్చాడు. ఆయన మనతో ఉండి మనకు శక్తి నిస్తున్నాడు.

– ఎవరినైనా ఏడు సార్లు క్షమిస్తే చాలని పేతురు అభిప్రాయపడ్డాడు. క్షమించ డానికి పరిమితుల్లేవని యేసు చూపించాడు. ఎప్పుడూ మనతోను మన

చుట్టూ ఉండేవారిని మనమెక్కువగా క్షమించవలసి వున్నాం. అంటే, జీవిత భాగస్వామి, తల్లిదండ్రులు, సహోద్యోగులు, సంఘస్థులు, స్నేహితులు మొదలైనవారని అర్థం.

– మన పాపానికి వచ్చే శాశ్వత ఫలితాన్ని దేవుడొక్కడే క్షమించగలడు. అయితే, మనుషులమైన మనం సాటి మనుషుల పాపాలను క్షమించవలసి వున్నాం. మనందరినీ దేవుడు క్షమించాలి కాబట్టి మనమెవరిమీదా నిందారోపణ చేయకూడదు.

– మనలో కనికరం ఔదార్యం క్షమాపణ లోపించినప్పుడు మన మనస్సులో పలు విధాలైన చెడుతలంపులు దుష్టస్వభావం చోటుచేసుకుంటాయి. దుష్ట స్వభావమంటే ద్వేషం కోపం క్రోధం అల్లరి దూషణ వైరం మొదలైన భావో ద్వేగాలన్నమాట. ఇవి దేవునికి ఇష్టం లేదు కాబట్టి ఆయనతో మనకున్న సన్నిహిత సంబంధానికి ఇవి అడ్డుగా నిలిచి పరిశుద్ధాత్మను దుఃఖపెడ్తాయి.

– సంఘంలోను సమాజంలోను క్షమాపణ అవసరం. ఇతరులతో మన సహ వాసానికి అడ్డుగా ఉన్నవాటిని తొలగించే ఏకైక మార్గం ఇతరులను నిండు మనస్సుతో క్షమించడమే.

– క్షమాపణ ఐచ్ఛికమైనది కాదు. ఇది దేవుడు మనకిచ్చిన ఆజ్ఞ. క్షమాపణ చాలా ముఖ్యమైనది, అవసరమైనది కూడ. మనం మన సహోదరుల పాపా లను క్షమించక పోయినట్లయితే మన పరలోక తండ్రి మన పాపాలను క్షమించడని యేసు చెప్పాడు.

**సంగ్రహ ప్రకటన**

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి; లేక పాఠాన్ని మీ స్వంతమాటల్లో సంగ్రహంగా చెప్పండి.

దేవుడు క్షమామూర్తి. మనం కూడా క్షమామూర్తులుగా ఉండాలని ఆయన కోరుకుం టున్నాడు. అన్ని సంబంధ బాంధవ్యాల్లో క్షమాపణ అత్యవసరమని, మరీ ముఖ్యంగా సంఘంలో చాలా ఆయనకు తెలుసు గనక క్షమాపణ విషయాల్లో ఆయన ఆజ్ఞలు చాలా స్పష్టంగా వున్నాయి.

యేసు తనను చంపుతున్నవారిని క్షమించి గొప్ప మాదిరిని మనకు చూపించాడు. దేవుడు తమను క్షమించిన ప్రకారమే తాము కూడా ఎదుటివారిని మనఃపూర్వకంగా

క్షమిస్తూ క్రైస్తవులు ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నారు. మనం దేవుని క్షమాపణకు ఎలా ప్రతిస్పందించాలి? దేవునిపట్ల కృతజ్ఞతతో మనం ఇతరులను క్షమించాలి. మనపట్ల తప్పు చేసినవారిని నిర్దోషుల్ని చేయమని మనం దేవుణ్ణి వేడుకోవాలి. మనల్ని క్షమించమని ఇతరులను అడగాలి.



## అనువర్తన

**మాదిరి ప్రశ్నలు . . .**

**. . . సంభావ్య స్పందనలు**



బృందాన్వేషణ

- శిష్యులు తమంతట తాము పాఠాన్ని అనువర్తించుకోగలిగేలా సహాయం చేయండి.

❑ తదుపరి సమావేశానికి పూర్వం, మనం ఈ పాఠాన్ని వ్యక్తిగతంగా ఏ యే విధాలుగా అనువర్తించుకోగలం? దిగువ కొన్ని మాదిరి ప్రతిస్పందనలు ☑ కనిపిస్తాయి.

☑ భగ్నమైన సంబంధం, లేక తెగిపోయిన బంధుత్వం గురించి ఆలోచించండి. మనం పశ్చాత్తాపపడి క్షమాపణ నడగాలా? మనపట్ల ఎవరైనా తప్పు చేశారా? పశ్చాత్తాపం పొందండని ఇతరులకు చెప్పగలిగే స్థితిలో మనమున్నామా?

☑ సంబంధ బాంధవ్యాలను భగ్నం చేయక పోయినప్పటికీ, కష్టంగా ఉన్న అంశాల గురించి ఆలోచించండి. క్షమించమని దేవుణ్ణి పశ్చాత్తాపంతో వేడుకోండి.

☑ అధ్యయన మార్గదర్శి చివర్లో ఉన్న అదనపు వచనాలను చదవండి. వాక్యాన్ని మననం చేసుకోడానికి ప్రార్థించడానికి అనువర్తించుకోడానికి ప్రయత్నం చేయండి.

**వ్యక్తిగత పర్యావలోకనం, మరియు తీర్మానం**

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తించుకోవాలో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:

- వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?
- ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

**విజ్ఞాపన**

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్టు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

**వారధి ప్రశ్న**

- వారధి ప్రశ్న నడగండి. అయితే ప్రశ్నకు జవాబివ్వవద్దు, లేక చర్చించవద్దు.

  దేవుడు క్షమామూర్తి. ఆయన దీర్ఘశాంతుడు కూడా. తదుపరి పాఠంలో మనమాయన దీర్ఘశాంతాన్ని చూస్తాం. మీరు కూడా దీర్ఘశాంతాన్ని అవలంబించాలని కోరుకుంటున్నారా?


ప్రార్థన

**ముగింపు**

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించడానికి పూర్వం చివరిసారిగా తుది ఆదేశాల నివ్వండి.

**అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు తప్పకుండా ఉండవలసినవి:**

- **సమావేశాల మధ్య ఉపదేశం**
- **సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు**

**(శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)**

# అనువర్తన ప్రణాళిక

నాటకీయ
పఠనం

# క్షమాగుణం లేని సేవకుడు

*మత్తయి 18:23-35 వచనాల్లోంచి నాటకీయ పఠనం*

<u>పాత్రధారులు</u>

- యేసు
- యజమాని
- మొదటి సేవకుడు
- రెండవ సేవకుడు

యేసు: పరలోక రాజ్యం తన సేవకులను లెక్క చూసిన ఒక రాజును పోలి వుంది. ఆయన లెక్క చూసినప్పుడు ఒక సేవకుడు తనకు పదివేల తలాంతులు అప్పు పడినట్లు తెలిసింది. అతణ్ణి రాజు వద్దకు తీసుకొని వచ్చారు. అతను అప్పు తీర్చలేదు కాబట్టి యజమాని తన సేవకులను ఆజ్ఞాపిస్తూ ఇలా అన్నాడు...

యజమాని: ఇతణ్ణి ఇతని భార్యాపిల్లల్ని తీసుకొని వెళ్లి అమ్మివేసి లెక్క సరిచూడండి.

యేసు: ఆ సేవకుడు రాజు యెదుట మోకరించి . . .

మొదటి సేవకుడు: చిత్తం! అయ్యా, నా మీద దయ చూపించండి. నేను అప్పంతా కడతానండీ!

యేసు: రాజు సేవకుని మీద దయ చూపించి అప్పును రద్దు చేసి అతణ్ణి విడిచి పెట్టాడు. ఆ సేవకుడు బయటికి వెళ్లినప్పుడు అతనికి వంద దేనారాలు అప్పుబడిన తన తోడిసేవకుడు కనిపించాడు. రాజు దగ్గర క్షమాపణ పొందిన సేవకుడు తన తోడిసేవకుణ్ణి గొంతుపట్టుకొన్నాడు.

మొదటి సేవకుడు: ఒరేయ్, వెంటనే అప్పు తీర్చు!

యేసు: తోడి సేవకుడు అతని కాళ్లమీద పడి తనను క్షమించమని వేడుకున్నాడు . . .


రెండవ సేవకుడు: అన్నా, దయ చూపన్నా! అప్పు కట్టేస్తానన్నా!

యేసు: అయితే మొదటి సేవకుడు నిరాకరించాడు. పైగా తన తోడి సేవకుణ్ణి పట్టుకొని అప్పుతీర్చనందుకు అతణ్ణి చెరసాలలో పెట్టించాడు. ఇతర సేవకులు ఇదంతా చూసి చాలా బాధపడి తమ యజమానికి జరిగిందంతా చెప్పారు. అప్పుడు యజమాని మొదటి సేవకుణ్ణి పిలిపించాడు.

యజమాని: దుర్మార్గుడా! నువ్వు బ్రతిమిలాడావు కాబట్టి నీ అప్పును క్షమించాను. నువ్వేం చేశావు? నువ్వు కూడా నీ తోడి సేవకుని అప్పును క్షమించవచ్చు కదా!

యేసు: యజమాని కోపపడి మొదటి సేవకుణ్ణి చెరసాలలో పెట్టించి అతను అప్పంతా తీర్చేవరకు శిక్షించమన్నాడు. మీరు కూడా మీ సహోదరులను హృదయపూర్వకంగా క్షమించనట్లయితే మీ పరలోకపు తండ్రి కూడా ఇలాగే చేస్తాడు.

# క్షమాపణ వృత్తం



చిత్రపటం *5:1*

# దేవుడు దీర్ఘశాంతుడు

పాఠం 6

**ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .**

- ➢ గత పాఠంలోని బోధనలను, మరియు అనువర్తనలను సమీక్షిస్తారు.
- ➢ దేవుని దీర్ఘశాంతం ఎంత ఘనమైనదో తెలుసుకుంటారు.
- ➢ క్రీస్తు స్వరూపంలో వృద్ధి చెందడమంటే మరెక్కువగా సహనం కలిగి ఉండడమని తెలుసుకుంటారు.
- ➢ దేవుని సహనం మన రక్షణకు దారితీసిందని, మరియు మన సహనం ఇతరులకు సహాయంగా ఉండాలని తెలుసుకుంటారు.
- ➢ తమ అసహనమెటువంటిదో, తమ అసహనం ఇతరులపై ఎటువంటి ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందో తెలుసుకొని, పరివర్తన చెందడానికి క్రియాత్మకంగా ముందడుగు వేస్తారు.
- ➢ సహనం దేవుని స్వరూపంలోని భాగముని తెలుసుకొని, మరెక్కువగా సహనాన్ని అవలంబించడాన్ని సవాలుగా తీసుకుంటారు.

ప్రారంభ ప్రార్థన



ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.



## సమీక్ష

పాఠం సమీక్ష

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

అనువర్తన అనుభవాలు

- అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

శిక్షకుని పరిశీలనలు

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.



## పరిచయం




### ప్రధాన అభ్యాసం

- అధ్యయన మార్గదర్శిలో 6.1, మరియు 6.2 వద్ద ఉన్న చిత్రాలను బృందానికి చూపించండి.

### సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు

- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించేలా ప్రశ్నల నడగండి.

  ❑ 6.1 వద్ద ఉన్న చిత్రపటంలో మీరేం చూస్తున్నారు? ఆ వ్యక్తి ఏం చేస్తున్నాడు?

  ❑ ప్రార్థనలో దేవునితో మాట్లాడుతున్నానన్న నమ్మకం ధైర్యం అతనిలో కనిపిస్తున్నాయా?

  ❑ 6.2 వద్ద ఉన్న చిత్రపటంలో మీరేం చూస్తున్నారు? కఠినంగా ఉండే ఇటువంటి దేవుని ఆధీనంలో జీవించడమెలా?

  ❑ 6.2 వద్ద ఉన్న చిత్రపటంలోని దేవునికి మన దేవునికి మధ్య ఉన్న వ్యత్యాసమేమిటి?

### వారధి

- పరిచయంనుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  దేవుడు అత్యధికంగా క్షమిస్తాడని, ఆయన స్వరూపంలో సృష్టించబడిన మనం కూడా ఇతరుల్ని క్షమించాలని గత పాఠంలో నేర్చుకున్నాం. ఆయన మన పట్ల దీర్ఘశాంతం చూపుతున్నట్లే మనం కూడా ఇతరులపట్ల దీర్ఘశాంతం చూపించాలి.

## అధ్యయనం

**ప్రధాన వచనం**

**యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు.**

**2 పేతురు 3:9**

**అన్వేషణ ప్రశ్నలు**

- ప్రశ్నలపై క్లుప్త చర్చను నడిపించండి.

  - ❑ దేవుని దీర్ఘశాంతం మూలంగా మనం ఏ మేళ్లు పొందుతున్నాం?
  - ❑ దేవుని కిటువంటి దీర్ఘశాంతం లేనట్లయితే ప్రపంచం ఎలా ఉంటుంది?
  - ❑ పేతురు ప్రస్తావించిన వాగ్దానం యేసు రెండవ రాకడను సూచిస్తుంది. ఈ వచనం ప్రకారం యేసు రాకడ ఆలస్యం కావడానికి గల కారణమేమిటి?
  - ❑ యేసు మరణించి తిరిగి లేచిన ముప్పయి సంవత్సరాల తర్వాత పేతురు ఈ మాటలు వ్రాశాడు. యేసు రాకడ కొరకు అప్పటికే ప్రజలు అసహనంతో ఎదురు చూస్తున్నారు. ఆయన రాకడ ఆలస్యం కావడం మీకు సంతోషంగా ఉందా?

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**


బృందాన్వేషణ

- శిష్యులు అన్వేషణ ప్రశ్నల సహాయంతో వాక్యాన్ని అన్వేషించాలని చెప్పండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు, లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.

<u>దేవుడు దీర్ఘశాంతుడు</u>

- *రోమా 2:4*
- *1 తిమోతి 1:16*

  - ❑ దేవుడు అనుగ్రహం సహనం దీర్ఘశాంతం చూపించడంలో ''ఐశ్వర్యవంతుడని'' రోమా 2:4 వచనం చెబ్తోంది. ఈ మూడు లక్షణాలు ఎందుకు ''ఉత్తమ కూటమి'' గా ఉన్నాయి? కోపం ఉగ్రత కంటె ఈ సుగుణాలు త్వరగా పశ్చాత్తాపానికి నడిపిస్తాయని మీరు భావిస్తారా? ఎందుకు?
  - ❑ దమస్కు మార్గంలో ప్రభువును కలుసుకోడానికి పూర్వం పౌలు క్రైస్తవులను హింసించాడని గుర్తు చేసుకోండి (అ.కా. 9:1–20). పౌలు నిత్యజీవాన్నెందుకు పొందాడు? ఈ అనుభవం అతను కృప గురించి అర్థం చేసుకోవడంపై ఎటువంటి ప్రభావం చూపింది?


ప్రార్థన

- బృంద ప్రార్థన కొరకు కొద్దిసేపు ఆగండి. దేవుడు చూపిస్తున్న దీర్ఘశాంతం కొరకు అందువలన మనం పొందిన ఆశీర్వాదాల కొరకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పండి.

<u>దేవుని స్వరూపం, మరియు సహనం</u>

- *కీర్తన 37:7*
- *సామెత 14:29*

  - ❑ సహనం ఏ విధంగా మనలోని దేవుని స్వభావాన్ని నిరూపిస్తోంది?
  - ❑ అనీతిమంతులు విజయం పొందినప్పుడు, మరియు మనం ఓటమిపాలైనప్పుడు మన సహజ స్పందనేమిటి? బైబిల్లో ఉన్న స్పందన యేమిటి?
  - ❑ సహనశీలునికి కోపిష్టికి మధ్య ఉన్న తారతమ్యం గురించి బైబిల్లోని "సామెతలు" గ్రంథం వివరిస్తోంది. సహనశీలునికుండే లక్షణాలేమిటి?
  - ❑ విషమ సమస్యలెదురైనప్పుడు కోపిష్టి చూపించే ప్రతిస్పందన ఎటువంటి దీర్ఘ కాలిక అనర్థాలకు దారి తీస్తుంది?
  - ❑ మీరెప్పుడైనా ఎవరి కోపానికైనా గురయ్యారా? మీరెవరినైనా ఎప్పుడైనా బాధ పెట్టారా?
  - ❑ ఎవరైనా కోపం లేకపోయినప్పటికీ అసహనాన్ని చూపగలరా? అసహనాన్ని మరే విధంగా చూపించగలరు?
  - ❑ మనం అసహనాన్ని చూపిస్తున్నప్పుడు ఎవరైనా మన పట్ల అసహనంతో ప్రవర్తిస్తే మనకెలా ఉంటుంది? ఎందుకని?

- *గలతీ 6:9-10*
- *ఎఫెసీ 4:1-3*

  - ❑ క్రైస్తవులు ఎంతో ఉత్సాహంతో మంచి పనులు చేయడం ప్రారంభించినప్పటికీ మధ్యలో ఆగిపోతుంటారు. మంచి పనులు చెయ్యడంలో విసుగు చూపకుండా ఉండాలంటే మనమేం చేయాలి? మనకు వెంటనే ప్రతిఫలం లభించనప్పుడు కొన్నిసార్లు ఏమవుతుంది?
  - ❑ విశ్వాసుల్లో ఆత్మవలన కలిగే ఐక్యతను కాపాడేవేమిటి?

- *గలతీ 5:22,25*

  - ❑ మనం సహనాన్ని అవలంబించడంలో ఎలా వృద్ధి చెందగలం? మన అభివృద్ధిలో మన పాత్ర ఎంత? పరిశుద్ధాత్మ పాత్ర ఎంత?

**అదనపు శక్తి**

<u>అభ్యాసం</u>

- <u>పరిశీలనలు:</u> యేసు సహనం (మార్కు 7, మరియు 8)

<u>సిద్ధబాటు:</u> అదనపు శక్తి అభ్యాసం కొరకు అధ్యయన మార్గదర్శి చివర్లో చూడమని బృందానికి చెప్పండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురుండేటట్లు చిన్న బృందాలు చేయండి. ప్రతి చిన్న బృందానికి ఒక్కొక్క విభాగాన్నివ్వండి.

<u>ప్రదర్శన:</u> చిన్న బృందాలు తమ కివ్వబడిన విభాగాల్ని చదివి తదుపరి పుటలో చిన్న బృందం కొరకు ఇచ్చిన ప్రశ్నల్ని సమీక్షించాలి. చిన్న బృందాలన్నీ సమావేశమై ఐక్య బృందపు ప్రశ్నల్ని చర్చించాలి.

<u>మొదటి విభాగం – పవిత్రత, మరియు అపవిత్రత</u>

పరిసయ్యులపట్ల యేసు స్పందన: మార్కు 7:5–13

శిష్యులపట్ల యేసు స్పందన: మార్కు 7:14–19

<u>రెండవ విభాగం – నాలుగు వేలమందికి ఆహారం పెట్టడం</u>

పరిసయ్యులపట్ల యేసు స్పందన: మార్కు 8:5–13

శిష్యులపట్ల యేసు స్పందన: మార్కు 8:14–21

<u>చిన్న బృందపు చర్చలు</u>

- ❑ ఈ వాక్యభాగం ఏ సందర్భం లోనిది?
- ❑ యేసు ఎవరిపట్ల సహనం చూపాడు?
- ❑ ఆయన ఏం చేశాడు? లేక ఏం చెప్పాడు?
- ❑ మనం యేసునుండి ఏం నేర్చుకోవాలి?

<u>ఐక్య బృందపు ప్రశ్నలు</u>

- ❑ ఈ నాలుగు ఉదాహరణల్లో మనమేం చూశాం?
- ❑ మనుషుల్లో అవగాహన లోపించినప్పుడు, లేక మనుషులు బుద్ధిపూర్వకంగా వ్యతిరేకత చూపినప్పుడు మీ భావాలేమిటి?
- ❑ మీరు యేసునుండి ఏం నేర్చుకుంటారు?

<u>కంఠత వచనం</u>

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనం కార్డుల సహాయంతో బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేసేలా చూడండి.

*2 పేతురు 3:9*

ప్రధాన భావనల సమీక్ష

ప్రధాన భావనల సమీక్ష

- ఈ పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను తెలియజేసేటప్పుడు వారు ప్రధాన భావనలను గ్రహించారని తెలుసుకోడానికి ఈ దిగువ పట్టిక చూడండి.

దేవుడు సహనవంతుడు

– క్రీస్తు కాలంనుండి ప్రతి తరంలోను విశ్వాసులు తమ జీవితకాలంలోనే యేసు మళ్లీ వస్తాడని నిరీక్షించారు. మనం కూడా నిరీక్షిస్తూ ఆయన కొరకు కని పెడ్తున్నాం. అయితే, మనమూ ఇంకా అనేక కోట్లమంది ప్రజలు రక్షణ నిమిత్తం పశ్చత్తాపపడాలని కోరుకుంటూ దేవుడు సహనంతో ఎదురుచూస్తున్నాడు.

– దేవుని దయాళుత్వం సహనం ఓరిమి మనుషులను పశ్చాత్తాపానికి నడిపిస్తాయి.

– దేవుడు చూపించిన సుదీర్ఘమైన ఓరిమి తనను నిత్యజీవానికి నడిపించిందని ప్రముఖ అపొస్తలుడైన పౌలు గ్రహించాడు.

దేవుని పోలిక, మరియు సహనం

– ఉద్యోగంలోగాని వ్యాపారంలోగాని అనీతిమంతుడు వృద్ధి చెందడం చూడ్డానికి కష్టంగానే ఉంటుంది. అయితే, మనం ఓపికతో ప్రభువువైపు చూస్తూ కనిపెట్టి నట్లయితే ఆయన మనలో క్రీస్తు పోలికను వృద్ధి చేస్తాడు. మనం మన లోక న్యాయంపై కాక, దేవుని న్యాయంపై నమ్మకముంచాలి.

– సహనవంతునికి అవగాహన మెండు. ముక్కోపి, లేక ఆవేశపరుడు త్వరపడి మంచి చెడ్డలు నిర్ణయిస్తాడు. పర్యవసానమెలా ఉంటుందో ఆలోచించకుండా వీరు తమ మాటలద్వారా చేతల ద్వారా తమను ప్రేమించేవారిని బాధ పెడ్తుంటారు.

– మనుషులు మన ఆలోచనల ప్రకారం అంచనాల ప్రకారం నడవనప్పుడు, మారనప్పుడు, త్వరగా నేర్చుకోనప్పుడు మనం అసహనం చూపిస్తుంటాం. దేవుడు మన పట్ల చూపిస్తున్న దీర్ఘసహనాన్ని గుర్తు చేసుకున్నప్పుడు మనం తీర్పు తీర్చడానికి త్వరపడం.

– మనం క్రీస్తున్న పోలి త్యాగపూరితమైన క్రియలు చేసినప్పుడు, మనకు ఫలితాలు వెంటనే కనబడకపోవచ్చు. ధైర్యం కోల్పోకుండా క్రైస్తవ నడతను

క్రియలను కొనసాగించడం గొప్ప సవాలు. క్రీస్తులో మనకున్న శాశ్వత బహుమానమే మన నిరీక్షణ. అయితే క్రీస్తు మనల్ని ఈ లోకంలో కూడా ఆశీర్వదిస్తానని వాగ్దానం చేస్తున్నాడు.

ప్రధాన భావనల సమీక్ష

– క్రొత్త నిబంధన పత్రికా రచయితల్లో కొందరు సంఘకాపరులున్నారు. సంఘంలో ఎదురయ్యే విభేదాల గురించి వీరికి తెలుసు. ఐకమత్యాన్ని కాపాడడానికి మనం ముఖ్యంగా చేయవలసిన దేమిటంటే మనమితరులపట్ల సహనం చూపించడమే.

– పరిశుద్ధాత్మ మన జీవితంలో దీర్ఘశాంతాన్నిస్తాడు. అయితే మనం ప్రతీ క్షణం ఆయనకు ప్రతిస్పందన చూపాలి.

## సంగ్రహ ప్రకటన

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి; లేక పాఠాన్ని మీ స్వంతమాటల్లో సంగ్రహంగా చెప్పండి.

  దేవుని స్వభావంలోని మౌలికాంశాలైన దీర్ఘశాంతం దయాళుత్వం సహనం మనల్ని ఆయనవద్దకు నడిపిస్తాయి. ఆయన సహనం చూపించనట్లయితే మన పరిస్థితేమిటి? మనం పాపంచేయడంవలన దేవుని ఉగ్రతకు గురయ్యామని రోమా 3:23 సెలవిస్తోంది. అయినా, ఆయన మన పట్ల దీర్ఘశాంతం చూపిస్తున్నాడు. మనం నశించాలని ఆయన కోరుకోడంలేదు.

  ఆయన పిల్లలుగా మనం అదే దీర్ఘశాంతాన్ని ఇతరులపట్ల చూపాలి. మన గృహంలో సంఘంలో ఉద్యోగంలో సంబంధబాంధవ్యాల్లో మనకు అనేక క్లిష్టమైన సందర్భాలు ఎదురు కావచ్చు. మనం కొన్ని సార్లు అనాలోచితంగా మరి కొన్ని సార్లు సహనంతోను సదవగాహనతోను ప్రతిస్పందిస్తుంటాం. శాంతంతో కూడిన జ్ఞానం ఐకమత్యానికి దారి తీస్తుంది. మనం శాంతంలేకుండా ప్రవర్తించినప్పుడు మనుషులు బాధపడతారు. సంబంధ బాంధవ్యాలు విచ్ఛిన్నమవుతాయి. మన నిర్ణయాలు తప్పవుతాయి. మనం పరిశుద్ధాత్మతో సహకరించినప్పుడు ఆయన మనలో దీర్ఘశాంతాన్ని పెంపొందించి మనలో దేవుని పోలిక ఇంకా ఎక్కువగా ప్రతిఫలించేలాగా చేస్తాడు.



# అనువర్తన

**మాదిరి ప్రశ్నలు . . .**

**. . . సంభావ్యమైన ప్రతిస్పందనలు**



బృందాన్వేషణ

- శిష్యులు తమంతట తాము పాఠాన్ని అనువర్తించుకోగలిగేలా సహాయం చేయండి.

  ❑ తదుపరి సమావేశానికి పూర్వం, మనం ఈ పాఠాన్ని వ్యక్తిగతంగా ఏ యే విధాలుగా అనువర్తించుకోగలం? దిగువ కొన్ని మాదిరి ప్రతిస్పందనలు ☑ కనిపిస్తాయి.

  ☑ మన వైపునుండి అసహనంతో నిండిన ప్రతిస్పందన మూలంగా ఇతరులతో సంబంధాలు విచ్ఛిన్నమైనప్పుడు మనం ముందుగా వారిని మనల్ని క్షమించమని అడగాలి. తర్వాత, సమస్యను శాంతంతోను సహనంతోను పరిష్కరించాలి.

  ☑ మనం అలవాటు ప్రకారంగా మన తల్లిదండ్రులపట్ల అన్నదమ్ములపట్ల అక్కచెల్లెళ్లపట్ల జీవితభాగస్వామిపట్ల పిల్లలపట్ల కోపంతోను అసహనంతోను విమర్శనాదృష్టితోను ప్రవర్తించినట్లయితే మన వారియెదుట మన అసహనాన్ని ఒప్పుకొని మనల్ని క్షమించమని మనకొరకు ప్రార్థించమని అడగాలి. తన దీర్ఘశాంతాన్ని మనకివ్వమని మనం ప్రతి రోజూ దేవుణ్ణి ప్రార్థించాలి.

  ☑ అధ్యయన మార్గదర్శి చివర్లో ఉన్న అదనపు వచనాలను చదవండి. వాక్యాన్ని మననం చేసుకోడానికి ప్రార్థించడానికి అనువర్తించుకోడానికి ప్రయత్నం చేయండి.

**వ్యక్తిగత పర్యావలోకనం, మరియు నిర్ణయం**

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తించుకోవాలో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:

– వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?
– మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

**విజ్ఞాపన**

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్లు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

**వారధి ప్రశ్న**

- వారధి ప్రశ్న నడగండి. అయితే ప్రశ్నకు జవాబివ్వవద్దు, లేక చర్చించవద్దు.

  దేవుడు మనపట్ల దీర్ఘశాంతం చూపించినప్పుడు మనం సంతోషిస్తాం. ఆయన దీర్ఘశాంతం చూపించనట్లయితే మనమెక్కడుంటాం? తదుపరి పాఠంలో దేవుని స్వభాంలోని మరొక అంశమైన పరిశుద్ధత గురించి తెలుసుకుందాం. దేవుడు పరిశుద్ధుడు. ఇది మన జీవితంలో ఎటువంటి మార్పుకు దారి తీస్తుంది?

**ముగింపు**


ప్రార్థన

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించేముందు తుది ఆదేశాలన్నిటిని చెప్పండి.


**అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు తప్పకుండా ఉండవలసినవి:**

- ➢ **సమావేశాల మధ్య ఉపదేశం**
- ➢ **సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు**

**(శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)**

# అనువర్తన ప్రణాళిక

# దేవుడు నిజంగా దీర్ఘశాంతుడా?




*చిత్రపటం 6.1*




*చిత్రపటం 6.2*

పాఠం 7

# దేవుడు పరిశుద్ధుడు


**ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .**

- పరిశుద్ధత అంటే ఏమిటో తెలుసుకుంటారు.
- దేవుని స్వభావంలో ఆయన గుణలక్షణాల్లో పరిశుద్ధత ఒకటని తెలుసుకుంటారు.
- దేవుడు పరిశుద్ధుడు కాబట్టి ఆయన మనల్ని పరిశుద్ధులుగా ఉండడానికి పిలుస్తున్నాడని, మనం పరిశుద్ధతలో వృద్ధి చెందడానికి ఆయన సహాయం చేస్తాడని తెలుసుకుంటారు.
- దేవుడు ప్రధానంగా తన వాక్యం ద్వారా మనకు పరిశుద్ధత గురించి బోధిస్తాడని తెలుసుకుంటారు.
- రోజు రోజుకూ అధికంగా పరిశుద్ధత కలిగి ఉండాలని హెచ్చరిక పొందుతారు.

**ప్రారంభ ప్రార్థన**


ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.




**పాఠం సమీక్ష**

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

**అనువర్తన అనుభవాలు**

- అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

**శిక్షకుని పరిశీలనలు**

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.



# పరిచయం

**ప్రధాన అభ్యాసం**

- అధ్యయన మార్గదర్శిలో 7.1, మరియు 7.2 వద్ద ఉన్న చిత్రాలను బృందానికి చూపించండి.

**సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు**

- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించేలా ప్రశ్నల నడగండి.

7.1 వద్ద ఉన్న చిత్రపటంలో ఏముంది?

❑ ప్రకటన 4:8 వచనాన్ని అందరూ కలిసి చదవండి. మీరు పరలోకంలో దూతలతో ఉన్నట్టు ఈ మాటలు పలుకుతూ స్తుతిస్తున్నట్టు ఊహించుకోండి.

❑ ''పరిశుద్ధమైన'' అనే పదానికి ''ప్రత్యేకించు'' అనే అర్థముంది. దేవుడు ఏయే విధాలుగా సాటిలేనివాడుగా, విశేషమైనవాడుగా తన సృష్టినుండి ప్రత్యేకించబడిన వాడుగా వున్నాడు?

7.2 వద్ద ఉన్న చిత్రపటం దేవుని పరిశుద్ధత గురించి ఏం చెబ్తోంది?

❑ చీకటి దుష్టత్వానికి అపవిత్రతకు పాపానికి ప్రతీక అయినట్లయితే వెలుగు దేనికి ప్రతీక? దేవుడు తనను దేని నుండి వేరుచేసుకుంటున్నాడు?

❑ దేవుని పరిశుద్ధతను వర్ణించే పదాలేమిటి?

❑ పరిశుద్ధత అనే పదానికి స్వచ్ఛత శుద్ధత న్యాయం నీతి మొదలైన అర్థాలు కూడా ఉన్నాయి. ఈ చిత్రపటం దేవుని పరిశుద్ధతకు ఏ విధంగా ప్రతీకగా ఉంది?

7.3 వద్ద ఉన్న చిత్రపటం దేనికి ప్రతీక?

❑ యేసు తన సిలువమీద మనల్ని ఏవిధంగా పవిత్రపర్చాడు?

7.4 వద్ద ఉన్న చిత్రపటంలో ఏముంది?

❑ 7.1 మరియు 7.2 వద్ద ఉన్న చిత్రపటాల్లో దేవుని పరిశుద్ధత గురించి మరియు ఆయనెలా ప్రత్యేకంగా ఉన్నాడో చూశాం కదా. 7.3 వద్ద ఉన్న చిత్రపటంలో దేవుడు మనల్ని సిలువద్వారా ప్రత్యేకపరుస్తున్నాడని చూస్తాం. నాల్గవ చిత్రపటంనుండి మనం ఏం నేర్చుకున్నాం?

❑ నాల్గవ చిత్రపటంలో ఎవరు మాట్లాడుతున్నారు?

❑ మనమెలా పరిశుద్ధులుగా ఉండాలి? దీని అర్థమేమిటి?

**వారధి**

- పరిచయంనుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  గత పాఠంలో మనం దీర్ఘశాంతం కలిగి ఉండడానికి సహాయం చేయమని దేవుణ్ణి అడిగాం. దేవుడు మనపట్ల దీర్ఘశాంతం చూపిస్తున్నాడు. మనమితరులపట్ల దీర్ఘ శాంతం చూపాలి. ఈ పాఠంలో మనం దేవుని పరిశుద్ధత గురించి, ఆయన మనమెలా పరిశుద్ధతలో వృద్ధి చెందాలని కోరుకుంటున్నాడో దాని గురించి తెలుసుకుందాం.

## అధ్యయనం

### ప్రధాన వచనం

**నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును**
**పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది ....**
**పరిశుద్ధులైయుండుడి**

**1 పేతురు 1:14-16**

**అన్వేషణ ప్రశ్నలు**

- ప్రశ్నలపై క్లుప్త చర్చను నడిపించండి.

  ❑ దేవుడు మనమెలా ఉండడానికి మనల్ని పిలిచాడు?

  ❑ దేవుడు మనల్ని అసంభవమైన కార్యాలు చేయడానికి పిలిచాడా?

  ❑ మనం దేవునిలాగా పరిశుద్ధత కలిగి వున్నామా?

  ❑ మనమిప్పుడున్నట్టుగానే ఉండడంలో తృప్తి చెందుదామా? లేక, మరెక్కువ పరిశుద్ధత కలిగి ఉండాలని కోరుకుందామా?

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**

- శిష్యులు అన్వేషణ ప్రశ్నల సహాయంతో వాక్యాన్ని అన్వేషించాలని చెప్పండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు, లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.

- వాక్యంలో పరిశుద్ధత అని అనువదించబడిన హెబ్రీ మరియు గ్రీకు పదాలకు అనేక విభిన్నమైన అర్థాలున్నాయని వివరించండి. సందర్భాన్ని అనుసరించి సరైన వివరణను తెలుసుకోవాలి.

  – వేరు చేయబడడం, లేక ప్రతిష్ఠించబడడం
  – మంచితనం, దయాళుత్వం, కృప
  – స్వచ్ఛమైన, లేక శుద్ధిచేయబడిన
  – శుద్ధమైనది, యథార్థమైనది
  – న్యాయమైనది, నీతిమంతమైనది
  – ఆరాధించబడడం, పరిశుద్ధపర్చబడడం, భయభక్తులు చూపించడం

<u>దేవుడు పరిశుద్ధుడు</u>

- *కీర్తన 89:7–8*
  - ❑ ఈ వచనాలు చదివినప్పుడు మీరెటువంటి అనుభూతి పొందుతారు?
  - ❑ దేవుడు ''భీకరుడు'' ''భయంకరుడు'' అంటే అర్థమేమిటి?
  - ❑ ''సైన్యముల కధిపతివగు దేవా'' అనే పేరు మీలో ఎటువంటి ఆలోచన కలిగిస్తుంది?

- *యెషయా 5:16*
  - ❑ మన దేవుడెలా మహిమ పొందుతాడు?
  - ❑ ఆయన తాను పరిశుద్ధుడనని ఎలా వెల్లడి చేస్తాడు?
  - ❑ ''నీతి'' అంటే అర్థమేమిటి?

<u>దేవుడు మనల్ని పరిశుద్ధులుగా చేస్తాడు</u>

- మన పరిశుద్ధతలో వివిధ అంశాలున్నాయని వివరించండి. మనం ''క్రీస్తులో'' ఉన్నందు వలన కలిగిన పరిశుద్ధత వీటిలో ఒకటి.

- *ఫిలిప్పీ 4:21–22*
  - ❑ ఈ పత్రికలో క్రైస్తవులను ఏమని పిలిచారు? ఈ పదం క్రైస్తవులందరినీ సూచిస్తోందా? లేక, గొప్ప విశ్వాసులని పేరుపొందిన కొందరినే సూచిస్తోందా? ఈ పదం మనకేం సూచిస్తోంది?

- *కొలొస్స 1:22-23*
  - ❑ క్రీస్తు సిలువ మరణం ద్వారా దేవుడు మనకొరకు చేసిన విశిష్టమైన కార్యమేది? తండ్రియైన దేవుడు మనల్నెలా చూస్తున్నాడు?
  - ❑ క్రీస్తు మరణం ద్వారా వెల్లడైన దేవుని ప్రేమకు మన ప్రతిస్పందనెలా ఉండాలి?

- *హెబ్రీ 13:12*
  - ❑ మనమెలా పరిశుద్ధులుగా చేయబడ్డాం?

<u>పరిశుద్ధతలో వృద్ధి చెందడం</u>

- పరిశుద్ధతలో మరో అంశం మన దైనందిన జీవితానికి సంబంధించినది; విధేయత ద్వారా దేవునికొరకు ప్రతిష్ఠితులుగా ఉండడానికి సంబంధించినది.

- *ఎఫెసీ 1:4*
- *ఎఫెసీ 5:25-27*
  - ❑ దేవుడు తన కొరకు ప్రతిష్ఠిత ప్రజ కావాలని ఎంతకాలంగా ఉద్దేశం కలిగి వున్నాడు?
  - ❑ దేవునికి మన పట్ల ఎటువంటి దర్శనం వుంది? పర్యవసానమేమిటి?
  - ❑ క్రీస్తు సంఘాన్నెలా పరిశుద్ధపర్చాడు? పర్యవసానమేమిటి?
  - ❑ ఎఫెసీ అయిదవ అధ్యాయంలో ఉన్న ''వాక్యము'' అనే పదానికి అర్థమేమిటి?
  - ❑ దేవుని వాక్యానికి విధేయత చూపకుండా కేవలం దేవుని వాక్యం చదవడం మాత్రం చేత మనకు పరిశుద్ధత వస్తుందా?

<u>దేవుని పోలిక – పరిశుద్ధత</u>

- *రోమా 12:1*
  - ❑ మన శరీరాలను పరిశుద్ధమైన సజీవయాగంగా సమర్పించమంటే అర్థమేమిటి? మన సమర్పణ దేవున్నెలా సంతోషపరుస్తుంది?
  - ❑ మనం పరిశుద్ధత లేనప్పుడు మన పాటలద్వారా ప్రార్థనద్వారా దేవుడు సంతోషిస్తాడా?

- *ఎఫెసీ 5:3*

  ❑ దేవుని పవిత్ర ప్రజలో ఉండకూడని పాపాల గురించి ఈ వాక్యం సెలవిస్తోంది? "జారత్వమేగాని" అంటే అర్థమేమిటి? "యే విధమైన అపవిత్రతయే గాని" అంటే అర్థమేమిటి? దేవుడు ఏ కొద్ది పాపాన్నైనా సహిస్తాడా?

- *2 తిమోతి 2:19–22*

  ❑ "యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచ బడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును" అని పౌలు మన గురించి వ్రాస్తున్నాడు. మనమేవిధంగా అటువంటి పాత్రలుగా ఉండగలం? యజమాని ఉపయోగార్థం మీరు పవిత్రమైన పాత్రలుగా ఉండడానికి ఇష్టపడుతున్నారా?

  ❑ "పరిశుద్ధత" గురించి మీ స్వంతమాటల్లో వర్ణించండి. మీరు పరిశుద్ధంగా జీవిస్తున్నారని మీకెలా తెలుసు? మన జీవితంలోని అన్ని రంగాల్లో ఏ విధంగా "పరిశుద్ధత" నిండి వుండగలదు?

**అదనపు శక్తి**


పాట

<u>అభ్యాసం</u>

- స్తుతి పాట: "శుద్ధి, శుద్ధి, శుద్ధి!"

  దేవుని పరిశుద్ధతను వర్ణించే పాట సెంచుకోండి. బృందమంతా కలిసి పాట పాడి, పరిశుద్ధుడైన దేవుణ్ణి ఆరాధించండి. పాట శృతిగాని రాగంగాని తెలియనట్లయితే అందరూ కలిసి పాటను చదవండి.

  మరి కొన్ని పాటలు:

  – పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ
  – భీకరుండౌ మా యెహోవా
  – రండి యుత్సాహించి పాడుదము

*శుద్ధి, శుద్ధి, శుద్ధి! సర్వ శక్త ప్రభు!*
*ప్రాతఃకాల స్తుతి నీకే చెల్లింతుము*
*శుద్ధి, శుద్ధి, శుద్ధి! కృపగల దేవా!*
*ముగ్గురైయుండు దైవత్రేకుడా!*

*శుద్ధి, శుద్ధి, శుద్ధి! సర్వ శక్త ప్రభు!*
*సృష్టిజాలమంత నీ కీర్తి పాడును*
*శుద్ధి, శుద్ధి, శుద్ధి! కృపగల దేవా!*
*ముగ్గురైయుండు దైవత్రైకుడా!*

<u>కంఠత వచనం</u>

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనం కార్డుల సహాయంతో బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేసేలా చూడండి.

  *1 పేతురు 1:15-16*

<u>ప్రధాన భావనల సమీక్ష</u>

ప్రధాన భావనల సమీక్ష

- ఈ పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను తెలియజేసేటప్పుడు వారు ప్రధాన భావనలను గ్రహించారని తెలుసుకోడానికి ఈ దిగువ పట్టిక చూడండి.

  <u>దేవుడు పరిశుద్ధుడు</u>

  – దేవుడు పరిశుద్ధుడని అనడంలో ఆయన సర్వశక్తిమంతుడని ఆరాధ్యనీయుడని ఆయనపట్ల భయభక్తులు చూపాలని తెలుస్తోంది. ఆయన దుష్టత్వాన్ని ఉపేక్షించే అశక్తుడు కాడు.

  – న్యాయం విషయంలో దేవుడు ఉన్నతుడు. ఆయన మనుషుల సంపద చూసి లేక హోదా చూసి తీర్పు తీర్చడు గానీ నీతిని చూసి తీర్పు తీరుస్తాడు. వాక్యంలో వెల్లడైన తన నీతి ననుసరించి ఆయన అందరికీ సమానంగా తీర్పు తీరుస్తాడు.

  – చిన్న పిల్లవాడు మంచివాడైన తన తండ్రికి ఏ విధంగా భయపడతాడో ఆ విధంగానే మనం కూడా దేవునికి భయపడుతూ ఆయనపట్ల భక్తి కలిగి ఉండాలి. తండ్రికి తన పిల్లవాడికి విధేయత నేర్పడానికి విధేయత చూపమని అడగడానికి పిల్లవాడు అవిధేయత చూపినట్లయితే సరిదిద్ది దారిలో పెట్టడానికి అధికారముంటుంది. అయినా, పిల్లవాడు భద్రత కొరకు తన తండ్రివద్దకు పరుగెడ్తాడు. తండ్రి క్రమశిక్షణ తన మేలుకొరకేనని తండ్రి ప్రేమను బట్టి తెలుసుకుంటాడు.

దేవుడు మనల్ని పరిశుద్ధులుగా చేస్తాడు

– క్రొత్త నిబంధనలో విశ్వాసులను ''పరిశుద్ధులు'' అని పిలిచారు. ఈ పదం పరిశుద్ధపర్చబడినవారిని సూచిస్తోంది.

– బైబిలు మన పరిశుద్ధతకున్న వివిధాంశాల గురించి బోధిస్తోంది. దేవుని యెదుట మనమెవరమనేది ఒక అంశం. మన పాపనివృత్తి కొరకు క్రీస్తు సిలువమరణం పొందాడని విశ్వసించినప్పుడు మనకు దేవునికి మధ్య సమన్వయం కుదురుతుంది. మనమాయన యెదుట పవిత్రులమవుతాం.

– దేవుడు పరిపూర్ణుడు. మన ప్రయత్నాలు మనల్ని పరిపూర్ణుల్ని చేయవు. మన నీతి మనం ''క్రీస్తు''లో ఉన్నందువలన లభించిన నీతి మాత్రమే.

పరిశుద్ధతలో వృద్ధి చెందడం

– మన చర్యల్లో మన జీవన విధానంలో మనం పరిశుద్ధతలో వృద్ధి చెందాలని బైబిలు బోధిస్తోంది. దేవుడు మనల్ని పరిశుద్ధులుగా నిర్దోషులుగా ఉండాలని పిలుస్తున్నాడు. ఇది ఉన్నతమైన పిలుపు; మనల్ని దేవుని పని కొరకు ప్రత్యేకపర్చే పిలుపు.

– మనం దేవుని వాక్యాన్ని చదివి, వాక్యానికి విధేయత చూపినప్పుడు దేవుడు మనలో తన కార్యం జరిగిస్తూ మనం పరిశుద్ధతలో వృద్ధి చెందడానికి సహాయం చేస్తాడు.

దేవుని పోలిక – పరిశుద్ధత

– దేవుని పరిపూర్ణతను మనం అనుకరించలేం. మనమాయన పరిపూర్ణతను సాధించలేం. అయితే మనం ఆయన పరిపూర్ణతవైపు గమనం సాగించగలం.

– సిలువపై యేసు బలియాగం పాత నిబంధనలోని బల్యర్పణలను భర్తీ చేసింది. ఇప్పుడు మనం మన శరీరాలను ఆయనకు సజీవమైన బలిగా అర్పించాలని వాక్యం సెలవిస్తోంది. ఇది పవిత్రమైన, మరియు ఆమోదయోగ్యమైన అర్పణ. మనం పరిశుద్ధతతో జీవించినప్పుడు దేవునికి సంతోషం కలిగించినవారమవుతాం.

– మనం సమూలమైన మార్పు కలిగి ఉండడానికి పిలవబడ్డాం. మనలో ''జారత్వమేగాని'' ''యే విధమైన అపవిత్రతయే గాని'' ''లోభత్వమే గాని'' ఉండకూడదని వాక్యం సెలవిస్తోంది.

- మనం యజమాని కొరకు ఉపయోగకరమైన మరియు అర్హత కలిగిన సాధనాలుగా ఉండాలనుకుంటున్నట్లయితే మనం దుష్టత్వంనుండి పైదొలగాలి.
- పరిశుద్ధత పరిధి విస్తృతమైనది. పరిశుద్ధత అంటే కేవలం చెడుకు దూరంగా ఉండడం మాత్రమే కాదు. పరిశుద్ధత అంటే మన పూర్తి జీవితం దేవుని యెదుట (ఆయన సమక్షంలో) ఆయన కొరకు సాధనాలుగా ఉండడం.

**సంగ్రహ ప్రకటన**

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి; లేక పాఠాన్ని మీ స్వంతమాటల్లో సంగ్రహంగా చెప్పండి.

దేవుడు పరిశుద్ధుడు. ఆయన పూజ్యనీయుడు, బలవంతుడు. ఆయన మహాత్మ్యం మరియు శక్తి వర్ణించడానికి అలవి కానివి. మనం దేవుని కృపలో ఆనందిస్తున్నాం. ఆయన మనల్ని తన పిల్లలుగా అంగీకరిస్తున్నాడు. అయితే మనం పరిశుద్ధుడు సర్వశక్తిమంతుడు అయినటువంటి దేవుణ్ణి సేవిస్తున్నామని మర్చిపోకూడదు.

దేవుడు మనల్ని పరిశుద్ధులుగా చేశాడు. అంటే ఒక విధంగా మనం యేసు రక్తంలో కడగబడి రక్షణ పొందిన తక్షణమే పరిశుద్ధులమన్నమాట. మరో విధంగా, దేవుడు మనలో తన కార్యం జరిగిస్తూ మన దైనందిన జీవితం శుద్ధంగా ఉండేలా చేస్తున్నాడని అర్థం. ఈ ప్రక్రియలో దేవుడుపయోగించే ప్రథమ సాధనం ''వాక్యం''. మనం ఆయన వాక్యం చదివి విధేయత చూపినప్పుడు శక్తిమంతమైన వాక్యం మనం సమూలంగా మార్పు చెందేలాగా చేస్తుంది.

మనమీ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనడానికి పిలవబడ్డాం. మనల్ని మనం దేవునికి పవిత్రమైన నిర్దోషమైన సజీవమైన అర్పణగా అర్పించుకోవాలి. ఇది ఆయణ్ణి సంతోష పెట్టే ఆరాధన.

మనం సమూలమైన మార్పు పొంది ఉండడానికి పిలవబడ్డాం. మనలో లేశ మాత్రమైనా చెడు కనబడకూడదు. మనం యజమాని కొరకు ఉపయోగకరమైన మరియు అర్హమైన సాధనాలుగా ఉండాలంటే ఆయనెలా పరిశుద్ధుడో మనం కూడా అలాగే పరిశుద్ధులుగా ఉండాలి.



# అనువర్తన

**మాదిరి ప్రశ్నలు . . .**

**. . . సంభావ్యమైన ప్రతిస్పందనలు**



బృందాన్వేషణ

- శిష్యులు తమంతట తాము పాఠాన్ని అనువర్తించుకోగలిగేలా సహాయం చేయండి.

❑ తదుపరి సమావేశానికి పూర్వం, మనం ఈ పాఠాన్ని వ్యక్తిగతంగా ఏ యే విధాలుగా అనువర్తించుకోగలం? దిగువ కొన్న మాదిరి ప్రతిస్పందనలు ☑ కనిపిస్తాయి.

☑ ఎవరితోనైనా కలిసి ఇప్పుడు ప్రార్థించండి. మనం పరిశుద్ధత పొంద వలసిన రంగాలు ఒకరి నొకరం పరిశుద్ధతకు నడిపించుకోవలసిన రంగాలున్నాయోమో ఒప్పుకోండి. (ఇతరులతో ప్రమేయమున్న నైతిక పాపాలను ఒప్పుకొనే విషయంలో జ్ఞానయుక్తంగా ప్రవర్తించండి)

☑ పరిశుద్ధాత్మ మన జీవితంలో ఏ రంగంలో మనం సమూలంగా మారాలని కోరుకుంటున్నాడో దేవుని కొరకు ఏ రంగాల్లో ప్రత్యేకించబడాలని కోరుకుంటు న్నాడో ఆయణ్ణి అడగండి.

☑ మనం దేవుని యెదుట (ఆయన సమక్షంలో) ఉన్నామన్నట్టుగా జీవించండి. మన చర్యల్లో ఆయన పోలిక ఆయన పవిత్రత కనిపించేటట్టు ఆయణ్ణి వేడుకోండి.

☑ అధ్యయన మార్గదర్శి చివర్లో ఉన్న అదనపు వచనాలను చదవండి. వాక్యాన్ని మననం చేసుకోడానికి ప్రార్థించడానికి అనువర్తించుకోడానికి ప్రయత్నం చేయండి.

**వ్యక్తిగత పర్యావలోకనం, మరియు నిర్ణయం**

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తించుకోవాలో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:

– వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?

– మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

### విజ్ఞాపన

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్లు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

### వారధి ప్రశ్న

- వారధి ప్రశ్న నడగండి. అయితే ప్రశ్నకు జవాబివ్వవద్దు, లేక చర్చించవద్దు.

  **బేసిక్స్–1** పూర్తిగా యేసు గురించి వివరిస్తోంది. **బేసిక్స్–2** ప్రధానంగా తండ్రియైన దేవుని గురించి వివరిస్తోంది. తదుపరి సమావేశంలో దేవుడు త్రిత్వమని అంటే, తండ్రియైన దేవుడు కుమారుడైన దేవుడు పరిశుద్ధాత్మయైన దేవుడని తెలుసుకుంటాం. ఆయన ఏక దేవుడు. ఆయన త్రిత్వం, మరియు పరిపూర్ణమైన ఏకదేవుడు కూడా. ఆయనలాగా మనమెలా మన సంబంధాల్లో ఏకత్వాన్ని కలిగి ఉండగలం?

### ముగింపు

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించేముందు తుది ఆదేశాలన్నిటిని చెప్పండి.



ప్రార్థన

**అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు తప్పకుండా ఉండవలసినవి:**

- ➢ **సమావేశాల మధ్య ఉపదేశం**
- ➢ **సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు**

**(శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)**

సర్వశక్తిమంతుడైన దేవుడు భూత వర్త
మాన భవిష్యత్కాలాల్లో పరిశుద్ధుడు
పరిశుద్ధుడు పరిశుద్ధుడు




చిత్రపటం 7.1

నీ దేవుడనైన నేను పరిశుద్ధుణ్ణి




చిత్రపటం 7.2

మనం పరిశుద్ధులుగా చేయబడ్డాం



చిత్రపటం 7.3




చిత్రపటం 7.4

# ఏకత్వం, మరియు త్రిత్వం

పాఠం 8

**ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .**

- గత పాఠంలోని బోధనలను, మరియు అనువర్తనలను సమీక్షిస్తారు.
- దేవుడు త్రిత్వమని, అంటే ముగ్గురిగా మూర్తీభవించి వున్నప్పటికీ ఆయన ఏకదేవుడేనని తెలుసుకుంటారు.
- త్రిత్వంలోని ఒక్కొక్కరితో సరైన సంబంధం కలిగి వృద్ధి చెందాలని తెలుసుకుంటారు.
- త్రిత్వమైన దేవుడు ఏవిధంగా పరిపూర్ణమైన ఏకత్వం కలిగి ఉన్నాడో తెలుసుకుంటారు.
- ఇతరులతో మంచి సంబంధం కలిగి ఉండాలని తెలుసుకుంటారు.

**ప్రారంభ ప్రార్థన**


ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.



## సమీక్ష

**పాఠం సమీక్ష**

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

**అనువర్తన అనుభవాలు**

- అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

**శిక్షకుని పరిశీలనలు**

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.



# పరిచయం

## ప్రధాన అభ్యాసం



నాటకీయ పఠనం

- నాటకీయ పఠనం: ''యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది''

  సిద్ధబాటు: బృందంలో ఉన్నవారందరికొరకు పాఠం చివర్లో ఉన్న నాటకీయ పఠనాన్ని నకళ్లు తీయండి.

  ప్రదర్శన: ఇప్పుడు నకళ్లను పంచిపెట్టండి. క్రొత్త నిబంధన రచయితల్లో ఒకరైన లూకా రక్షకుడైన యేసు జీవితచరిత్రను, యెషయా 61:1–2 వచనాల్లోని ప్రవచనం యేసులో నెరవేరడం గురించి ఎలా వ్రాశాడో వివరించండి. లూకా సువార్తలోని పఠ నాన్ని ఎవరైనా ఒకరు చదవాలి. తర్వాత బృందాలన్నీ కలిసి యెషయాలోని వచనాలు చదవాలి. చివరగా మరొకరు లూకాలోని వచనాలు చదివి ముగించాలి.

## సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు

- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించేలా ప్రశ్నల నడగండి.
  - ❑ ఆ రోజు సమాజమందిరంలో ఏం జరిగింది?
  - ❑ తండ్రి కుమార పరిశుద్ధాత్మయైన దేవుని ఐక్య పరిచర్యలు లూకా మరియు యెషయా గ్రంథాల్లోని వచనాల్లో ఎలా కనిపిస్తున్నాయి?
  - ❑ లూకా మరియు యెషయా గ్రంథాల్లో వివరించినట్టు యేసు పాత్ర ఏమిటి? తండ్రియైన దేవుడు పాల్గొన్న కార్యమేది? ఈ ఘటనలో పరిశుద్ధాత్మ పాల్గొన్న కార్యమేది?
  - ❑ దేవుని ఆత్మ తన మీదికి వచ్చినందున యేసు చేసిన పరిచర్య ఏది? యేసును ఏ పరిచర్యకొరకు తండ్రి అభిషేకించాడు?

## వారధి

- పరిచయంనుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  ఈ పాఠంలో మనం దేవుడు ఏకత్వం గురించి త్రిత్వం గురించి తెలుసుకుంటాం. ''త్రిత్వం'' అనే పదం వాక్యంలో మనకెక్కడా కనిపించదు గానీ క్రైస్తవ సంఘం

తొలినాటినుండి దేవుడు త్రిత్వమని విశ్వాసులకు తెలుసు. ఈ భావనను వివరించడానికి వారు దేవుని ఏకత్వం గురించి ''ఒక్కడే'' అనే పదాన్ని దేవునిలో ఉన్న మూడు వ్యక్తిత్వాల గురించి ''త్రిత్వం'' అనే పదాన్ని వాడుతున్నారు. తండ్రి కుమార పరిశుద్ధాత్మలను సూచించడానికి సంఘం ''త్రిత్వం'' అనే పదాన్ని వాడుతోంది.

## అధ్యయనం

**ప్రధాన వచనం**

**ప్రభువైన యేసు క్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండును గాక.**

**2 కొరింథీ 13:14**

**అన్వేషణ ప్రశ్నలు**

- ప్రశ్నలపై క్లుప్త చర్చను నడిపించండి.
  - ❑ అపొస్తలుడైన పౌలు కొరింథు సంఘానికిచ్చిన వ్రాసిన ఆశీర్వాదవచనంలో ఉన్న విశిష్టత ఏమిటి?
  - ❑ ఈ వచనంలో ఎంతమంది వ్యక్తుల ప్రస్తావన కనిపిస్తుంది? వారెవరు?
  - ❑ పౌలు ఈ ఆశీర్వాదంలో త్రిత్వంలోని ముగ్గురు వ్యక్తుల నెందుకు ప్రస్తావించాడు?
  - ❑ త్రిత్వంతో మనకు అనుభవమయ్యే సంబంధాన్ని వివరించే పదాలేవి?
  - ❑ మీ అనుభవంలో కృపచూపేవాడు యేసు ఒక్కడేనా? ప్రేమించేవాడు తండ్రి ఒక్కడేనా? సహవాసానికి నడిపించేవాడు పరిశుద్ధాత్మ ఒక్కడేనా?

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**

- శిష్యులు అన్వేషణ ప్రశ్నల సహాయంతో వాక్యాన్ని అన్వేషించాలని చెప్పండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు, లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.



బృందాన్వేషణ

దేవుని ఏకత్వం

- ద్వితీ 6:4
  - ❑ ఇశ్రాయేలు దేవునిపట్ల చూపవలసిన విధేయతా ప్రకటనలో ఏం కనిపిస్తుంది?
  - ❑ ఎంత మంది దేవుళ్లున్నారు?

- యెషయా 44:6
  - ❑ "మొదటివాడు కడపటివాడు" ఎవరు?
  - ❑ ఎంత మంది దేవుళ్లున్నారు?

- 1 కొరింథీ 8:4
  - ❑ విగ్రహాలకు బలి అర్పించినవారు నిజమైన దేవుళ్లకు బలి అర్పిస్తున్నారా?
  - ❑ ఎంత మంది దేవుళ్లున్నారు?
  - ❑ ముందున్న వచనాలు సంగ్రహంగా ఏం చెబుతున్నాయి?

పాత నిబంధనను పరిశీలించడం

- ఆది 1:26
- యెషయా 6:8
  - ❑ ఈ వచనాల్లో ఎవరు మాట్లాడుతున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు?
  - ❑ సంభాషణ దేని గురించి?
  - ❑ ఇది మనకేం చెబ్తోంది?

క్రొత్త నిబంధనను పరిశీలించడం

- మత్తయి 3:16,17
  - ❑ ఎవరు బాప్తిస్మం పొందారు? ఆకాశంనుండి ఎవరు మాట్లాడుతున్నారు? పావురంలాగా ఎవరు దిగివచ్చారు? ఎంతమంది ప్రస్తావన ఇక్కడ కనిపిస్తుంది?

- మత్తయి 28:19
  - ❑ విశ్వాసులు ఎవరి నామంలో బాప్తిస్మం పొందాలి? ఎంతమంది ప్రస్తావన ఇక్కడ కనిపిస్తుంది?


- యోహాను 14:16,17
  - ❑ ఎవరిని వేడుకుంటానని యేసు ఈ వచనాల్లో చెబుతున్నాడు? దేని కొరకు ఆయన వేడుకుంటానంటున్నాడు? ఎంతమంది ప్రస్తావన ఇక్కడ కనిపిస్తుంది?

ఏకత్వం, మరియు త్రిత్వం – ఒక మాదిరి

- యోహాను 17:20,21
  - ❑ యేసుకు తండ్రికి మధ్య ఏదైనా అనైక్యత మీకు కనిపిస్తోందా?
  - ❑ యేసు ప్రార్థించినట్టుగా విశ్వాసులు ఏకంగా వుండడం చూచి లోకం దేవుణ్ణి విశ్వసించగలదా?
  - ❑ విశ్వాసుల్లో ప్రేమను ఐకమత్యాన్ని చూచి ప్రభావితులైనవారెవరైనా మీకు తెలుసా?

**అదనపు శక్తి**

అభ్యాసం



- అధ్యయన మార్గదర్శిలో 8.1, మరియు 8.2 చిత్రపటాలను బృందానికి చూపించండి.
  - ❑ ఈ చిత్రపటాల్లో ఐకమత్యానికి మాదిరిగా ఉన్నవేమి?
  - ❑ మానవ సంబంధాల్లో మనం ఐకమత్యానికి మాదిరిగా ఉన్నప్పుడు మనం దేవుని పోలికకు ఏ విధంగా ప్రాతినిధ్యం వహించగలం?
  - ❑ క్రైస్తవుల్లో ఐక్యత లోకం యేసును విశ్వసించడానికి ఏ విధంగా సహాయపడ గలదు?

కంఠత వచనం

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనం కార్డుల సహాయంతో బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేసేలా చూడండి.

  2 కొరింథీ 13:14

ప్రధాన భావనల సమీక్ష



ప్రధాన భావనల సమీక్ష

- ఈ పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను తెలియజేసేటప్పుడు వారు ప్రధాన భావనలను గ్రహించారని తెలుసుకోడానికి ఈ దిగువ పట్టిక చూడండి.

  దేవుని ఏకత్వం

  – దేవుడు ఒక్కడే. ముగ్గురు వేర్వేరు దేవుళ్లు లేరు.

– యేసుకు తండ్రికి పరిశుద్ధాత్మకు మధ్య పరిపూర్ణమైన ఏకత ఉంది.

– తిత్రిత్వంలోని ముగ్గురూ కృపాకార్యాలతో సహా దేవుని మహోన్నత ప్రణాళిక అమలుకు కలిసి పని చేస్తారు.

<u>పాత నిబంధనను పరిశీలించడం</u>

– పాత నిబంధనలో సృష్టి సమయంలో మనం త్రిత్వాన్ని చూస్తాం.

<u>క్రొత్త నిబంధనను పరిశీలించడం</u>

– దేవుడు త్రియేకుడని క్రొత్త నిబంధన చాలా స్పష్టంగా చెబ్తోంది.

– త్రిత్వంలోని ముగ్గురు వ్యక్తులు తండ్రి కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ.

– త్రిత్వంలోని ముగ్గురు వ్యక్తులు విభిన్నమైన విధులు నెరవేర్చారు.

<u>ఏకత్వ, మరియు త్రిత్వం – ఒక నమూనా</u>

– యేసు త్రిత్వంలో ఒకరుగా ఉండి, త్రిత్వంతో ఏకత కలిగి ఉన్నాడు. ఆయనే మనకు మాదిరి.

**సంగ్రహ ప్రకటన**

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి; లేక పాఠాన్ని మీ స్వంతమాటల్లో సంగ్రహంగా చెప్పండి.

దేవుని ఏకత గురించి త్రిత్వం గురించిన బైబిలు సందేశం ఒక మహోన్నత సత్యం; ఇప్పటికీ ఎవరికీ సంపూర్తిగా గ్రాహ్యంకాని నిగూఢమైనది కూడ. ఎందుకంటే దేవుడు ఆత్మ గనుక, ఆత్మసంబంధమైన లక్షణాలు భౌతిక లక్షణాల వంటివి కావు గనక. మన స్వాభావిక అనుభవంలో త్రిత్వాన్ని పోలినదేదీ ఉండదు. త్రిత్వం గురించి అర్థం చేసుకోవాలంటే మనం వాక్యాన్ని నమ్మాలి. త్రిత్వంలో తండ్రి కుమార పరిశుద్ధాత్మలనే ముగ్గురున్నప్పటికీ ఆయన ఒకే దేవుడని బైబిలు సెలవిస్తోంది.

త్రిత్వంలో ఉన్న ఏకత వంటి ఏకత మనం కూడా కలిగి ఉండాలని యేసు తండ్రిని ప్రార్థించాడు. ఈ ఏకత ద్వారా తనను పంపిన తండ్రిని తెలుసుకోవాలని యేసు ప్రార్థించాడు.



# అనువర్తన

**మాదిరి ప్రశ్నలు . . .**

**. . . సంభావ్యమైన ప్రతిస్పందనలు**



బృందాన్వేషణ

- శిష్యులు తమంతట తాము పాఠాన్ని అనువర్తించుకోగలిగేలా సహాయం చేయండి.

❑ తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు ఈ పాఠాన్ని మనం వ్యక్తిగతంగా ఏయే విధంగా అనువర్తించుకోగలం? ఈ దిగువ కొన్ని మాదిరి జవాబు లున్నాయి:

☑ ఏకత కలిగి ఉండడం కొరకు దేవుని మనస్సును హృదయాన్ని మనకివ్వమని ఆయణ్ణి ప్రార్థించాలి.

☑ ఏదైనా సమస్య గురించి జీవితభాగస్వామితో చర్చించడం; కుటుంబ సంబంధాలను పటిష్టపర్చడానికి ప్రయత్నించడం; పొరుగు వ్యక్తితో, లేక స్నేహితునితో, లేక సంఘస్థునితో సంబంధాలను మెరుగుపర్చుకోడం వంటివి చేయాలి.

☑ అధ్యయన మార్గదర్శి చివర్లో ఉన్న అదనపు వచనాలను చదవండి. వాక్యాన్ని మననం చేసుకోడానికి ప్రార్థించడానికి అనువర్తించుకోడానికి ప్రయత్నం చేయండి.

☑ వ్యక్తిగతంగా మనం సాధించే ఫలితాలకన్నా మరెక్కువ ఫలితాలు సాధించడం కొరకు మనఃపూర్వకంగా ఇతరులతో కలిసి పనిచేయాలి.

☑ మనలాగే ఇతరులు కూడా దేవుని పోలికలో సృష్టించబడ్డారని ఆలోచన చేయాలి.

❑ యెషయా 61 అధ్యాయంలో వివరించబడిన విధంగా మనమెలా పరిచర్య చేయాలి? మన సమాజంలో మనమెలా దేవుని పోలికను కలిగి ఉండాలి? ఈ దిగువ కొన్ని మాదిరి జవాబున్నాయి:

☑ నిరాశ్రయులకు అన్నం పెట్టాలి ("బీదలకు సువార్త")

☑ వృద్ధ విధవరాలిని పరామర్శించాలి ("నలిగినవారిని విడిపించడం")

☑ జైలులో ఉన్నవారిని దర్శించడం, లేక కోపతాపాల బంధకాల్లో ఉన్నవారికి సువార్త చెప్పాలి ("చెరలో ఉన్నవారికి విడుదల")

☑ గుడ్డివారికి పనుల్లో సాయం చేయడం, స్నేహితుడు దేవునినుండి దీవెన పొందేలా సాయపడడం, ఆధాత్మికంగా ఎదగలేనివారి విడుదల కొరకు ప్రార్థించాలి ("గ్రుడ్డివారికి చూపు")

☑ మన పొరుగువారికి, లేక స్నేహితులకు దేవుని ప్రేమ గురించి చెప్పాలి ("ప్రభువు హితవత్సరాన్ని ప్రకటించడం")

### వ్యక్తిగత పర్యావలోకనం, మరియు తీర్మానం

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తించుకోవాలో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:
  - వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?
  - మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

### విజ్ఞాపన

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్టు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

### వారధి ప్రశ్న

- వారధి ప్రశ్న నడగండి. అయితే ప్రశ్నకు జవాబివ్వవద్దు, లేక చర్చించవద్దు.

మనమిప్పుడొక జటిలమైన భావన గురించి అధ్యయనం చేశాం. ఇది ముఖ్యమైన భావన కూడా! తదుపరి రెండు పాఠాల్లో మనం పరిశుద్ధాత్మయైన దేవుని గురించి

అధ్యయనం చేసి ఆయన గురించి తెలుసుకుందాం. త్రిత్వంలోనే కాక మన జీవితంలో పరిశుద్ధాత్మ చేసే కార్యం, మరియు కర్తవ్యమేమిటి? ''ఆత్మతో నింపబడడం'' అంటే ఏమిటి?

## ముగింపు


ప్రార్థన

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించడానికి పూర్వం చివరిసారిగా తుది ఆదేశాల నివ్వండి.


**అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు తప్పకుండా ఉండవలసినవి:**

- ➢ **సమావేశాల మధ్య ఉపదేశం**
- ➢ **సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు**


**(శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)**

# అనువర్తన ప్రణాళిక

# ఏకత నమూనాలు



చిత్రపటం 8.1



చిత్రపటం 8.2

రూపకం


# ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది

## లూకా 4:14-17

యేసు ఆత్మపూర్ణుడై గలిలయకు వెనుదిరిగి వచ్చాడు. ఆయన గురించిన సమాచారం చుట్టుప్రక్కల గ్రామాలన్నిటిలో వ్యాపించింది. ఆయన సమాజమందిరాల్లో బోధించాడు. అందరూ ఆయణ్ణి ప్రశంసించారు.

ఆయన నజరేతుకు వెళ్లాడు. నజరేతు ఆయన పెరిగిన ఊరు. అలవాటు ప్రకారంగా ఆయన విశ్రాంతిదినంనాడు సమాజమందిరానికి వెళ్లాడు. ఆయన లేఖనం చదవడానికి లేచి నిలబడ్డాడు. యెషయా గ్రంథపు చుట్టను ఆయనకిచ్చారు. ఆయన ఆ గ్రంథాన్ని తెరచి ఈ వాక్యభాగాన్ని చదివాడు:

## యెషయా 61:1-2




## లూకా 4:20,21

అప్పుడాయన గ్రంథాన్ని చుట్టి పరిచారకునికిచ్చి కూర్చున్నాడు. అక్కడ ఉన్నవారందరి దృష్టి ఆయన మీదకు మళ్లింది. ఆయన వారితో "నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినదని" చెప్పాడు.

# ఆత్మతో నింపబడడం

పాఠం 9

ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .

- గత పాఠంలోని బోధనలను, మరియు అనువర్తనలను సమీక్షిస్తారు.
- పరిశుద్ధాత్మ ఎవరో ఆయన కార్యమేమిటో తెలుసుకుంటారు.
- బోధించడానికి ఆదరించడానికి ఒప్పుకొనజేయడానికి శుద్ధిచేయ డానికి పరిశుద్ధాత్మ పరిచర్య యేమిటో తెలుసుకుంటారు.
- పశ్చాత్తాపానికి విధేయతకు పరిశుద్ధతకు నడవాలని హెచ్చరిక పొందుతారు.
- ఆత్మతో నింపబడడానికి ఒక అవకాశాన్ని అందుకుంటారు.
- ఈ వారంలో అవసరాల్లో ఉన్నవారికి సేవచేయడానికి పరిశుద్ధాత్మ నడిపింపుకొరకు వేడుకుంటారు.


ప్రార్థన

ప్రారంభ ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.



సమీక్ష

పాఠం సమీక్ష

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

అనువర్తన అనుభవాలు

- అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

శిక్షకుని పరిశీలనలు

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.



## పరిచయం

### ప్రధాన అభ్యాసం


రూపకం

- <u>నాటకీయ పఠనం:</u> ‘‘వేరొక ఆదరణకర్త’’

  <u>సిద్ధబాటు:</u> ఈ పాఠం చివర్లో ఉన్న రూపకాన్ని అయిదు నకళ్లు తీయండి. సమావేశానికి ముందు బృందంవారంతా కలిసి రూపకాన్ని పూర్వాభినయం చేయాలి.

  <u>ప్రదర్శన:</u> రూపకాన్నిప్పుడు ప్రదర్శించండి.

### సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు

- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించేలా ప్రశ్నల నడగండి.

  - ❑ ఈ రూపకంలో ఏం చూశారు?
  - ❑ యేసు తన శిష్యులతో తానిక ఎక్కువకాలం భూమ్మీద ఉండనని శిష్యుల్లో ఒకరు తన నప్పగిస్తాడని చెప్పాడు. అప్పుడు శిష్యుల్లో ఎటువంటి భావోద్వేగాలుంటాయని మీరు భావిస్తున్నారు?
  - ❑ పరిశుద్ధాత్మ గురించి యేసు తన శిష్యులకు ఏ యే విషయాలు వివరించాడు?
  - ❑ యేసు తన శిష్యులతో దాదాపు మూడు సంవత్సరాలతకు పైగా గడిపాడు. పరిశుద్ధాత్మ వారితో ఎంతకాలముంటాడు? ఇది శిష్యులకు ఆదరణ నిచ్చిందా? లేక, వారిని కలవరానికి గురి చేసిందా?

### వారధి

- పరిచయంనుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  తదుపరి రెండు పాఠాల్లో మనం త్రిత్వంలోని మరొక వ్యక్తి పరిశుద్ధాత్మ గురించి తెలుసుకుంటాం. మొదటగా మనం పరిశుద్ధాత్మ మన జీవితంలో చేసే పరిచర్య గురించి అంటే, మనకు బోధించి మనల్ని నడిపించి మనం పాపాన్ని ఒప్పుకొనేలాగా చేయడం గురించి తెలుసుకుంటాం. తర్వాత మనం సత్యస్వరూపియైన ఆత్మకు మన ప్రతిస్పందన గురించి, మరియు ‘‘ఆత్మతో నింపబడడం’’ గురించి తెలుసుకుంటాం.

# అధ్యయనం

## ప్రధాన వచనం

**''నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్య స్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును.''**

**యోహాను 14:16,17**

**అన్వేషణ ప్రశ్నలు**

- ప్రశ్నలపై క్లుప్త చర్చను నడిపించండి.
    - ❑ ఈ మాటలెవరు పలికారు?
    - ❑ యేసుతో సహా ఈ వచనాల్లో ఎంతమంది కనిపిస్తున్నారు?
    - ❑ యేసు ''వేరొక ఆదరణకర్త''ను ఎందుకు వాగ్దానం చేశాడు?
    - ❑ పరిశుద్ధాత్మ ఎన్ని విధాలుగా ''ఆదరణకర్త''గా ఉంటాడు? ''ఆదరణకర్త'' అనే పదానికి బదులు పరిశుద్ధాత్మ కుపయోగించిన మరి కొన్ని పదాలేవి?

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**

- శిష్యులు అన్వేషణ ప్రశ్నల సహాయంతో వాక్యాన్ని అన్వేషించాలని చెప్పండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు, లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.



బృందాన్వేషణ

సర్వ సత్యాన్ని బోధించేవాడు

- ***యోహాను 14:26***
- ***అ.కా. 6:8-10***

❑ పరిశుద్ధాత్మ జరిగించే విశిష్ట పరిచర్య గురించి యోహాను వివరించాడు. అదేమిటి? అది మీకు అనుభవంలోకి వచ్చిందా? జ్ఞప్తికి రావలసిన సమయంలో యేసు బోధలు మీ మనసుల్లో జ్ఞాపకానికి వచ్చాయా?

- ❑ పరిశుద్ధాత్మను "సత్యస్వరూపి" అయినటువంటి ఆత్మ అని కూడా పిలుస్తారు. పరిశుద్ధాత్మ సంఘానికి సత్యాన్ని (నిజమైన సిద్ధాంతం) ఎలా బోధిస్తాడు? సంఘంలో నిజమైన బోధ, నిజమైన సిద్ధాంతం లేనప్పుడు ఏం జరుగుతుంది?
- ❑ స్తెఫను పరిచర్యలో అద్భుతాలు సూచకక్రియలున్నాయి. పైగా ఎవరూ అతనితో మాట్లాడలేకపోయారు. ఎందుకు?

<u>దోషనిర్ధారణ, పాపపుటొప్పుకోలు, విధేయత, పరిశుద్ధత</u>

- ***యోహాను 16:7,8***
- ***1 యోహాను 1:9***

  - ❑ సత్యస్వరూపియైన పరిశుద్ధాత్మ యేసు బోధించినవాటినే బోధిస్తాడు. పరిశుద్ధాత్మ మన వ్యక్తిగత జీవితానికి ఏ సత్యాన్ని బోధిస్తాడు?
  - ❑ మనం మన దోషాలను గ్రహించినప్పుడు మనం చేయవలసిన కర్తవ్యమేమిటి? మనం విధేయత చూపినప్పుడు దేవుని ప్రతిస్పందనేమిటి?

- ***యోహాను 14:15,16***
- ***1 కొరింథీ 6:19,20***

  - ❑ విధేయతకు పరిశుద్ధాత్మకు ఉన్న సంబంధమెటువంటిది? యోహాను సువార్త 14వ అధ్యాయంలో పదిహేనవ వచనానికి పదహారవ వచనానికి ఉన్న సంబంధమేమిటి?
  - ❑ పరిశుద్ధాత్మకు "ఆలయం" ఏది? ఈ ఆలయం విషయంలో శ్రద్ధ వహించడానికి మనమేం చేయాలి?


ప్రార్థన

- ప్రార్థనకు కొంచెం సమయం కేటాయించండి. బృందసభ్యుల ఆలోచన ఈ విధంగా ఉండాలి: "నా ఆలయాన్ని మలినపర్చేది, లేక వ్యర్థపర్చేది ఏది? నా శరీరంతో నేను దేవుణ్ణి ఇంకా ఎక్కువగా ఘనపర్చాలంటే ఏం చేయాలి?" బృందమంతా కలిసి క్షమాపణ కొరకు పరివర్తన చెందేలా శక్తి కొరకు దేవుణ్ణి ప్రార్థించండి.

<u>ఆత్మతో నింపబడడం</u>

- ***అ.కా. 1:3-8***

  - ❑ యేసు పునరుత్థానుడైన తర్వాత ఆయన నలభై రోజులు శిష్యులతో గడిపాడు. వారు చూస్తుండగనే ఆయన పరలోకానికి ఆరోహణుడయ్యాడు (అ.కా.1:9-11). శిష్యులు ఏ విధంగా కార్యశీలత గలిగిన సాక్షులుగా ఉండడానికి శక్తి పొందగలరు?

- *అ.కా. 6:3–7*
  - ❑ ఆది సంఘంలో పరిచర్య చేసే వ్యక్తుల నెన్నుకొనడానికి ఏ యే అర్హతలను చూశారు? ''ఆత్మతో నింపబడిన'' వారి పరిచర్య ఫలితమేమిటి?
- *అ.కా. 11:24*
  - ❑ బర్నబా విశ్వాసం మరియు పరిశుద్ధాత్మ నిండుగా గలవాడని ఈ వచనం చెబ్తోంది. దీని ఫలితమేమిటి?
- *ఎఫెసీ 5:18*
  - ❑ ఈ వచనమొక ఆజ్ఞను నిర్దేశిస్తోంది. గ్రీకు భాషలో ఈ ఆజ్ఞకు, ''సతతం ఆత్మతో నింపబడండి'' అని అర్థం. మనమేవిధంగా సతతం ఆత్మతో నింపబడగలం?



ప్రార్థన

- ప్రార్థనకు కొంచెం సమయం కేటాయించండి. బృందంలోని ప్రతి ఒక్కరూ ఆత్మతో నింపబడేలాగా శక్తిగలిగి ఉండేలాగా ప్రార్థించండి.

**అదనపు శక్తి**

<u>అభ్యాసం</u>



- అధ్యయన మార్గదర్శిలో 9.1 వద్ద ఉన్న చిత్రపటాన్ని బృందానికి చూపించండి.
  - ❑ ఈ పటంలో మీరేం చూశారు?
  - ❑ సతతం ఆత్మతో నింపబడి ఉండాలంటే ఈ వ్యక్తి ఏం చేయాలి?
  - ❑ పావురం సంకేతంగా ఉన్న పరిశుద్ధాత్మ విశ్వాసికి ఏమనుగ్రహిస్తాడు?

<u>కంఠత వచనం</u>

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనం కార్డుల సహాయంతో బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేసేలా చూడండి.

**యోహాను 14:16,17**

<u>ప్రధాన భావనల సమీక్ష</u>



ప్రధాన భావనల సమీక్ష

- ఈ పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను తెలియజేసేటప్పుడు వారు ప్రధాన భావనలను గ్రహించారని తెలుసుకోడానికి ఈ దిగువ పట్టిక చూడండి.

ప్రధాన
భావనల
సమీక్ష

వేరొక ఆదరణకర్త

– యేసు శిష్యులకు ఆదరణనిచ్చాడు. తాను త్వరలోనే వారిని విడిచి పరలోకానికి వెళ్లాలని యేసుకు తెలుసు. ఆయన వారిని విడిచి వెళ్లిన తర్వాత వారితో ఉండి వారికి ఆదరణ నిచ్చే వేరొక ఆదరణకర్తను యేసు వారికి వాగ్దానం చేశాడు. ఆ ఆదరణకర్తే నేడు మనతో కూడా ఉన్నాడు.

– ''పారాక్లీట్'' అనే గ్రీకు పదానికి ''ఆదరణకర్త'' ''ఉత్తరవాది'' అనే పర్యాయ పదాలున్నాయి. ఈ పదాలు పరిశుద్ధాత్మ సతతం మనతోబాటే ఉండి మనకు సహాయం చేస్తాడని మనకు అండగా ఉంటాడని చెబుతున్నాయి.

సర్వసత్యాన్ని బోధించే ఉపదేశకుడు

– పరిశుద్ధాత్మ మన బోధకుడు. మంచి ఉపదేశం నిజమైన సిద్ధాంతం సంఘానికి చాలా ముఖ్యం. పరిశుద్ధాత్మ మనల్ని సర్వసత్యంలోనికి నడిపిస్తాడు.

– పరిశుద్ధాత్మ మనం విన్న సంగతులను మనకు జ్ఞాపకం చేస్తాడు. ఇందుకు ఉదాహరణ: స్తెఫను పరిశుద్ధాత్మ అనుగ్రహించిన జ్ఞానంతోను శక్తితోను తన నెదిరించినవారిని నిరుత్తరులుగా చేశాడు.

దోషనిర్ధారణ, పాపపుటొప్పుకోలు, విధేయత, పరిశుద్ధత

– పరిశుద్ధాత్మ మన పాపం మనం తెలుసుకొనేలా చేస్తాడు. సర్వసత్యమనగా ఏమిటో తెలిసిన పరిశుద్ధాత్మ మాత్రమే ఈ పని చేయగలడు.

– పరిశుద్ధాత్మ చూపించిన దోషనిర్ధారణకు మనం దీనమనస్సుతో స్పందించాలి. మనం దీనమనస్సుతో పాపం ఒప్పుకొన్నప్పుడు మన పాపం కడగబడి మనం శుద్ధులమవుతాం.

– పరిశుద్ధాత్మ శక్తితో నింపబడేలాగా మనం దేవుని వాక్కుకు విధేయత చూపాలని వాక్యం సెలవిస్తోంది.

– మన శరీరాలు పరిశుద్ధాత్మకు ఆలయాలు. మనం మన శరీరాన్ని పాపానికి చెడు అలవాట్లకు దూరంగా కాపాడుకోవాలి. పాపం, మరియు చెడు అలవాట్లు దేవునికి ఘనత కలిగించవు. మన శరీరంతో మనం దేవుణ్ణి ఘనపర్చాలి.

ఆత్మతో నింపబడడం

– శక్తిమంతమైన సాక్ష్యం పరిశుద్ధాత్మ శక్తి ద్వారానే సాధ్యం.

– శిష్యులు యేసుతో దాదాపు మూడు సంవత్సరాలు గడిపినప్పటికీ వారు పరిశుద్ధాత్మ శక్తి పొందిన తర్వాతనే తమ పరిచర్యను ప్రారంభించారు.

– ఆది సంఘంలో  విశ్వాసం జ్ఞానం నిండుగా ఉన్నవారిని పరిచారకులుగా ఎన్నుకున్నారు. వారి పరిచర్యలో సువార్త సందేశం వ్యాప్తి చెందింది. అనేకులు క్రీస్తు నంగీకరించారు.

– మనమెల్లప్పుడు  పరిశుద్ధాత్మచే నింపబడాలి. పరిశుద్ధాత్మతో నింపబడిన జీవితమంటే పరిశుద్ధత విధేయత కలిగి దేవునితో సరైన సంబంధం కలిగి అన్ని విషయాల్లో ఆయనపై ఆధారపడడమని అర్థం.

**సంగ్రహ ప్రకటన**

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి; లేక పాఠాన్ని మీ స్వంతమాటల్లో సంగ్రహంగా చెప్పండి.

  మనతో ఎల్లప్పుడు ఉండడానికి మనకు సర్వసత్యాన్ని బోధించడానికి యేసు మన కొరకు వేరొక ఆదరణకర్తను వాగ్దానం చేశాడు. సత్యస్వరూపియైన పరిశుద్ధాత్మయే ఆ ఆదరణకర్త.

  శక్తిమంతమైన పరిచర్యకొరకు పరిశుద్ధాత్మతో నింపబడడం ముఖ్యమని బైబిలు బోధిస్తోంది. పరిశుద్ధత్మ మనతోబాటు చురుగ్గా పనిచేస్తాడు. ఆయన మనలోను మన ద్వారాను పనిచేయాలని మనం కోరుకుంటున్నట్లయితే మనం పరిశుద్ధతతో నిండినవారమై ఆయనకు విధేయత చూపాలి.



## అనువర్తన

**మాదిరి ప్రశ్నలు . . .**

**. . . సంభావ్య స్పందనలు**

- శిష్యులు తమంతట తాము పాఠాన్ని అనువర్తించుకోగలిగేలా సహాయం చేయండి.



బృందాన్వేషణ

❑ తదుపరి సమావేశానికి పూర్వం, మనం ఈ పాఠాన్ని వ్యక్తిగతంగా ఏ యే విధాలుగా అనువర్తించుకోగలం? దిగువ కొన్న మాదిరి ప్రతిస్పందనలు ☑ కనిపిస్తాయి.

- ☑ ఆదరణకర్త మనతోబాటే ఉన్నాడని జ్ఞాపకముంచుకోండి. నిర్ణీత సందర్భా లెదురైనప్పుడు ఆయన తలంపులను మీకు బోధించమని మిమ్మల్ని నడిపించమని వేడుకోండి.
- ☑ దేవుణ్ణి ఘనపర్చని అపవిత్రతగానీ అలవాట్లుగానీ ఉన్నట్లయితే వాటిని పరి శుద్ధాత్మ యెదుట ఒప్పుకొని వాటిని జయించడానికి సహాయం చేయమని ఆయణ్ణి అడగండి.
- ☑ అధ్యయన మార్గదర్శి చివర్లో ఉన్న అదనపు వచనాలను చదవండి. వాక్యాన్ని మననం చేసుకోడానికి ప్రార్థించడానికి అనువర్తించుకోడానికి ప్రయత్నం చేయండి.
- ☑ మీరు అవసరాల్లో ఉన్నవారికి ఆశీర్వాదంగా ఉండడానికి మిమ్మల్ని నడిపించ మని పరిశుద్ధాత్మ నడగండి.

**వ్యక్తిగత పర్యావలోకనం, మరియు తీర్మానం**

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తించుకోవాలో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:
  - వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?
  - మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

**విజ్ఞాపన**

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్టు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

**వారధి ప్రశ్న**

- వారధి ప్రశ్న నడగండి. అయితే ప్రశ్నకు జవాబివ్వవద్దు, లేక చర్చించవద్దు.

మనల్ని శుద్ధుల్ని చేయడానికి పరిచర్య కొరకు మనల్ని నింపడానికి పరిశుద్ధాత్మ మనలో ఎటువంటి కార్యాలు చేస్తాడో మనం చూశాం. సూటిగా పరిశుద్ధాత్మ మనల్ని

ఏ విధంగా సంసిద్ధుల్ని చేసి శక్తినిచ్చి ఇతరులకు ఆశీర్వాదంగా ఉండడానికి మన ద్వారా ఏ పరిచర్య చేస్తాడు?

**ముగింపు**

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించడానికి పూర్వం చివరిసారిగా తుది ఆదేశాల నివ్వండి.


ప్రార్థన

**అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు తప్పకుండా ఉండవలసినవి:**

- **సమావేశాల మధ్య ఉపదేశం**
- **సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు**

**(శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)**

# అనువర్తన ప్రణాళిక



రూపకం

# వేరొక ఆదరణకర్త

<u>పాత్రధారులు</u>

- వ్యాఖ్యాత
- యేసు
- ముగ్గురు శిష్యులు

వాఖ్యాత: శిష్యుల్లో ఒకరు తనను అప్పగిస్తాడని, తాను వారిని త్వరలోనే విడిచి పెట్టి వెళ్తానని, లోకం వారిని ద్వేషిస్తుందని యేసు చెప్పినప్పుడు శిష్యుల ముఖాల్లో కలవరం కనిపించింది. వారొక విషయం తెలుసుకోవాలని ఆయన కోరుకున్నాడు: తాను వారిని విడిచిపెట్టడమంటే అది భావి కాలంలో మేలుకొరకేనని వారు తెలుసుకోవాలి. గంభీరమైన ఈ సమావేశంలో ఏం జరిగిందో చూద్దా . . .

యేసు: పిల్లలారా, నేను కొద్ది రోజులు మాత్రమే మీతో ఉంటాను ... మీ హృదయాలు కలత చెందనివ్వకండి. దేవుణ్ణి నమ్మండి. నన్ను కూడా నమ్మండి ... మీరు నన్ను ప్రేమించినట్లయితే నేను ఆజ్ఞాపించిన వాటికి మీరు విధేయత చూపుతారు. నేను తండ్రిని అడుగుతాను. మీతో ఎల్లప్పుడుండడానికి ఆయన మీ కొరకు వేరొక ఆదరణకర్తను పంపిస్తాడు. ఆయన సత్యస్వరూపియైన ఆత్మ ... మీరాయణ్ణి తెలుసు కుంటారు. ఎందుకంటే ఆయన మీలోను మీతోను ఉంటాడు . . .

మొదటి శిష్యుడు: (విచారంతో మెల్లగా మాట్లాడుతూ) వేరొక ఆదరణకర్తా? . . .

రెండవ శిష్యుడు: (ఆలోచిస్తూ) మనతో ఎల్లప్పుడూనా? . . .

మూడవ శిష్యుడు: (మెల్లగా పై మాటలు మళ్లీ పలుకుతూ) మనతో ఉంటాడా? తర్వాత కూడా మనలో ఉంటాడా?

యేసు: (శ్రద్ధగా వివరిస్తూ) నేను మీతో ఉన్నప్పుడే ఇవన్నీ మీకు చెప్పాను. అయితే తండ్రి నా నామంలో పంపబోయే పరిశుద్ధాత్మ మీకన్ని విషయాలు బోధించి నేను మీకు చెప్పిన సంగతులన్నీ జ్ఞాపకం చేస్తాడు.

మొదటి శిష్యుడు: (అయోమయంగా) . . . పరిశుద్ధాత్మ?

రెండవ శిష్యుడు: (అర్థం చేసుకుంటున్నట్టు తల ఊపుతూ) మాకన్నీ చెబ్తాడా . . . యేసూ, మీరు చెప్పినట్టుగానేనా?

మూడవ శిష్యుడు: మీరు మాతో చెప్పినవన్నీ జ్ఞాపకం చేస్తాడా?

యేసు: (అంగీకారపూర్వకంగా) నేను తండ్రి దగ్గరనుండి పంపబోయే సత్య స్వరూపియైన ఆదరణకర్త . . . వచ్చినప్పుడు . . . ఆయన నా గురించి సాక్ష్యమిస్తాడు.

మొదటి శిష్యుడు: (అర్థమైనట్టు తల ఊపుతూ) మీరు సత్యస్వరూపియైన ఆత్మను పంపినప్పుడు . . .

రెండవ శిష్యుడు: ఆ ఆత్మ మీ గురించి చెబ్తాడా . . .

మూడవ శిష్యుడు: (విచారంగా) ఎందుకు? ఎందుకు? మీరే మాతో ఉండవచ్చు కదా!

యేసు: (విచారంగా జాలిగా చూస్తూ) నేనివన్నీ మీతో చెప్పినందుకు మీరిప్పుడు విచారపడ్తున్నారు. నేను మీతో సత్యాన్నే చెబుతున్నాను. నేను వెళ్తేనే మీకు ప్రయోజనకరం. నేను వెళ్తే తప్ప ఆదరణకర్త మీ వద్దకు రాడు. నేను వెళ్లి ఆయణ్ణి పంపిస్తాను.

మొదటి శిష్యుడు: (మెల్లగా మాట్లాడుతూ) మీరు వెళ్లాలని చెబుతున్నారు . . .

రెండవ శిష్యుడు: మా మంచి కొరకా . . .

మూడవ శిష్యుడు: ఆదరణకర్త రావడానికి ఇదొకటే మార్గం

యేసు: (అంగీకారంగా చూస్తూ ఇంకా వివరిస్తాడు) పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు ఆయన . . . లోకప్రజల్ని పాపం గురించి నీతి గురించి తీర్పు గురించి ఒప్పిస్తాడు.

మొదటి శిష్యుడు: (అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తూ) పరిశుద్ధాత్మ లోకాన్ని పాపం గురించి ఒప్పింపచేస్తాడు . . .

రెండవ శిష్యుడు: నీతి గురించి . . . తీర్పు గురించి . . .

మూడవ శిష్యుడు: (విచారంగా) అయితే మేం మిమ్మల్ని మళ్లీ చూడమన్నమాట!

యేసు: (జాలిగా) నేనింకా మీకు చాలా సంగతులు చెప్పాలి. ఇప్పుడు మీరు అవన్నీ వినలేరు. అయితే సత్యస్వరూపియైన పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు ఆయన మిమ్మల్ని సర్వసత్యంలోకి నడిపిస్తాడు. ఆయన తనంత తానుగా ఏమీ చెప్పడు. ఆయన ఏం విన్నాడో అదే చెబ్తాడు. జరగబోయే సంఘటనలు ఆయన మీకు వెల్లడి చేస్తాడు. నావాటి లోంచి తీసుకొని మీకు బోధించి ఆయన నన్ను మహిమపరుస్తాడు.


మొదటి శిష్యుడు: ఇదంతా చాల కష్టమేమో!

రెండవ శిష్యుడు: ఇంకెవరైనా సత్యాన్ని బోధించగలరా?

మూడవ శిష్యుడు: (భయపడుతూ) లోకం మనల్ని ద్వేషిస్తే . . .

యేసు: మీకు సమాధానం కలగాలని నేనివన్నీ మీకు చెబ్తున్నాను. లోకంలో మీకు శ్రమలెదురౌతాయి. అయితే ధైర్యంగా ఉండండి! నేను లోకాన్ని జయించాను (ఆకాశంవైపు చూస్తూ ప్రార్థిస్తూ) తండ్రీ, నా సమయం ఆసన్నమైంది . . .

# శుద్ధిచేయబడడం, మరియు నింపబడడం



చిత్రపటం 9.1

# పరిశుద్ధాత్మ పరిచర్య

## పాఠం 10

ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .

- గత పాఠంలోని బోధనలను, మరియు అనువర్తనలను సమీక్షిస్తారు.
- పరిశుద్ధాత్మ విశ్వాసుల్లోను విశ్వాసులద్వారాను ఏం చేస్తాడో తెలుసు కుంటారు.
- పరిశుద్ధాత్మ మనల్ని నడవడిలోను మనస్సులోను క్రియల్లోను దేవుని పోలికలోనికి మారుస్తాడు.
- పరిశుద్ధాత్మ మనలో ఏ సుగుణాలు పెంపొందిస్తాడో తెలుసుకుంటారు.
- పరిచర్య కొరకు విశ్వాసులకు పరిశుద్ధాత్మ ఏ యే వరాల ననుగ్రహిస్తాడో తెలుసుకుంటారు.
- పరిశుద్ధాత్మ తమ ద్వారా ఇతరులకు పరిచర్య చేయడానికి అనుమతిస్తారు.

### ప్రారంభ ప్రార్థన


ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.



## సమీక్ష

### పాఠం సమీక్ష

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

### అనువర్తన అనుభవాలు

- అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

### శిక్షకుని పరిశీలనలు

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.



# పరిచయం

## ప్రధాన అభ్యాసం



రూపకం

- <u>రూపకం :</u> క్రొత్త కారు

  <u>సిద్ధబాటు:</u> చిన్నారావు, మరియు బాబూరావు పాత్రలు ధరించడానికి ఇద్దరు ఔత్సాహికులను ఎన్నుకోండి. ఈ పాఠం చివర్లో ఉన్న రూపక ప్రతిని రెండు నకళ్లు తీయండి. ఒక తాళాల గుత్తిని ఒక చేతిరుమాలును తీసుకోండి. కుర్చీని ప్రక్కకు తిప్పి కారులో డ్రైవరు సీటులాగా ఉపయోగించండి. చిన్నారావు ముందు జేబులో తాళాల గుత్తి వెనక జేబులో చేతిరుమాలు ఉండాలి.

  <u>ప్రదర్శన:</u> సరిగ్గా ఇప్పుడే రూపకాన్ని ప్రదర్శించండి

## సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు

- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించేలా ప్రశ్నల నడగండి.
  - ❑ ఈ రూపకంలో ఏం చూశారు?
  - ❑ కారు ఏ విధంగా రూపకల్పన చేయబడింది?
  - ❑ కారును ముందుకు త్రోయడం సులువేనా? ఇలా చేయగలరా?
  - ❑ కారు మన జీవితానికి ప్రతీక అయినట్లయితే కారులోని మోటారు పరిశుద్ధాత్మకు ప్రతీక. కారును శక్తిమంతం చేయడానికి మోటారు తాళాన్నెలా తీయాలో అలాగే మన జీవితాన్ని శక్తిమంతం చేసే తాళాలేవి?

## వారధి

- పరిచయంనుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  పరిశుద్ధాత్మ త్రిత్వంలోని వ్యక్తి. ఆయన మనల్ని తన శక్తితో నింపి మనం భక్తిగా జీవించేలా మన పరిచర్య క్రియాశీలత కలిగి ఉండేలా చేస్తాడు. కారులో వుండే ఇంజను కారుకు చోదక శక్తినిచ్చినట్టే మనలోని పరిశుద్యాత్మ మనకు శక్తినిస్తాడు. ఈ పాఠంలో మనం పరిశుద్ధాత్మ మన జీవితంలో మన మేలు కొరకు ఏం చేస్తాడో మన ద్వారా ఇతరుల మేలు కొరకు ఏం చేస్తాడో తెలుసుకుంటారు.

## అధ్యయనం

### ప్రధాన వచనం

''ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదికి పంపు చున్నాను; మీరు పైనుండి శక్తిపొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను .''

లూకా 24:49

**అన్వేషణ ప్రశ్నలు**

- ప్రశ్నలపైన క్లుప్త చర్చను నడిపించండి.

  - ❑ యేసు తన తండ్రివద్దకు వెళ్లేముందు ఆయన చివరిసారిగా మాట్లాడినమాటలివి. తండ్రి వాగ్దానమేమి?
  - ❑ శిష్యులు యెరూషలేములో ఉండి పరిశుద్ధాత్మ కొరకు కనిపెట్టాలని యేసు ఎందుకు చెప్పాడు? శిష్యులు వెంటనే వెళ్లి పరిచర్య ప్రారంభించాలని ఆయన ఎందుకు చెప్పలేదు?
  - ❑ శిష్యులు ''శక్తి పొందువరకు'' అని యేసు పలకడంలో అర్థమేమిటి?
  - ❑ శిష్యులు పరిచర్య చేయడానికి దేవుని శక్తి ఎందుకు కావాలి? దేవుడు మనల్ని చేయమన్న పనులు చేయడానికి మనకు ఆయన శక్తి కావాలా? మనం మన స్వంత శక్తిమీద ఆధారపడినప్పుడేం జరుగుతుంది?

**ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు**

- శిష్యులు అన్వేషణ ప్రశ్నల సహాయంతో వాక్యాన్ని అన్వేషించాలని చెప్పండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు, లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.



బృందాన్వేషణ

ఆయన లక్షణాలతో సంసిద్ధులు కావడం

- *రోమా 5:5*
- *గలతీ 5:22,23*

❑ మన జీవితంలో మనం దేవుని ప్రేమ కలిగి ఉండడానికి కారణమేమిటి?

❑ మనమెలా క్రైస్తవ స్వభావ లక్షణాలను కలిగి ఉండగలం? క్రైస్తవ స్వభావ లక్షణాలు మనలో దేవుని పోలికనెలా ప్రతిఫలించగలవు?

❑ మనలో పరిశుద్ధాత్మ కార్యం లేనిదే మనం దేవుని పోలికలో ఉండగలమా?

❑ ఈ పోలిక క్రైస్తవులందరిదా, లేక కొద్దిమందిదా?

ఆయన పరిచర్య కొరకు సిద్ధపడడం

- *యోహాను 14:12-17*

❑ యేసు చేసిన కార్యాలేమిటి?

❑ మనమింకా గొప్పవైన కార్యాలెలా చేయగలం? యేసు ఈ విషయం గురించి ఏమని వివరించాడు?

- *రోమా 12:6-8*
- *1 కొరింథీ 12:4-11*

❑ ఈ వాక్యభాగాలు పరిశుద్ధాత్మ విశ్వాసులకు అనుగ్రహించే కృపావరాలను వివరిస్తున్నాయి. ఈ వరాలన్నీ ఒక్కరిలోనే ఉంటాయా? ఎందుకుండవు?

❑ వివిధ కృపావరాలు కలిగిన విశ్వాసులు ఐక్యతతో ఉన్నప్పుడు సంఘంలోను లోకంలోను దేవుని పోలికను మరింత పరిపూర్ణంగా ప్రతిఫలించగలరా?

❑ ఇతరుల మేలుకొరకు పరిశుద్ధాత్మ మీకనుగ్రహించవలసిన కృపావరమేదైనా ఉందా?


ప్రార్థన

- జవాబులు చెప్పడానికి శిష్యులందరికీ అవకాశమివ్వండి. బృందం మరీ పెద్దదైతే మూడు లేక నాలుగు చిన్నబృందాలుగా విభజించండి. బృందంలోని వారంతా తమ జవాబులు చెప్పిన తర్వాత ఒకరి కొరకు ప్రార్థించండి.

ఆయన పోలికలోనికి మార్చబడడం

- *2 కొరింథీ 3:18*
- *1 కొరింథీ 2:10-12,16*

❑ మనమెలా మార్పు పొందగలం? ఎవరి ద్వారా మార్పు పొందగలం?

❑ మనం మనఃపూర్వకంగా యేసువైపు చూసినప్పుడు మనలో ఏం జరుగుతుంది?

❑ ఆత్మ మనకేవిధంగా సహాయం చేస్తాడు? ఎందుకు?

- ❑ మనం దేవుని ఆలోచనలెలా అర్థం చేసుకోగలం?
- ❑ మనం పరిశుద్ధాత్మ ద్వారా దేవుని మనస్సును తెలుసుకున్నప్పుడు మనం దేవుని పోలికను మరింత ఎక్కువగా ఎలా పెంపొందించుకోగలం?

- కొంచెం సమయం ప్రార్థించండి. పరిశుద్ధాత్మ మనలో దేవుని పోలికను పునరుద్ధరిస్తూ మనలో పరివర్తన కలగజేసేలా ఆయనకు విధేయులమవుదాం.


ప్రార్థన

**అదనపు శక్తి**

<u>అభ్యాసం</u>

- అధ్యయన మార్గదర్శిలో 10.1 వద్ద ఉన్న చిత్రపటాన్ని బృందానికి చూపించండి.



  - ❑ ఈ పటంలో మీరేం చూశారు?
  - ❑ ఈ పటంలోని వ్యక్తి యేసు చేసిన ఏ కార్యాలను జ్ఞాపకం చేసుకుంటున్నాడు?
  - ❑ ఈ వ్యక్తి యేసు చేసిన కార్యాల కంటె గొప్పవైన కార్యాలెలా చేయగలడు? ఉదాహరణకు, యేసు శిష్యుల పాదాలు కడిగాడు. ఇతరులను సేవించడానికి ఈ వ్యక్తిని పరిశుద్ధాత్మ ఏ విధంగా సంసిద్ధుణ్ణి చేయాలి?

<u>కంఠత వచనం</u>

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనం కార్డుల సహాయంతో బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేసేలా చూడండి.

  *లూకా 24:49*

<u>ప్రధాన భావనల సమీక్ష</u>

- ఈ పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను తెలియజేసేటప్పుడు వారు ప్రధాన భావనలను గ్రహించారని తెలుసుకోడానికి ఈ దిగువ పట్టిక చూడండి.


ప్రధాన భావనల సమీక్ష

  <u>పరిశుద్ధాత్మను ఆశ్రయించడం</u>

  – శిష్యులు తమ పరిచర్యకు అవసరమైన "పైనుండి శక్తి పొందువరకు" వారు యెరూషలేములోనే వేచి ఉండడం ముఖ్యం. మనం కూడా "పైనుండి శక్తి" పొందడం చాలా ముఖ్యం.

ఆయన లక్షణాలను పెంపొందించుకొని సిద్ధపడడం – ఆత్మ ఫలం

– క్రైస్తవుని నడవడిలో వ్యక్తమయ్యే దేవుని పోలికే ఆత్మఫలం.

– పరిశుద్ధాత్మ మన హృదయాలను దైవప్రేమతో నింపి మనమితరులను యథార్థంగా ప్రేమించడానికి సహాయం చేస్తాడు.

– పరిశుద్ధాత్మ మనలో దేవుణ్ణి సంతోషపెట్టే సుగుణాలను పెంపొందిస్తాడు. ఈ సుగుణాలే ''ఆత్మ ఫలం.''

ఆయన పరిచర్య కొరకు శక్తి పొందడం – పరిశుద్ధాత్మ కార్యాలు

– పరిశుద్ధాత్మ కార్యాలు, మరియు ఆయన అనుగ్రహించే కృపావరాలు మన ద్వారా దేవుని పోలికను వ్యక్తీకరిస్తాయి.

– యేసు జీవితం మరియు పరిచర్య ఆశ్చర్యకరమైనది. పరిశుద్ధాత్మ మనల్ని శక్తిమంతుల్ని చేసినప్పుడు మనం ఇంకా అధికమైన కార్యాలు చేయగలమని యేసు చెప్పాడు.

– పరిశుద్ధాత్మ అనేక కృపావరాల ననుగ్రహిస్తాడు. కొన్ని మనలో స్వాభావికంగా ఉన్న వరాలను బలోపేతం చేస్తాయి; మరి కొన్ని పరలోకసంబంధమైన అద్భుత వరాలు. సంఘాన్ని బలోపేతం చేయడానికి పరిశుద్ధాత్మ ఈ వరాలను అనుగ్రహిస్తాడు.

ఆయన పోలికలోనికి మార్చబడడం – పరిశుద్ధాత్మ నిరంతర పరిచర్య

– సమీక్ష: మానవజాతి దేవుని పోలికలో సృష్టించబడింది. అయితే తొలి పురుషుడు స్త్రీ అవిధేయులైనందువల్ల వారిలోని దైవస్వరూపం పతనమయ్యింది.

– క్రీస్తు సిలువ, మరియు పరిశుద్ధాత్మ మన జీవితంలో చేసిన కార్యాల ద్వారా మనలో దేవుని పోలిక పునరుద్ధరించబడింది.

– పరిశుద్ధాత్మ మనకు దేవుని చిత్తాన్ని వెల్లడి చేస్తాడు. ఈ విధంగా మనం క్రీస్తు మనస్సును కలిగి ఉంటాం.

– పరిశుద్ధాత్మ మనకు దేవుని చిత్తాన్ని వెల్లడి చేస్తున్నప్పుడు ఆయన చిత్తానికి మనం విధేయత చూపుతున్నప్పుడు మనం దేవుని పోలికలోనికి మార్చబడతాం.

**సంగ్రహ ప్రకటన**

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి; లేక పాఠాన్ని మీ స్వంతమాటల్లో సంగ్రహంగా చెప్పండి.

  పరిశుద్ధాత్మ మనలో అనేక కార్యాలు చేస్తాడు. ఆయన మన జీవితంలో దేవుని స్వభావం మరియు ఆయన పోలిక వ్యక్తమయ్యేలా చేస్తాడు. ఆయన మనలో ఆత్మఫలాన్ని పెంపొందింపజేస్తాడు. శక్తిమంతమైన, మరియు కార్యశీలత గల పరిచర్య కొరకు ఆయన మనకు స్వాభావికమైన, మరియు పరలోక సంబంధమైన అద్భుత వరాలు అనుగ్రహిస్తాడు. ఆయన మనల్ని క్రీస్తు స్వరూపంలోనికి మారుస్తాడు. దేవుడు మనల్ని ఏ పనికి పిలిచాడో ఆ పని చేయడానికి కావలిసిన శక్తి కొరకు సిద్ధబాటు కొరకు పరిశుద్ధాత్మ మనలోను మన ద్వారాను పని చేయాలి.



## అనువర్తన

**మాదిరి ప్రశ్నలు . . .**
**. . . సంభావ్యమైన ప్రతిస్పందనలు**



బృందాన్వేషణ

- శిష్యులు తమంతట తాము పాఠాన్నెలా అనువర్తించుకోగలిగేలా సహాయం చేయండి.

  ❑ తదుపరి సమావేశానికి పూర్వం, మనం ఈ పాఠాన్ని వ్యక్తిగతంగా ఏ యే విధాలుగా అనువర్తించుకోగలం? దిగువ కొన్ని మాదిరి ప్రతిస్పందనలు ☑ కనిపిస్తాయి.

  ☑ పరిశుద్ధాత్మ మనలో ఆత్మఫలాన్ని ఆత్మసంబంధమైన వరాల్ని క్రీస్తు మనస్సును పెంపొందించాలని ప్రార్థన చేయండి. దినచర్య పుస్తకంలో వ్రాయండి.

  ☑ ఈ వారంలో మిమ్మల్ని బాధపెట్టిన వ్యక్తికి మీరు పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా శక్తి ద్వారా పరిచర్య చేయండి.

  ☑ అపొస్తలుల కార్యములు గ్రంథం చదివి పరిశుద్ధాత్మ తొలి క్రైస్తవుల ద్వారా జరిగించిన వివిధ కార్యాలను ఒక పట్టికలో వ్రాయండి.

**వ్యక్తిగత పర్యావలోకనం, మరియు నిర్ణయం**

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తించుకోవాలో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:
  - వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?
  - మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

**విజ్ఞాపన**

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్లు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

**వారధి ప్రశ్న**

- వారధి ప్రశ్న నడగండి. అయితే ప్రశ్నకు జవాబివ్వవద్దు, లేక చర్చించవద్దు.

  పరిశుద్ధాత్మ మనలో ఎటువంటి కార్యాలు చేస్తాడో చూశాం. ఆయన మనకు బోధిస్తాడు; మనల్ని ఆదిరిస్తాడు; మనల్ని ఒప్పింప జేస్తాడు; మనల్ని శక్తిమంతుల్ని చేస్తాడు; పరిచర్య కొరకు మనల్ని నింపుతాడు. పరిశుద్ధాత్మ మనలోను మన ద్వారాను కార్యాలు జరిగిస్తున్నప్పుడు మనకు అగోచరమైన పరలోకం గురించిన అవగాహన మనకు వాస్తవమవుతుంది. మనకు, మన దేవునికి, మరియు అదృశ్యలోకానికి మధ్యనున్న సంబంధమేమిటి?


ప్రార్థన

**ముగింపు**

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించేముందు తుది ఆదేశాలన్నిటిని చెప్పండి.

> **అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు తప్పకుండా ఉండవలసినవి:**
>
> ➢ సమావేశాల మధ్య ఉపదేశం
> ➢ సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు
>
> (శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)

# అనువర్తన ప్రణాళిక

రూపకం

# క్రొత్త కారు

చిన్నారావు: (కుర్చీ వెనక నిలబడి పెద్ద కారును తోస్తున్నట్టు కనిపిస్తాడు. మోచేతులు ముందుకు చాచి ఉంటాయి. పాదాలు పట్టుజారి ఉంటాయి. ఆగి చేతి రుమాలుతో ముఖం తుడుచుకుంటూ భారంగా శ్వాసిస్తుంటాడు. మళ్లీ కారును ముందుకు తోస్తాడు.)

బాబూరావు: (లోనికి వచ్చి కారు చుట్టూ తిరిగి చూస్తూ అభినందిస్తూ) ఏరా! చిన్నా! ఏం జరిగింది?

చిన్నారావు: ఏం లేదులే, అన్నా! (కారును ముందుకు తోస్తూ కఠినశ్రమ వలన అలసిన స్వరంతో)

బాబూరావు: కారు చాలా బాగుందిరా.

చిన్నారావు: అన్నా, థాంక్స్! (ఇంకా భారంగా కారును ముందుకు తోస్తూ)

బాబూరావు: నీదేనా?

చిన్నారావు: అవును. నాదే! (ముందుకు తోస్తూ జవాబిస్తాడు)

బాబూరావు: కారు నిజంగా చాలా బాగుందిరా.

చిన్నారావు: థాంక్స్, అన్నా! (కారును ఇంకా తోస్తూనే ఉంటాడు)

బాబూరావు: చిన్నా, కారునెందుకు తోస్తున్నావురా?

చిన్నారావు: (ఊపిరి తీసుకోడానికి కొద్దిసేపు ఆగి) గుడికి వెళ్తున్నాను. అక్కడనుండి మరో చోటుకు వెళ్లాలి. (విసుగ్గా)

బాబూరావు: ఇదేం వింతరా! కారునెందుకు నడపడం లేదు?

చిన్నారావు: హా! ఏమిటది! (ఆగి, ముఖం తుడుచుకుంటూ, అయోమయంగా చూస్తూ)

బాబూరావు: చిన్నా, కారు కొన్నప్పుడు తాళం ఇవ్వలేదా?

చిన్నారావు: అన్నా, ఇదేనా? (జేబులోంచి తాళం బయటికి తీస్తూ)

బాబూరావు: అవును! అదే! లోపల కూర్చో! నేను చూపిస్తాను! (యజమానిని కారు తలుపు వద్దకు తీసుకొనివెళ్లి తలుపు తెరుస్తూ)

చిన్నారావు: (కారులోపల కూర్చుంటాడు)

బాబూరావు: (తలుపు మూస్తూ, కిటికిలోనుండి లోపలికి చూపిస్తూ) చిన్నా, అదుగో అక్కడే! తాళంపెట్టి తిప్పు.


చిన్నారావు: (తాళంపెట్టి తిప్పుతున్నట్టు ఇంజను స్టార్టు అయినట్టు శబ్దం చేస్తూ) డుర్ర్ర్!!! థాంక్స్! అన్నా, చాలా బాగుంది. నిన్ను కూడా తీసుకెళ్లనా?

బాబూరావు: (చిర్నవ్వుతో) వద్దులే! చిన్నా! ఉంటాను మరి!

చిన్నారావు: అలానే, అన్నా! డుర్ర్ర్!!! (సంతోషంగా చేయి ఊపుతూ)

బాబూరావు: ఉంటానురా! చిన్నా! (చిర్నవ్వుతో చేయి ఊపుతూ చిన్నారావు ఉత్సాహానికి సంతోషిస్తాడు)

# గొప్పవైన పనులు



చిత్రపటం *10.1*

# దేవుడు, మరియు అదృశ్యలోకం

పాఠం 11

ఫలితాలు : ఈ పాఠంలో శిష్యులు . . .

- గత పాఠంలోని బోధనలను, మరియు అనువర్తనలను సమీక్షిస్తారు.
- అగోచరమైన ఆత్మలలోకం ఉందని, ఆ ఆత్మలలోకంలో దేవదూతలు, దయ్యాలు, మరియు సాతాను ఉన్నారని తెలుసుకుంటారు.
- సాతాను కంటే దేవుడు బలవంతుడని, అన్నిటిపైన ఆధిపత్యం ప్రభుత్వం దేవునిదేనని తెలుసుకుంటారు.
- యేసు తన మరణపునరుత్థానాలద్వారా సాతానుపై విజయం సాధించాడని తెలుసుకుంటారు.
- సాతాను మనల్ని మోసగించడంద్వారా శోధించడంద్వారా మనలో ఉన్న దైవస్వరూపాన్ని పతనం చేయాలనుకుంటున్నాడని; అయితే దేవుడు మనలో ఉన్న దైవస్వరూపాన్ని కాపాడుతూ సాతానునెదిరించడానికి మనల్ని సిద్ధపరుస్తున్నాడని తెలుసుకుంటారు.

### ప్రారంభ ప్రార్థన


ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.



## సమీక్ష

### పాఠం సమీక్ష

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

### అనువర్తన అనుభవాలు

- అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

### శిక్షకుని పరిశీలనలు

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.



# పరిచయం

**ప్రధాన అభ్యాసం**

- <u>పఠనం:</u> ‘‘అదృశ్యలోకం’’ (2 రాజులు 6:8–22)

  <u>సిద్ధబాటు:</u> ఎలీషా అనుభవం నేపథ్యంలో ఈ క్రింద వున్న భాగాన్ని శిష్యులకు చదివి వినిపించండి.

  > ఇశ్రాయేలుకది యుద్ధసమయం. ఎలీషా ప్రవక్త రాజుకు శత్రువు యుద్ధప్రణాళిక లన్నీ చెబుతున్నాడు కాబట్టి శత్రురాజు యుద్ధతంత్రాలేవీ పని చేయడం లేదు. చివరికి, శత్రురాజు ఎలీషాను పట్టుకొని వంధించి పట్టణాన్ని వశం చేసుకోవాలని రథాలను గుర్రాలను పంపించాడు.

  <u>ప్రదర్శన:</u> వాక్యభాగాన్ని అనేకులు చదివేలాగా చూడండి. కొన్ని వచనాల చొప్పున అందరూ చదవండి.

**సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు**


- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించేలా ప్రశ్నల నడగండి.
  - ❑ మరునాటి ఉదయం ఎలీషా బయటికి వచ్చినప్పుడు ఏం జరిగింది?
  - ❑ సేవకుడు ఏం చూశాడు, ఏమనుకున్నాడు? ఎలీషా ఏమని వివరించాడు?
  - ❑ తర్వాత ఎలీషా సేవకునికి ఏం కనిపించింది?
  - ❑ వాస్తవమైన, మరియు చైతన్యవంతమైన ‘‘అదృశ్యలోకం’’ ఉందని ఈ వాక్య భాగం ఆధారంగా చెప్పవచ్చా?
  - ❑ మీకెప్పుడైనా దేవదూతలు, లేక దయ్యాలు వంటి అదృశ్యలోకంతో అనుభవం ఎదురయ్యిందా? (పాఠాన్ని పరిచయం చేయడానికి శిష్యులు క్లుప్తంగా తమ అనుభవాలను చెప్పవచ్చు)
  - ❑ మనకు కనిపించకపోయినప్పటికీ మన జీవితంలో అగోచరుల పాత్ర ఉంటుం దని ఈ అనుభవగాథలనుండి చెప్పగలమా?

### వారధి

- పరిచయంనుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  దేవుడు ఆత్మ.  ఆయన ఆత్మల లోకాన్ని సృష్టించాడు. మనలో కూడా ఆత్మ ఉంది. మనకు తెలిసినా తెలియకపోయినా మనకు ఆత్మలలోకంతో నిరంతరమైన సంబంధం ఉంది. దేవుడు మనలో  ఉన్న తన స్వరూపాన్ని పునరుద్ధరించడానికి క్రీస్తు ద్వారా మార్గం సుగమం చేశాడని తెలుసుకున్నాం. అదృశ్యలోకంలోని ఆత్మలన్నిటికంటే దేవుడు అధికశక్తిసంపన్నుడు కావడం నిజంగా శుభవార్తే!

## అధ్యయనం




### అన్వేషణ ప్రశ్నలు

- ప్రశ్నలపైన క్లుప్త చర్చను నడిపించండి.
  - ❑ ''లోకములో ఉన్న'' దెవరు? (1 యోహాను 4:3 చూడండి)
  - ❑ ''మీలో ఉన్నవాడు'' ఎవరు?
  - ❑ మనమెవరిని జయించాం? ఎలా?

### ఆలంబన వచనాలు, మరియు అన్వేషణ ప్రశ్నలు

- శిష్యులు అన్వేషణ ప్రశ్నల సహాయంతో వాక్యాన్ని అన్వేషించాలని చెప్పండి. ఉత్తమ ఫలితాల కొరకు ముగ్గురు, లేక నలుగురు శిష్యులను ఒక్కొక్క బృందంగా చేయండి.

అన్నిటిపైన – దేవుడు, మరియు యేసు

- *యోహాను 4:24*
- *కొలొస్స 1:16*
- *కొలొస్స 2:15*
- *1 పేతురు 3:21,22*

❑ యోహాను నాల్గవ అధ్యాయంలో దేవుణ్ణి ఎలా వర్ణించారు? దేవుని గురించిన మీ ఆలోచనలతో దీన్నెలా పోలుస్తారు?

❑ యేసు ఏమేమి సృష్టించాడు? ఆయనెన్ని అదృశ్య శక్తులను అధిపతులను అధికారాలను సృష్టించాడు? దేవుడు దుష్టాత్మలను సృష్టించాడని మీరనుకుంటున్నారా?

❑ విద్రోహ శక్తులపై అధికారాలపై యేసు విజయాన్నెలా సాధించాడు?

❑ పునరుత్థానం తర్వాత యేసు పరలోకానికి ఆరోహణమయ్యాడు. ఆయనకిప్పుడు అధిపతులు అధికారులు దేవదూతలందరిపై ఎటువంటి అధికారం ఉంది?

పరిశుద్ధ దూతలు

- *హెబ్రీ 1:14*

❑ దేవుని పరిశుద్ధ దూతల పరిచర్యల్లో ఒకటేమిటి?

- *కీర్తన 103:20,21*

❑ దేవదూతల్ని మనం పంపిస్తామా? లేక, దేవుడు పంపిస్తాడా? దేవదూతలు ఎవరి ఆజ్ఞ పాటిస్తారు?

- *అ.కా. 5:18–20*

❑ పేతురుకేం జరిగింది? మనుషులకు పరిచర్య చేయడానికి దేవుడు తన దూతలను పంపించిన మరో సందర్భమేదైనా మీకు గుర్తుందా?

సాతాను, మరియు దయ్యాలు

- *లూకా 10:17,18*

❑ శిష్యులు ఏమన్నారు? యేసు చెప్పిన జవాబుకు అర్థమేమిటి? (యెషయా 14:12–15 చూడండి)

- *మత్తయి 25:41*

❑ అపవాది, మరియు అతని దూతల శాశ్వత భవితవ్యమేమిటి?

<u>సాతాను పన్నాగాలు – వంచన, మరియు శోధన</u>

- *2 కొరింథీ 11:3*
- *1 కొరింథీ 10:13*

❑ సాతాను ప్రజల్ని ఏ విధంగా క్రీస్తు భక్తినుండి తొలగిస్తాడు?

❑ శోధించబడడం పాపమా? దేవుడు శోధననెందుకు అనుమతిస్తాడు?

❑ సాతాను మనల్ని పాపం చేసేలా శోధించడం ద్వారా దేవునితో మనకున్న సంబంధాన్ని ఏం చేయాలనుకుంటున్నాడు? మనలో ఉన్న దైవస్వరూపాన్ని సాతాను ఏం చేయాలనుకుంటున్నాడు?

❑ దేవుని పోలిక సత్యంతోను పరిశుద్ధతతోను కూడుకొన్నది. మోసగించడానికి శోధించడానికి సాతాను పన్నే కుటిల పన్నాగాలను మీరు గమనించారా?

<u>దేవుని ఏర్పాటు – మనలో ఉన్న దైవస్వరూపాన్ని కాపాడడం</u>

- లూకా 4:1–14

❑ సాతాను ప్రయోగించిన ఏ మూడు శోధనలను యేసు ప్రతిఘటించాడు? నేడు మనకెదురయ్యే శోధనలను దృష్టిలో పెట్టుకొని పై మూడు శోధనలను వివరించండి.

❑ సాతాను శోధనలను యేసు ఏ విధంగా ప్రతిఘటించాడు? ఆ విధంగానే నేడు మనమేవిధంగా శోధనలను ప్రతిఘటించగలం?

- *యాకోబు 4:7*
- *1 పేతురు 5:8–9*

❑ అపవాదిని ప్రతిఘటించడానికి మనమేం చేయాలి? మనం దేవునికి లోబడినప్పుడు ఏం జరుగుతుంది?


❑ పేతురు సాతానునేమని వర్ణించాడు? సాతానును ప్రతిఘటించడంతోబాటు ఇంకా మనమేం చేయవలసి ఉంది?

❑ దేవుని సహాయం లేకుండా, మనం అపవాది కంటె బలవంతులం కాగలమా?

- ఎఫెసీ *6:11–17*

❑ అధ్యయన మార్గదర్శిలో చిత్రపటం 11:1 చూడండి.

❑ సాతాను మనలోని దైవస్వరూపాన్ని పతనం చేసేటప్పుడు దేవుడు మనల్ని కాపాడడానికి దైవస్వరూపాన్ని సంరక్షించడానికి ఏం చేశాడు?



- ❑ ''నీతియను మైమరువు'' అంటే ఏమిటి? ఇది మనల్నేవిధంగా కాపాడుతుంది? మన విరోధులెవరు?
- ❑ ''సత్యమను దట్టి'' అంటే ఏమిటి? ఇది మనం మన విరోధుల నెదుర్కోడానికి ఏ విధంగా సహాయపడుతుంది? విశ్వాస కవచమంటే ఏమిటి? ఇది దుష్టుని అగ్నిబాణాల నేవిధంగా ఆర్పుతుంది? ఆత్మఖడ్గాన్ని నీవు ఏ విధంగా ఉపయోగిస్తావు?
- ❑ ఇంకా ఏ యుద్ధోపకరణాలను ప్రస్తావించారు? వాటిని మనమెలా ధరించాలి?
- ❑ యుద్ధోపకరణాలను చూడండి. మనలోని దైవస్వరూపాన్ని వంచననుండి శోధన నుండి కాపాడడానికి దేవుడు మార్గాన్ని ఏర్పాటు చేశాడా?

<u>విగ్రహారాధన</u>*

- *ప్రకటన 9:20*
- *ద్వితీ 32:16,17,21*

- ❑ దేవుడు తన ప్రతిమను గాని, లేక మరేదైనా విగ్రహాన్ని గానీ ఆరాధించాలని కోరుకుంటున్నాడా?
- ❑ విగ్రహం వెనక ఉన్న శక్తి ఏమిటి?
- ❑ విగ్రహారాధన విషయంలో పశ్చాత్తాపం పొందనివారికి ఏం జరుగుతుంది?

**అదనపు శక్తి**


పాట

- కీర్తన: ''మా కర్త గట్టి దుర్గము''

<u>సిద్ధబాటు:</u> గాయకులను వాద్యకారులను సిద్ధం చేయండి. ఈ కీర్తన పాఠం చివర్లో ఉంది. బృందంలోనివారి కొరకు పాటను నకళ్లు తీయండి. సమావేశానికి ముందు పాట క్రింద ఇవ్వబడిన నిర్వచనాలను సమీక్షించండి. (సుమారు అయిదు వందల సంవత్సరాల పూర్వం జర్మనీ దేశస్థుడైన మార్టిన్ లూథర్ ఈ కీర్తన రచించాడు. అనువాదంలోని కొన్ని పదాలు ప్రాచీన తెలుగు పదాలు.)

<u>ప్రదర్శన:</u>

- బృందసభ్యులు పాఠం చివర్లో ఉన్న కీర్తన చూడాలి. లేక, కీర్తన ప్రతుల్ని పంచిపెట్టండి.

---

**గమనిక:* మీ సమాజంలో విగ్రహారాధన ఉన్నట్లయితే, లేక మానవనిర్మిత ప్రతిమలను ఆరాధించడం (విగ్రహారాధన) దయ్యాలను ఆరాధించడమని బృందం తెలుసుకోవాలనుకుంటున్నప్పుడు ఈ ఐచ్ఛిక విభాగాన్ని బోధించండి.*

- పదాలను నిర్వచించండి. కీర్తన పాడుతున్నప్పుడు శిష్యులు పదాలను శ్రద్ధగా చూడాలి.
- రాగం తెలిసినట్లయితే బృందసభ్యులందరూ కలిసి పాడండి. రాగం తెలియకపోతే, అందరూ కలిసి కీర్తనను బిగ్గరగా చదవండి.

<u>సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు</u>

- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించేలా ప్రశ్నల నడగండి.
  - ❑ మీరు పాట పాడుతున్నప్పుడు, లేక పాట చదువుతున్నప్పుడు ఏమి తలంచారు?
  - ❑ కీర్తనలో మీరు ఏ పాఠాన్ని నేర్చుకున్నారు?
  - ❑ సుమారు అయిదువందల సంవత్సరాల క్రితం వ్రాయబడిన ఈ కీర్తన కాలంనుండి సాతానుతో చేసే పోరాటంలో ఏమైనా మార్పు వచ్చిందా?

<u>కంఠత వచనం</u>

- అధ్యయన మార్గదర్శిలో ఉన్న కంఠత వచనం కార్డుల సహాయంతో బృందమంతా ప్రధాన వచనాన్ని కంఠస్థం చేసేలా చూడండి.

  *1 యోహాను 4:4*

<u>ప్రధాన భావనల సమీక్ష</u>



ప్రధాన భావనల సమీక్ష

- ఈ పాఠంలోని ప్రధాన భావనలను గుర్తించమని శిష్యుల నడగండి. వారు తమ ప్రతిస్పందనలను తెలియజేసేటప్పుడు  వారు ప్రధాన భావనలను గ్రహించారని తెలుసుకోడానికి ఈ దిగువ పట్టిక చూడండి.

  <u>దేవుడు గొప్పవాడు</u>

  – మనలో ఉన్న దేవుడు లోకంలో ఉన్న సాతాను కంటె గొప్పవాడు.

  – దేవునికి సాతానుపై అధికారముంది. దేవుడు అనుమతించిన అధికారమే సాతానుకు లభిస్తుంది.

  – మనం బలలవంతులమని కాదు గాని మనలో ఉన్న దేవుని ద్వారా మనం దుష్టుడిని జయించగలం.

- సాతాను గురించి, దయ్యాల గురించి, మరియు దేవదూతల గురించి మనకు సరైన అవగాహన ఉండాలి.
- దృశ్యాదృశ్యమైన సర్వస్వాన్ని దేవుడు సృష్టించాడు. ఆయన సకల శక్తులను అధికారాలను దేవదూతలను సృష్టించాడు. సృష్టించబడినప్పుడు సర్వస్వం పరిశుద్ధమైనవే. అయితే, సాతాను అతని దూతలు దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.
- దేవుడు సర్వశక్తిమంతుడు. సాతానుకు అంత శక్తి లేదు. దేవుడు అనుమతించిన శక్తే సాతానుకుంది.
- యేసు తన సిలువమరణం ద్వారా మృతినుండి పునరుత్థానుడవడం ద్వారా పరలోకానికి ఆరోహణుడవడం ద్వారా సాతానును పాపాన్ని మర ణాన్ని జయించాడు. కాబట్టి ఆయనకు సమస్తంపైనా సర్వాధికారముంది.

<u>పరిశుద్ధ దూతలు</u>

- విశ్వాసులను సేవించడం దేవదూతల పరిచర్యలో ఒకటి. దేవుడు తన ఆజ్ఞల్ని పాటించడానికి దేవదూతల్ని పంపిస్తాడు. మనం దేవదూతలను ఆజ్ఞాపించడంగాని ప్రార్థించడంగాని ఆరాధించడంగాని చేయకూడదు.
- మనకు సహాయం చేయడానికి సందేశాల నందించడానికి దేవుడు తన దూతలను పంపించిన పలు సందర్భాలు బైబిల్లో కనిపిస్తాయి.
- ఉదాహరణలు: మరియ (లూకా 1:10); గొర్రెల కాపరులు (లూకా 2:13); యోసేపు (మత్తయి 1:24); అపొస్తలులు (అ.కా.5:18–20); ఫిలిప్పు (అ.కా. 8:26); కొర్నేలీ (అ.కా.10:22); యేసు (లూకా 22:43); పౌలు (అ.కా. 27:23); మరియు యోహాను (ప్రకటన 1:1).

<u>సాతాను, మరియు దయ్యాలు</u>

- సాతానుపైనా దయ్యాలపైనా యేసుకు అధికారముంది.
- సాతాను, మరియు అతని దూతలైన దయ్యాలు అగ్నిగుండంలో శాశ్వతశిక్ష ననుభవిస్తారు.
- సాతాను, మరియు అతని దూతలైన దయ్యాలు దేవునికి విరోధులు; మనకు కూడా.

<u>సాతాను కుటిల పన్నాగాలు – వంచన, మరియు శోధన</u>

- సాతాను దేవునికి విరోధి. మనలో ఉన్న దైవస్వరూపానికి మూలం సత్యం, మరియు పరిశుద్ధత. సాతాను మనలో ఉన్న దైవస్వరూపానికి హాని కలిగించడానికి వీటికి వ్యతిరేకమైన వంచన మరియు శోధనలను ఉపయోగిస్తాడు.
- సాతాను కుటిల పన్నాగాల ద్వారా మనల్ని క్రీస్తు భక్తినుండి తొలగిస్తాడు. విశ్వాసులు అబద్ధబోధ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.
- విశ్వాసులను సాతాను అన్నివిధాలా శోధిస్తుంటాడు. అయితే దేవుడు మనం శోధన నెదుర్కొనే మార్గాన్ని సుగమం చేశాడు. మనం భరించలేనంత కంటె ఎక్కువగా సాతాను మనల్ని శోధించడానికి దేవుడు అనుమతించడు.
- మనం దుష్టశక్తులను ఎదురొడ్డి పోరాడడానికి దేవుడు మనకు సర్వాంగ కవచాన్నిచ్చాడు. ఆయన మనల్ని సత్యంతో నీతితో విశ్వాసంతో సమాధానంతో ఆత్మఖడ్గంతో సంసిద్ధుల్ని చేశాడు. దేవుడు మనకొరకు ఈ సర్వాంగకవచాన్ని సిద్ధం చేశాడు. అయితే, దీన్ని ధరించడం మన బాధ్యత.

<u>దేవుని కాపుదల – మనలో ఉన్న తన పోలికను కాపాడడం</u>

- సాతాను మనలో ఉన్న దైవస్వరూపానికి హాని చేస్తాడు. అయితే సాతాను కుటిల పన్నాగాలనుండి దేవుడు మనల్ని కాపాడతాడు. సాతానునెలా ఎదురొడ్డి నిలబడాలో దేవుడు స్పష్టంగా చెబ్తాడు.
- యేసుకూడా శోధించబడ్డాడు. ఇది మనకు అనేకవిషయాలను బోధిస్తుంది: (1) శోధించబడడం పాపం కాదు. శోధన మనల్ని పరీక్షిస్తుంది. (2) దేవుడు అనుమతించకుండా సాతాను మనల్ని ఏం చెయ్యలేడు. దేవుని అనుమతి తోనే సాతాను యేసును శోధించాడు; మనల్ని కూడా దేవుని అనుమతి తోనే శోధిస్తాడు. (3) వాక్యాన్ని ఎత్తి చూపి యేసు సాతానును ప్రతిఘటించాడు. మనం శోధించబడినప్పుడు మనం సత్యమేదో అసత్యమేదో తెలుసుకోగలగాలి. కేవలం వాక్యం ద్వారానే ఇలా తెలుసుకోడం సాధ్యం.
- మనం సాతానును ప్రతిఘటించినప్పుడు పారిపోతాడు. అయితే మనకు ఆత్మనిగ్రహం మరియు అప్రమత్తత ఉండాలి. సాతాను మనల్ని నిరంతం శోధిస్తుంటాడు. మనం సాతాను పన్నాగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

– సాతానును ప్రతిఘటించడానికి మన స్వంత శక్తి సరిపోదు. మనం దేవునికి విధేయత చూపినప్పుడు విశ్వాసంలో స్థిరంగా నిలబడినప్పుడు దేవుని వాక్యాన్ని ధ్యానించి విశ్వసించినప్పుడు సాతానును ప్రతిఘటించడానికి మనకు శక్తి వస్తుంది.

విగ్రహారాధన

– మనం దేవుని ప్రతిరూపాన్ని, లేక ఇంకేదైనా ప్రతిరూపాన్ని ఆరాధించాలని దేవుడు కోరుకోడంలేదు.

– విగ్రహం వెనక ఉన్న శక్తి దయ్యానిది. మనం విగ్రహాన్ని ఆరాధిస్తున్నట్లయితే వాస్తవానికి దయ్యాన్ని ఆరాధిస్తున్నట్లని అర్థం. విగ్రహాలు దుష్టసంబంధమైనవే కాక అవివేకమైనవి నిష్ప్రయోజనమైనవి మరియు వట్టివి. (పాఠం – 1 చూడండి).

**సంగ్రహ ప్రకటన**

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి; లేక పాఠాన్ని మీ స్వంతమాటల్లో సంగ్రహంగా చెప్పండి.

దేవుడు ఆత్మ. మనం దృష్టిస్తున్న సకల చరాచర ప్రపంచాన్ని మనకు అగోచరంగా ఉన్న ఆత్మలలోకాన్ని దేవుడు సృష్టించాడు. దేవుడు దూతలను సృష్టించినప్పుడు వారు పరిశుద్ధ జీవులు. అయితే కొందరు దూతలు తమ స్వబుద్ధితో తిరుగుబాటు చేసి పాపం చేశారు. పతనమైన ఈ దూతలనే నేడు మనం దయ్యాలని పిలుస్తున్నాం. వీరి నాయకుడే సాతాను.

దేవుడొక్కడే సర్వశక్తిమంతుడు, మరియు సర్వాధికారి. యేసు తన మరణ పునరుత్థానాల ద్వారా సాతాను అధికారాన్ని దయ్యాల అధికారాన్ని నాశనం చేశాడు. ఆత్మలలోకంపై యేసు సర్వాధికారి. అందరికంటె అన్నిటి కంటె ఆయన బలవంతుడు, గొప్పవాడు.

మనల్ని సేవించడానికి దేవుడు దూతల్ని పంపిస్తాడు. అయితే దూతలు మన సేవకులు కాదు. దేవుడే తన చిత్తానుసారం దూతలను పంపిస్తాడు. మనం దూతల్ని ఆరాధించడం గానీ ప్రార్థించడంగానీ చేయకూడదు.

సాతాను, మరియు అతని దూతలు మనకు శత్రువులు. లోకంలో మంచిని మనలో ఉన్న దైవస్వరూపాన్ని మనకు దేవునికి మధ్య ఉన్న సంబంధాలను సహా నాశనం చేయడం సాతాను లక్ష్యం. మనలో ఉన్న దైవస్వభావాన్ని దైవస్వరూపాన్ని ఎదిరించడానికి సాతాను వంచన మరియు శోధన వంటి అన్ని కుటిల పన్నాగాలను ప్రయోగిస్తుంటాడు.

సాతాను కుతంత్రాలకు వ్యతిరేకంగా మనల్ని కాపాడి రక్షించడానికి దేవుడు ఒక మార్గాన్ని సిద్ధం చేశాడు. వంచన మరియు శోధనలను ఎదుర్కొనడానికి మనం దేవుడిచ్చే సర్వాంగ కవచాన్ని ధరించాలి. మనం దేవునికి లోబడి విశ్వాసంలో స్థిరంగా నిలబడి మన హృదయంలో వాక్యాన్ని ధ్యానించినప్పుడు మనం సాతాను శోధనలను జయించగలం.



## అనువర్తన

**మాదిరి ప్రశ్నలు . . .**

**. . . సంభావ్య స్పందనలు**

- శిష్యులు తమంతట తాము పాఠాన్నెలా అనువర్తించుకోగలిగేలా సహాయం చేయండి.



బృందాన్వేషణ

❑ సాతాను పన్నాగాల విషయంలో మనం అజ్ఞానంతో ఉండకూడదు. సాతాను మనల్ని మన చుట్టూ ఉన్నవారిని మనలోని దైవస్వరూపాన్ని నాశనం చేయడానికి పని చేస్తున్నాడు. రానున్న రోజుల్లో సాతాను నెదిరించడానికి మనం ఎటువంటి క్రియల నాచరించాలి? దిగువ కొన్ని మాదిరి ప్రతిస్పందనలు ☑ కనిపిస్తాయి.

☑ మనం వంచనకు శోధనకు గురైనప్పుడు మనలో ఉన్నవాడు లోకంలో ఉన్నవానికంటె గొప్పవాడని గుర్తుంచుకొని దేవునికి లోబడడం ద్వారా.

☑ సాతానుకు అపవిత్రాత్మలకు భయపడినప్పుడు యేసు బలవంతుడని నమ్మకం కుదరనప్పుడు 1 యోహాను 4:4 వచనాన్ని ధ్యానించండి. సమాధానం కొరకు దేవుణ్ణి వేడుకోండి. మనతోబాటు ప్రార్థించాలని ఇతరుల నడగండి.

☑ మీకు తెలిసినవారిలో సాతాను వంచనకు శోధనకు గురైనవారి కొరకు చిత్తశుద్ధితో ప్రార్థించండి. దేవునికి లోబడమని శత్రువు నెదిరించమని వీలైతే వారికి చెప్పండి.

☑ మీకు తెలిసినవారిలో సాతానుకు భయపడేవారికొరకు ప్రార్థించండి. యేసు సర్వాధికారి అని మీ అనుభవాన్ని వారితో పంచుకోండి.

☑ అధ్యయన మార్గదర్శి చివర్లో ఉన్న అదనపు వచనాలను చదవండి. వాక్యాన్ని మననం చేసుకోడానికి ప్రార్థించడానికి అనువర్తించుకోడానికి ప్రయత్నం చేయండి.

**వ్యక్తిగత పర్యావలోకనం, మరియు నిర్ణయం**

- శిష్యులు భావికాలంలో పాఠాన్ని తమకు వ్యక్తిగతంగా ఎలా అనువర్తిస్తారో పర్యావలోకనం చేసుకొనేలా వారిని ప్రోత్సహించండి.
- తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు శిష్యులు ఉదాహరణ కొరకు ఏదైనా ఒక అంశాన్ని అనువర్తన చేసి చూపించాలని చెప్పండి. అనువర్తన ప్రణాళికలో ఈ క్రింది అంశాలను వ్రాయాలి:
  - వారేమి చేయాలనుకుంటున్నారు? ఎప్పుడు చేయాలనుకుంటున్నారు?
  - మీరు ఎవరికి పరిచర్య చేయాలనుకుంటున్నారు? (పొరుగువారు, స్నేహితులు)

**విజ్ఞాపన**

- శిష్యులను బృందాలుగా విభజించండి. ప్రతి బృందంలోను ఇద్దరు లేక ముగ్గురు శిష్యులు ఉండేటట్లు చూడండి. శిష్యులు ఒకరి కొరకు ఒకరు, మరీ ముఖ్యంగా అనువర్తన ప్రణాళికల గురించి ప్రార్థన చేయాలి.

**తదుపరి సమావేశం కొరకు సిద్ధబాటు**

- <u>అభ్యాసం:</u> మననం చేసుకోడం

  <u>ప్రదర్శన:</u> ఈ సమయంలో శిష్యులకు అధ్యయన మార్గదర్శిలోని పాఠం-12 చూపించండి (లేక, అధ్యయన మార్గదర్శిలోని పాఠం-12 నకళ్లు పంచిపెట్టండి). శిష్యులకు ఈ క్రింద ఉన్న అభ్యాసాన్నివ్వండి.

  పాఠం-12 **బేసిక్స్** పాఠాలను మననం చేసుకొనే అధ్యాయం. ప్రతి పాఠం తర్వాత పాఠాన్ని మననం చేసుకొని మీ తలంపులను వ్రాసి తదుపరి సమావేశానికి రావడానికి సుమారు ఒక గంట సమయం తీసుకోండి.


ప్రార్థన

**ముగింపు**

- ప్రార్థనతో సమావేశాన్ని ముగించేముందు తుది ఆదేశాలన్నిటిని చెప్పండి.

అనుసరణ: తదుపరి సమావేశం ప్రారంభమయ్యేలోపు తప్పకుండా ఉండవలసినవి:

- సమావేశాల మధ్య ఉపదేశం
- సమావేశాల మధ్య అనువర్తన అనుభవాలు

(శిష్యులు తమ అనువర్తన అనుభవాల గురించి తదుపరి సమావేశంలో వివరించడానికి సిద్ధపడి ఉండాలి.)

## అనువర్తన ప్రణాళిక



పాట

# మా కర్త గట్టి దుర్గము

మార్టిన్ లూథర్ (1529)


మా కర్త గట్టి దుర్గము – నే నమ్ము ఆయుధంబు
సంప్రాప్తమైన కష్టముల – నన్నిటిని నణంచు
ఆ పాత శత్రు – వెంతో క్రూరుడు
తదాయుధము – లుపాయ శక్తులు
అతండ సమానుండు.

మేమో నశించిపోదుము – మా శక్తి నిష్ఫలంబు
మాకై ప్రభుని శూరుడు – యుద్ధంబు చేసి పెట్టు
ఆతండెవ్వడు? – యేసు క్రీస్తను
మా రక్షకుండు – మరొక్క డెవ్వడు!
ఆతండె గెల్పు పొందు.

ప్రపంచమంతటన్ గ్రమ్ము – పిశాచులేమి చేయు!
మమ్మెల్ల మ్రింగ నున్నను – మాకేల భీతివేయు?
ఈ లోకాధిపు – డుగ్రుడైనను
దానేమి చేయు? – తీర్పొందె నతడు
నశించు మాటతోనె.

వాక్యంబు నిత్యమే గదా – విరోధి వంచలేడు.
దైవాత్మ తోడుగుండగా – నిన్న నేడు రేపు
మా కుటుంబము – మా కీర్తి యాస్తి
ప్రాణంబు పోయినన్ – నష్టంబు వానిదె
రాజ్యంబు మాది యౌను.

# మనలో ఉన్న దైవస్వరూపాన్ని కాపాడుకోడం



చిత్రపటం 11:1

# నాలో ఉన్న దైవస్వరూపం

పాఠం 12

ఫలితాలు: ఈ పాఠంలో శిష్యులు . . .

- గత పాఠంలోని బోధనలను, మరియు అనువర్తనలను సమీక్షిస్తారు.
- **బేసిక్స్ – 2** ప్రధానాంశాలను సమీక్షిస్తారు.
- **బేసిక్స్** నియమాలను తమ జీవితానికెలా అనువర్తించుకోవాలో అంచనా వేసుకుంటారు.
- దేవుని స్వరూపాన్ని పెంపొందించుకొని ఇతరులకెలా ఆశీర్వాదంగా ఉండడాన్ని సవాలుగా తీసుకుంటారు.

ప్రారంభ ప్రార్థన


ప్రార్థన

- ఒకరు, లేక ఇద్దరు శిష్యుల ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభించండి.



## సమీక్ష

పాఠం సమీక్ష

- గత పాఠంలోని ప్రధానాంశాలను సమీక్షించండి.

అనువర్తన అనుభవాలు

- అనువర్తన అనుభవాలను చెప్పమని ఒకరు, లేక ఇద్దరు శిష్యుల నడగండి.

శిక్షకుని పరిశీలనలు

- అనువర్తనల విషయంలో మీ పరిశీలనలను అవగాహనను ఇతరులతో పంచుకోండి.
- ఈ పాఠం **బేసిక్స్–2** ప్రధాన నియమాల సమీక్ష అని వివరించండి. పన్నెండవ పాఠాన్ని పదకొండవ పాఠంలో నిర్వచనపూర్వకంగా తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో బృంద సభ్యులు దీన్ని మననం చేసుకోవాలి.



## పరిచయం



**ప్రధాన అభ్యాసం**

- అధ్యయన మార్గదర్శిలో 12.1 చిత్రపటాన్ని బృందానికి చూపించండి.

**సూచనాత్మక అన్వేషణ ప్రశ్నలు**

- శిష్యులు అభ్యాసాన్ని అన్వేషించేలా ప్రశ్నల నడగండి.
  - ❑ ఈ వర్ణనను మీరు పాఠం-2లో చూశారు. దేవుని సృష్టిలోని ఏ భాగానికి ఇది ప్రాతినిధ్యం వహిస్తోంది?
  - ❑ దేవుడు పురుషుణ్ణి స్త్రీని సృష్టించినప్పుడు ఏ నమూనా నుపయోగించాడు?
  - ❑ మనలో ఉన్న దైవస్వరూపాన్ని పెంపొందించుకోడానికి మనమేం చేయాలి?

**వారధి**

- పరిచయంనుండి అధ్యయనానికి నడిపిస్తూ ప్రకటన చేయండి.

  **బేసిక్స్-2** లో మనం దేవుని గురించి తెలుసుకున్నాం. ఆదిలో మానవుడు దేవుని పోలికలో ఆయన స్వరూపంలో సృష్టించబడ్డాడని తెలుసుకున్నాం. మనలో ఉన్న దైవ స్వరూపానికి పాపం వలన హాని కలిగిందని, దేవుడు కోరుకున్నట్టుగా జీవించడానికి మళ్లీ మనం ఆయన పోలికలోనికి స్వరూపంలోనికి మారాలని చూశాం. ఇంతవరకు మనం అధ్యయనం చేసిన పాఠాల సమీక్ష ఇది. ఇంత వరకు మనల్ని ప్రభావితం చేసిన అంశాల సమీక్ష ఇది.

## అధ్యయనం



బృందాన్వేషణ

- నలుగురు నుండి ఆరుగురు సభ్యులుండేలాగా వారు తమ తలంపులను ఇతరులతో పంచుకొనేలాగా శిష్యులను చిన్న బృందాలుగా విభజించండి.

**1. దేవుని స్వరూపం**

ఆది 1:27

*దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను.*

- దేవుడు మనల్ని తన స్వరూపంలో సృష్టించాడు. దేవుని స్వరూపానికి ప్రతినిధిగా మానవజాతికున్న విశిష్టత ఎటువంటిదో మీరిప్పుడు తెలుసుకున్నారు. మీ గురించి ఇతరుల గురించి మీలో ఉన్న అభిప్రాయాల నిప్పుడు మార్చుకున్నారా?

తలంపులు

## 2. ఆదిలో దేవుడు

ఆది 1:1

*ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.*

- దేవుడు సర్వోన్నత సృష్టికర్త. దేవుడు అద్భుతంగా మనలో చిత్రకళ కవిత్వం సంగీతం వ్యాపారంలో నూతన మెళకువలు పరిచర్య మన వ్యక్తిగత జీవితం వంటి సృజననుంచాడు. ఈ మధ్య కాలంలో మీరేమైనా సృజనాత్మక క్రియలు చేశారా? మీలో ఉన్న సృజన దేవుని స్వరూపాన్ని ప్రతిఫలిస్తోందంటారా?

తలంపులు

## 3. ఆయన మహోన్నత పరిపాలకుడు

మత్తయి 28:18


*అయితే యేసు వారి యొద్దకు వచ్చి –పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది.*

- పరలోకంలోను భూమ్మీద సర్వాధికారం యేసుదే. ప్రతి మోకాలు ఆయన యెదుట వంగుతుంది. యేసు సర్వాధికారి అయినప్పటికీ ఆయన మనలో స్వేచ్ఛను కోరుకొనే మనస్సునుంచాడు. స్వేచ్ఛానుగతమైన మనస్సుతో మనుషులు యేసుకు విధేయత చూపవచ్చు, లేక ఆయన పట్ల అవిధేయత చూపవచ్చు. మీరు **బేసిక్స్–2** పాఠ్యాంశాలను మీకు అనువర్తించుకుంటున్నప్పుడు యేసు ఆధిపత్యానికి అధికారానికి మీ జీవితంలోని ఏ రంగాన్నైనా అప్పగించాలనుకున్నారా? అప్పుడేం జరిగింది?


తలంపులు

## 4. తండ్రి హృదయం

రోమా 8:14-16



*ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ **ఆత్మ** కలిగినవారమై మనము–అబ్బా తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము. మనము దేవుని పిల్లలమని **ఆత్మ** తానే మన **ఆత్మ**తో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు.*



- దేవుడు తన పిల్లలమైన మన పట్ల శ్రద్ధ చూపిస్తున్నాడు. ఆయన పోలిక కలిగిన వారంగా మనం ఇతరులపట్ల శ్రద్ధ చూపించాలి. గత కొన్ని వారాల్లో మీరు ఇత రులపట్ల ఏ విధంగా దేవుని ప్రేమను చూపించారు? రాబోయే వారాల్లో మీరేవి ధంగా దేవుని ప్రేమను చూపించగలరు?

తలంపులు

## 5. దేవుడు క్షమామూర్తి

ఎఫెసీ 4:32

*ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణాహృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి.*

- యేసు క్రీస్తు ద్వారా దేవుడు మనకు పాపక్షమాపణ లభించడం ఒక గొప్ప భాగ్యం. మన పట్ల ఇతరులు ఎంత ఘోరంగా ప్రవర్తించినప్పటికీ మనం వారిని క్షమించవలసి ఉన్నాం. మీ పట్ల తప్పుగా ప్రవర్తించినవారిని క్షమించడంలో మీరే విధంగా ఎదిగారో ఆలోచన చేయండి.

తలంపులు

## 6. దేవుడు దీర్ఘశాంతుడు

2 పేతురు 3:9

*యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు.*

- దేవుని దీర్ఘశాంతం వలన మనం రక్షించబడ్డాం. దీర్ఘశాంతపు ఫలం చాలా మధు రంగా ఉంటుంది. ఈ మధ్యకాలంలో మీరు దీర్ఘశాంతం పెంపొందించుకొనేలా చేసిన రెండు లేక మూడు ముఖ్య సందర్భాలను పేర్కొనండి. దేవుడు కోరు కున్న విధంగా మీరు దీర్ఘశాంతం చూపని సందర్భాలున్నాయేమో ఆలోచన చేయండి.

తలంపులు ________________________________________

_______________________________________________

## 7. దేవుడు పరిశుద్ధుడు

1 పేతురు 1:14–16

*నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయ బడియున్నది .... పరిశుద్ధులైయుండుడి.*

- దేవుడు మనల్ని పరిశుద్ధపరిచాడు. మనం పరిశుద్ధత విషయంలో ఇంకా ఎదు గు తూనే ఉన్నాం కూడా. ఇది జీవితకాలపు ప్రక్రియ. మనం దేవుణ్ణి మహిమ పర్చనివాటికి దూరమై, ఆయణ్ణి ఘనపర్చేవాటికి దగ్గర కావాలి. మీ జీవితంలో మీరింకా పరిశుద్ధతలో వృద్ధిచెందవలసిన రంగాలను పేర్కొనండి. ఏ యే విషయాలు మీరు పరిశుద్ధతలో పెంపొందడానికి సహాయం చేస్తున్నాయి?

తలంపులు ________________________________________

_______________________________________________

## 8. ఏకత్వం, మరియు త్రిత్వం

2 కొరింథీ 13:14

*ప్రభువైన యేసు క్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండును గాక.*

- దేవుడు, ప్రభువైన క్రీస్తు, మరియు పరిశుద్ధాత్మ పరిపూర్ణమైన సహవాసాన్ని ఐక్యతను కలిగివున్నారు. మీరు **బేసిక్స్–2** గురించి అధ్యయనం చేస్తుండగా, మీలో మెరుగైన దేదైనా ఒక సంబంధం గురించి పేర్కొనండి, లేదా, ఐకమత్యం కొరకు మీరు చేసిన ఏదైనా ప్రయత్నాన్ని పేర్కొనండి.

తలంపులు ______________________


______________________

## 9. ఆత్మతో నింపబడడం

యోహాను 14:16,17

*నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకను గ్రహించును.*

- మనం ఒంటరివారం కాదు. మనం అడిగినట్లయితే, దేవుడు మనల్ని పరిశుద్ధాత్మతో నింపుతానని వాగ్దానం చేశాడు. పరిశుద్ధాత్మ మనకు ఆదణకర్తగా సత్యస్వరూపియైన ఆత్మగా వున్నాడు. పరిశుద్ధాత్మ మనల్ని పాపాలు ఒప్పుకునేవారిగా చేస్తాడు. పరిశుద్ధాత్మ కార్యం మనలో జరుగుతుండగా మనం మన పాపాలు ఒప్పుకొని శుద్ధులం కావాలి. మీరు పరిశుద్ధాత్మతో నింపబడాలని దేవుడిని ప్రార్థించారా? మీకిష్టమైనట్లయితే, మీరు ఎల్లప్పుడూ పరిశుద్ధాత్మతో నింపబడాలని సత్యం నిమిత్తం బలమైన సాక్షిగా వుండాలని బృందాన్ని ప్రార్థించమని అడగండి.



తలంపులు ______________________

______________________

## 10. పరిశుద్ధాత్మ పరిచర్య

లూకా 24:49

*ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదికి పంపుచున్నాను; మీరు పైనుండి శక్తిపొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను.*

- మన క్రైస్తవ జీవితంలో మనం పరిశుద్ధాత్మపై ఆధారపడి బలపడాలి. మనం ఇతరులకు ఆశీర్వాదకారణంగా వుండాలి. మనం ఇతరులకు దేవుని ప్రతిబింబాన్ని పరిశుద్ధాత్మ ఫలాన్ని చూపుతున్నాం. యేసు చేసిన ఘనమైన కార్యాలన్ని పరిశుద్ధాత్మ శక్తి ద్వారానే జరిగాయి. మనం కూడా ఇటువంటి కార్యాలు చేయగలమని యేసు చెప్పాడు. పరిశుద్ధాత్మ మనల్ని దేవుని పోలికలోనికి మరుస్తాడని దేవుని వాక్యం నిశ్చయత కలిగిస్తోంది. మీరు పరిశుద్ధాత్మతో నడుస్తూ మీరు ఎలా నేర్చుకున్నారు?

తలంపులు

## 11. దేవుడు, మరియు అదృశ్యలోకం

1 యోహాను 4:4

*చిన్నపిల్లలారా, మీరు దేవుని సంబంధులు;*
*మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు గనుక*
*మీరు వారిని జయించియున్నారు.*

- దేవుడు ఆత్మ. ఆత్మలలోకంపై, సాతానుతో సహా, అందరిపైనా దేవునికి సర్వాధికారం వుంది. దేవుని కార్యాలను పాడుచేయాలని సాతాను ప్రయత్నిస్తుంటాడు. మనలోవున్న దైవ స్వరూపాన్ని కూడా పాడుచేయాలని సాతాను ప్రయత్నిస్తుంటాడు. మనం మనలో దేవుని శక్తిని నింపుకోవడం ద్వారా దుష్టుణ్ణి ఎదిరించి నిలబడగలం. ఈ మధ్య కాలంలో మీరు ఎదిరించిన శోధన ఏదైనా వుంటే క్లుప్తంగా పేర్కొనండి.

తలంపులు

## 12. నాలో ఉన్న దైవస్వరూపం

- **బేసిక్స్–2**లో మీకు ఉపయోగకరంగా ఉన్న రెండు లేక మూడు విషయాలేవి? మీ అనుదినజీవితంలో మీకు తోడుగా ఉన్న దేవుని గురించి మీరేం తెలుసు కున్నారు? మీరు దేవుని స్వరూపంలో పెంపొందడానికి మీకు సహాయపడిన దేమి? మీరు దేవుని స్వరూపంలో ఉండడానికే సృష్టించబడ్డారు.

తలంపులు

- పాఠానికి పాఠానికి మధ్య ఏ అనువర్తన మిమ్మల్ని ఎక్కువగా ప్రభావితం చేసింది? మీరు సేవిస్తున్నవారిని ఎక్కువగా ప్రభావితం చేసిన అనువర్తన ఏది?

తలంపులు

### సంగ్రహ ప్రకటన

- సంగ్రహ ప్రకటనను బిగ్గరగా చదవండి. లేదా, మీ స్వంతమాటల్లో పాఠాన్ని సంగ్రహపర్చండి.

  మనం దేవుని పోలికలో చేయబడ్డాం. మనం దేవుని గురించి మరెక్కువగా తెలుసుకుంటున్నపుడు మన స్వభావం గురించి కూడా ఎక్కువగా తెలుసుకోగలం. మనం మనలో పరిశుద్ధాత్మ కార్యాన్ని జరగనిచ్చినప్పుడు, దిన దినం మనం మరెక్కువగా దేవుని పోలికలోనికి మారగలం



# అనువర్తన

**వ్యక్తిగత పర్యావలోకనం మరియు తీర్మానం**

- శిష్యులు ప్రార్థనా పూర్వకంగా దేవుని సహాయంతో తమను తాము అప్పగించుకొని ఇతరుల పట్ల ప్రేమ దయ చూపుతో దేవుని పోలిక కలిగినవారిగా జీవించేలా వారిని ప్రోత్సహించండి.

**ప్రార్థన మరియు సమర్పణ**

- బృందాన్ని ప్రార్థనకు సమర్పణకు నడిపించండి. బృందమంతా తమను తాము ప్రార్థనలో ప్రభువుకు సమర్పించుకోవాలి. దేవుడు తన పోలిక గురించి మరెక్కువగా మీరు బోధించేలా పరిశుద్ధాత్మ ద్వారా ఆయన పోలికలోనికి మార్చేలాగా అయనను ఎల్లప్పుడూ ప్రార్థిస్తూ వుండండి. ఒకరికొరకు ప్రార్థించండి. ఒకరినొకరు ప్రభువుకు సమర్పించండి.

**వారధి ప్రశ్న**

- వారధి ప్రశ్న నడగండి. అయితే ప్రశ్నకు జవాబివ్వవద్దు, లేక చర్చించవద్దు.

  **బేసిక్స్ –2**లో మనం దేవుని పోలికలో చేయబడ్డామని తెలుసుకున్నాం. దేవుని లక్షణాల గురించి త్రిత్వం గురించి పరిశుద్ధాత్మ గురించి ఆత్మావలోకనంలో ఆయన అధికారం గురించి కూడా తెలుసుకున్నాం. ఆయనే మన దేవుడు, తండ్రి, ప్రభువు, రక్షకుడు, ఆదరణకర్త. మీరు ఆయనకు ఏవిధంగా మిమ్మల్ని అప్పగించుకోగలరు? ఆయన వాక్యంలో నిలిచివుండగలరా? ఆయన పోలికను ప్రతిబింబించగలరా?




ప్రార్థన

**ముగింపు**

- సమావేశాన్ని ముగించే ముందు తుది ఆదేశాలనివ్వండి.
- కంఠత వచనం కార్డుల సహాయంతో వ్యక్తిగత ధ్యానాన్ని ప్రోత్సహించండి.
- అనువర్తనలకు అంతం లేదని ఉత్తేజపర్చండి.
- మీ స్వంత పాఠాలను రూపొందించుకోడానికి **బేసిక్స్** నమూనా నుపయోగించండి.
- బృందమంతా కలిసి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించండి. **బేసిక్స్–3** కొరకు నిరీక్షించండి.
- శిష్యులు దేవుని పోలికలో నిరంతరం కొనసాగేలా వారిని ఉత్తేజపర్చండి.

# అనువర్తన ప్రణాళిక

# మనలో ఉన్న దైవస్వరూపం



చిత్రపటం 12.1

# శిక్షకుని

# మార్గదర్శి



## • బేసిక్స్ గురించి

• క్రీస్తు సేవలో వున్న సహోదర సహోదరీలు - శిష్యత్వం

# బేసిక్స్ గురించి

## క్రీస్తు సేవలో వున్న సహోదర సహోదరీల కొరకు

## సంపూర్ణ శిష్యత్వం

### క్రీస్తు సేవలో వున్న సహోదర సహోదరీలు – శిష్యత్వం

ఈ శిష్యత్వ క్రమానికి ''**బేసిక్స్**'' అని పేరు. ఆంగ్లంలో 'క్రీస్తు సేవలో వున్న సహోదర సహోదరీలు' అనే అర్థం వచ్చేలా తొలి అక్షరాల సముదాయమే ''**బేసిక్స్.**'' యేసు క్రీస్తుకు శిష్యుడుగా వుండగోరే వ్యక్తిలో ఏ నియమాలుండాలో ''**బేసిక్స్**'' ప్రాముఖ్యంగా తెలియజేస్తోంది. **బేసిక్స్–1** గ్రంథనామం ''యేసే రాజు''. ఈ క్రమంలోని రెండవ గ్రంథం పేరు ''దేవుని స్వరూపం.'' ఇతర ''**బేసిక్స్**'' ప్రచురణల వివరాలు మొదటి అట్ట వెనుకవైపు కనిపిస్తాయి.

**వెబ్‌స్టర్స్ న్యూ కాలేజియట్ డిక్షనరీ** ఏడవ ప్రతి ''శిష్యుడు'' అనే పదాన్ని ఇలా నిర్వచిస్తోంది: ''ఒక వ్యక్తి బోధనల్ని అంగీకరించి వాటిని ప్రచారం చేయడంలో సహాయపడేవాడు.'' **వెబ్‌స్టర్స్ న్యూ కాలేజియట్ డిక్షనరీ** లో ఈ పదానికి ''అనుచరుడు'' ''విద్యార్థి'' అనే పర్యాయ పదాలు కనిపిస్తాయి. క్లుప్తంగా, ''శిష్యుడు'' అంటే ఒక వ్యక్తి బోధనల్ని గ్రహించి వాటి ననుసరిస్తూ వాటివైపు ఇతరుల్ని ప్రోత్సహించేవాడు'' అని అర్థం.

క్రైస్తవుడు యేసు క్రీస్తుకు శిష్యుడు, లేదా అనుచరుడు. కాబట్టి, క్రైస్తవ శిష్యుడనగా

- యేసుతో సంబంధాన్ని పెంపొందించుకొనేవాడు (యేసు బోధించినవాటిని తెలుసుకొని వాటి నంగీకరించేవాడని అర్థం.)
- యేసును మహిమపర్చే విధంగా జీవించేవాడు (యేసు ఉపదేశాలపట్ల విధేయత చూపేవాడని అర్థం.)
- ఇతరులకు యేసు గురించి చెబ్తూ వారాయనను అనుసరించేలా ప్రోత్సహించేవాడు (యేసు బోధల ప్రకారం జీవించేవాడని అర్థం.)

యేసు శిష్యులు ఆయన బోధల్ని తెలుసుకొని వాటిని తమ జీవితానికి అనువర్తించుకోవాలి. యేసు తన అనుచరులకు యిచ్చిన

- దేవుణ్ణి ప్రేమించు
- పొరుగువాడిని ప్రేమించు
- తోడి శిష్యుల్ని ప్రేమించు
- శిష్యుల్ని తయారు చేయి

అనే నాలుగు ఆజ్ఞలు ప్రధానంగా కనిపిస్తాయి.

## బేసిక్స్ విశిష్టత

అనేక సంవత్సరాల క్రితం సౌవార్తిక శిష్యత్వ కార్యక్రమాల్ని పరిశీలనాత్మకంగా అధ్యయనం చేయడం జరిగింది. ఈ అధ్యయనం విశ్వాసికి క్రీస్తుతో వుండవలసిన అన్యోన్య సంబంధాన్ని నొక్కి చెప్పింది. పాఠ్యాంశాలు ప్రధానంగా రక్షణ గురించి నిశ్చయత గురించి పాపక్షమాపణ గురించి ప్రార్థన గురించి బైబిలు అధ్యయనం గురించి ఆరాధన గురించి సౌవార్తీకరణ గురించి రూపొందాయి. ఈ పాఠ్యాంశాలు శిష్యత్వపు శీర్ష కోణానికి సంబంధించినవి (అంటే దేవుణ్ణి ప్రేమించడం ఆయన గురించి తెలుసుకోడం ఆయణ్ణి సేవించడం వంటివి).

అయితే ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి. విశ్వాసులు తమ పొరుగువారిపట్ల మరియు సహక్రైస్తవులపట్ల దేవుని ప్రేమను ఆచరణాత్మకంగా చూపే విషయంలో సౌవార్తిక శిష్యత్వ కార్యక్రమాల్లో అసమతౌల్యత కనిపిస్తోంది (ఇది శిష్యత్వపు సమాంతర కోణం).

ఈ అసమతౌల్యత నూతన శిష్యుల్లో అపోహలకు దారి తీస్తున్నట్లు పలు దేశాల్లో హార్వెస్టు అనేక సౌవార్తిక మరియు పెంతెకొస్తు సంఘాలతోబాటుగా చేస్తున్న పరిచర్యలో గమనించడం జరిగింది. క్రైస్తవులకు శీర్షకోణం వుంటే సరిపోతుందని, సమాంతర కోణం ఐచ్ఛికమని చెప్పడం ఒకానొక అపోహ. దీని ఫలితంగా, దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోడంలోను వాక్యానికి విధేయత చూపడం లోను శిష్యుల్లో అసమతౌల్యత కనిపించడంతోబాటు వారు ఎవరికి బోధిస్తున్నారో వారిని కూడా తమలాగే చేస్తున్నారు.

వేదాంతపరంగా స్వేచ్ఛాసంఘాలు ఈ సమతౌల్యతను తలక్రిందులు చేస్తాయి. వారి శిష్యత్వ శిక్షణా కార్యక్రమాలు సువార్తకున్న సామాజిక అర్థాన్ని బలంగా నొక్కి చెబ్తాయి (శిష్యత్వపు సమాంతర కోణం). అయితే ఇవి ఆత్మసంబంధంగా తిరిగి పుట్టడంమీద మరియు ఆధ్యాత్మికంగా వృద్ధి చెందడంమీద (శిష్యత్వపు శీర్ష కోణం) అంతగా దృష్టి పెట్టవు.

వాక్యాన్ని సమగ్రంగా సమతౌల్యంగా అర్థం చేసుకోడానికి యేసుకు అసలైన శిష్యుడుగా ఎదగడానికి శిష్యత్వపు రెండు కోణాలు (శీర్ష కోణం మరియు సమాంతర కోణం) అవసరం. సమగ్రమైన మరియు ''సంపూర్ణ'' శిష్యుల్ని సిద్ధపర్చే శిష్యత్వ కార్యక్రమాలు వాక్యానికున్న ఈ రెండు కోణాల మధ్య సమతౌల్యత పాటిస్తాయి. ఈ సమతౌల్యతనే మనం ''సంపూర్ణ'' అని పిలుస్తున్నాం.

ఇక్కడొక విషయం గమనించండి. క్రైస్తవ్యాన్ని ఆకర్షణీయంగా మలచే పలు శిష్యత్వ కార్యక్రమాలున్నాయి. యేసును అనుసరించడం శిష్యుని జీవితంలో అత్యంత ప్రధానమైన విషయమని యేసు స్పష్టం చేశాడు.

శిష్యత్వపు శిక్షణకు అవసరమైన సాహిత్యాన్ని మరియు బోధనోపకరణాల్ని **బేసిక్స్** పాఠ్యాంశాలు అందిస్తాయి. అంతే కాదు. ఈ పాఠాలు క్రైస్తవ జీవితంలో శీర్షకోణం మరియు సమాంతర కోణం మధ్య సమతౌల్యతను నేర్పిస్తాయి. వాక్యం గురించి అవగాహన వున్న క్రైస్తవ శిష్యుల ఆధ్యాత్మిక ఎదుగుదలకొరకు మరియు ఎవరి జీవితాలు దేవునికి ప్రపంచంపట్ల వున్న శీర్ష మరియు సమాంతర కోణాల్ని ప్రతిబింబిస్తాయో వారికొరకు ఈ కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.

## బేసిక్స్ ఆధారాంశాలు

- శిష్యత్వపు ప్రధాన లక్ష్యం తమ జీవితంలోని ప్రతి రంగంలోను క్రీస్తు ఆధిపత్యానికి లోబడే శిష్యుల్ని సిద్ధం చేయడం.
- సౌవార్తికరణ అంతిమ లక్ష్యం కాదు. సౌవార్తికరణ శిష్యత్వ ప్రక్రియకు ప్రారంభం. శిష్యత్వం లేని సౌవార్తికరణ వాక్యానుసారమైనది కాదు.
- బైబిలు సందేశంమీద మరియు ఆ సందేశాన్ని అనుభవపూర్వకంగా అనువర్తించుకోడం మీద శిష్యత్వం నిర్మితమౌతుంది.
- శిష్యత్వానికున్న మూల్యతను గుర్తించడం అవసరం.
- శిష్యత్వపు ప్రక్రియకు పరిణతి చెందిన అనుభవజ్ఞుడైన సలహాదారుని (శిక్షకుడు) ఆధ్వర్యంలో తక్కువ సంఖ్యలో శిష్యులున్న చిన్న బృందాలు అనుకూలంగా వుంటాయి.
- గృహ అధ్యయనం, మరియు ఇంటర్నెట్ తరగతులు వంటి పరోక్ష మార్గాలకంటె ఎదుటివారితో ప్రత్యక్షంగా మాట్లాడడం శిష్యత్వ శిక్షణలో మంచి ఫలితాలనిస్తుంది. ఇదొక సమర్థవంతమైన దీర్ఘకాలిక వ్యూహం. తరగతి గదికి ఆవల వాస్తవిక జీవన స్థితిగతుల నడుమ గడిపే సమయం ఈ శిష్యత్వ ప్రక్రియకు అవసరం.
- శిష్యత్వాన్ని ''బోధించడం'' అనే భావన కంటె దాన్ని ''గ్రహించడం'' అనే భావన సరైనది. ఉద్దేశపూర్వకంగానైనా లేక ఉద్దేశపూర్వకంగా కాకపోయినా సలహాదారులు (లేదా శిక్షకులు) శిష్యుల్ని తమలాగా తయారుచేస్తారనేది నిజం. తాము బోధించినవాటి ప్రకారం జీవించే సలహాదారులు (లేదా, శిక్షకులు) మాత్రమే తాము నేర్చుకున్నవాటి ప్రకారం జీవించే శిష్యుల్ని తయారు చేయగలరు.
- శిష్యత్వ పాఠ్యాంశాలు వాక్యాన్ని ఆధారం చేసుకొని వుండాలి. అప్పుడే అవి జీవితాల్ని మార్చగలవు. (**బేసిక్స్–1** పాఠ్యాంశాలకు ఆధారం యేసు బోధలు. **బేసిక్స్–2** పాఠ్యాంశాలు ఆదికాండంలోని భావనలతో ప్రారంభమై క్రొత్త నిబంధనలోని భావనలవరకు కొనసాగుతాయి.)
- క్రైస్తవ శిష్యత్వమంటే కేవలం వాక్యంపట్ల అక్షరాలా విధేయత చూపడం మాత్రమే కాదు. దేవుడు తనను విశ్వసించినవారిని తన ప్రేమతో తన ఆత్మతో నింపుతాడు. దేవుడు వారికి తన శక్తినిస్తాడు. వారాయనకు మనఃపూర్వకంగా లోబడతారు.
- **బేసిక్స్** పాఠ్యక్రమం శిష్యత్వానికి ఒక పరిచయం వంటిది. ఇదొక ప్రారంభం కాబట్టి ఈ పాఠాలతో శిష్యత్వం పూర్తయినట్టు కాదు. ఇంకా లోతైన విషయాల్ని తెలుసుకోడానికి అనుభవజ్ఞులైన సలహాదారుల సహాయాన్ని పొందడానికి ఈ పాఠ్యక్రమం రూపొందించబడింది.

- సంఘస్థులకు "సంపూర్ణ" (శీర్షకోణం మరియు సమాంతర కోణం) క్రైస్తవ సాక్ష్యం వుండాలంటే ఉత్తమమైన మార్గం వారు నూతన క్రైస్తవులుగా వున్నప్పటినుంచే వారికి సంపూర్ణత విషయంలో తర్ఫీదు యివ్వడం మాత్రమే.
- స్థానిక సంఘాల పరిచర్యలో సమతౌల్యత వుండాలంటే సంఘస్థులందరూ తమ తమ వ్యక్తిగత జీవితాల్లో ఈ సమతౌల్యతను పాటించాలి.

## బేసిక్స్ ఉపయోగించే సందర్భాలు

- వర్ధమాన దేశాల్లోని పట్టణాల్లో నగరాల్లో వున్న స్థానిక సంఘాల్లోని నూతన విశ్వాసుల్ని శిష్యుల్ని చేసే ప్రక్రియలో సంఘకాపరులకు మరియు సంఘనాయకులకు ఉపయోగపడే సాధనంగా వుండడమే **బేసిక్స్**-1 పాఠ్యక్రమం ముఖ్యోద్దేశం. అయితే ప్రపంచం నలుమూలల్లో పలు సందర్భాల్లో ఈ పాఠ్యక్రమాన్ని ఔత్సాహికంగా ఉపయోగిస్తుండడం వలన మూల దర్శనం విస్తృతమైన **బేసిక్స్-1**గా రూపొందింది.
- **బేసిక్స్** పాఠాలు నూతన విశ్వాసులకు మేలు కలిగించడంతో బాటు పరిణతి చెందిన క్రైస్తవులకు కూడా వారి విశ్వాసాన్ని ప్రయోగాత్మకంగా అనువర్తించుకోడానికి సహాయం చేస్తాయి.
- అయిదుగురు నుండి పదిమందివరకు సభ్యులున్న చిన్న బృందాలకొరకు **బేసిక్స్** పాఠ్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. అయితే దీన్ని అంతకన్నా ఎక్కువమంది సభ్యులున్న చిన్న బృందాల్లోను మరియు పెద్దబృందాల్లోను కూడా ఉపయోగించవచ్చు. అయిదుగురు నుండి పదిమందివరకు సభ్యులున్న చిన్న బృందం ఆదర్శవంతంగా వుంటుంది. అంత కన్నా ఎక్కువమంది సభ్యులున్నట్లయితే, వారిని మరొక శిష్యబృందంగా చేయవచ్చు.
- పాఠ్యాంశాల్ని పాఠాల్లోని అనువర్తనల్ని స్వేచ్ఛగా సౌకర్యంగా చర్చించుకోడానికి చిన్న బృందాలు అనుకూలంగా వుంటాయి. సంఘంలో లేదా గృహంలో లేదా అధ్యయనానికి ఈ పాఠాలు అనుకూలంగా వుంటాయి.
- శిష్యుల జీవితాలకు సహజంగా వర్తించే విధంగా నిరంతర అధ్యయనానికి వీలుగా అనువర్తనలకు అనుసరణలకు సమయం వుండేలాగా **బేసిక్స్** పాఠ్యాంశాల్ని రూపొందించడం జరిగింది. **బేసిక్స్** తరగతులు వారంలో ఒక రోజు జరగడం అనుకూలంగాను ప్రయోజనకరంగాను వుంటుంది.
- విస్తృతమైన విద్యార్హతలు విభిన్న నేపథ్యాలున్న వ్యక్తులు **బేసిక్స్**ను ఉపయోగించడం జరిగింది. ఈ శిష్యత్వ కార్యక్రమాల్ని అధ్యయనం చేయడానికి ఉన్నత విద్య అవసరం లేదు; కేవలం చదవడం వ్రాయడం వస్తే సరిపోతుంది. (శిష్యులకు కనీసస్థాయిలో ఎనిమిదవ తరగతి విద్యార్హత వుంటే సరిపోతుంది).

## విధానక్రమం – అన్వేషణ, మరియు శిష్యత్వం

**బేసిక్స్** పాఠాలు యుక్తవయస్కులు అధ్యయనం చేయడం కొరకు రూపొందించబడ్డాయి. శిష్యత్వ పాఠాల్ని బోధించే సలహాదారులు (లేదా, శిక్షకులు) సాంప్రదాయికంగా తరగతి గదుల్లో బోధించే ఉపాధ్యాయులు కాదు. సలహాదారులు (లేదా, శిక్షకులు) వాస్తవానికి బోధించనక్కర్లేదు. వారు బృందాన్ని అధ్యయనానికి నడిపిస్తారు, శిష్యులు వాక్యచర్చలు రూపకాన్ని సంగీతాన్ని ప్రధానభావనల్ని ఇతర అనుభవాల్ని ఆధారం చేసుకొని నిశ్చయాత్మక నిర్ణయాలు తీసుకొనేలాగా సహాయ పడతారు.

బృందంలో అధ్యయనం ప్రధానంగా వాక్యపఠనంమీద అన్వేషణ ప్రశ్నల్ని చర్చించడంమీద జరుగుతుంది. శిష్యులు వాక్యభాగాల్ని అర్థం చేసుకొని తమ జీవితానికి అనువర్తించుకొనేలాగా నిశ్చయాత్మక నిర్ణయాలు తీసుకొనేటట్టు **బేసిక్స్**లో ప్రశ్నలు రూపొందించబడ్డాయి. పాఠంలోని ప్రతి వాక్యభాగం తర్వాత ప్రశ్నలివ్వబడినప్పటికీ శిష్యులు ఈ పాఠాల్ని అర్థం చేసుకొని తమ జీవితానికి అనువర్తించుకోడంలో ఇతర ప్రశ్నల్ని కూడా ఉపయోగించుకోవచ్చు. బృంద సమావేశాల మధ్య పాఠ్యాంశాల్లోని భావనల్ని ప్రతిబింబిస్తూ జరిగే చర్చలు, సలహాసంప్రదింపులు, పాఠ్యానువర్తన మొదలైనవి వుంటాయి.

ముఖ్యవిషయమేమిటంటే సలహాదారులు (లేదా శిక్షకులు) బోధించకూడదు. వారు తరగతిలో తమ వాదన ప్రధానంగా వుండాలని కోరుకోకూడదు. ఇతర అధ్యయన తరగతుల్లో ఉండే బోధనావిధానాలు **బేసిక్స్** అధ్యయనానికి అనుకూలించవు.

**బేసిక్స్**లోని ప్రతి పాఠంలోను సమావేశాల నడుమ అంతకు ముందు నేర్చుకున్న అంశాల్ని అనువర్తించుకొనే అవకాశం లభిస్తుంది. ఒక వేళ శిష్యులకు అనువర్తన విషయంలో సహాయం అవసరమైనట్లయితే సలహాదురులు తమ సూచనలద్వారా అనువర్తనల విషయంలో వారికి సహాయపడ్తారు.

అనుసరణ **బేసిక్స్**లో అంతర్భాగం. అనుసరణలో రెండు అంశాలున్నాయి.

- పరిచయాలు: సలహాదారులు ప్రతి సమావేశాల నడుమ తప్పనిసరిగా ఒకసారైనా ప్రతి శిష్యునితో వ్యక్తిగత పరిచయం పెంచుకొని (1) వారితో పాఠం గురించి మరియు శిష్యుడు నేర్చుకున్న విషయాలగురించి చర్చించడం (2) అనువర్తనకు శిష్యుల్ని ప్రోత్సహించడం మరియు వారికి అనువర్తన విషయంలో సూచనలివ్వడం (3) అవసరమైనట్లయితే శిష్యునితోబాటు అనువర్తనను ఆచరణాత్మకంగా చేసి చూపడం వంటి క్రియలద్వారా ప్రోత్సాహకరంగా వుండాలి. (శిష్యుల్ని ముఖాముఖిగా కలుసుకోవడం ఉత్తమం. వ్యక్తిగతంగా కలుసుకోడం వీలుకాని పక్షంలో ఫోన్‌ద్వారా పలకరింపు, లేఖ వ్రాయడం, ఇ–మెయిల్ వంటి ప్రసార సాధనాలద్వారా శిష్యుల్లో ఆసక్తి పెంచుతూ వారికి సహాయకరంగా వుండాలి).

- నివేదిక సమర్పణ: తదుపరి బృంద సమావేశంలో సలహాదారులు శిష్యుల్ని గత పాఠం గురించి పునరాలోచన చేసి అనువర్తనలమీద నివేదిక సమర్పించమని అడగాలి. ఈ సమయంలో సలహాదారుడు శిష్యుల అవగాహనను అనువర్తనల్ని ఆమోదిస్తూ వారిని తదుపరి కార్యక్రమానికి నడిపించాలి. (ఇది మూల్యాంకన సమయంగా కూడా వుపయోగ పడుతుంది. శిష్యులు గత పాఠంలో నేర్చుకున్న విషయాల్ని ఎంతవరకు జ్ఞాపకం పెట్టుకున్నారో ఎంత మేరకు తమ జీవితానికి అనువర్తించుకున్నారో తెలుసుకోడానికి సహాయం చేస్తుంది.)

**సలహాదారులు**

సలహాదారులకు పాఠంలో విషయంలో సిద్ధబాటు ఎంత ముఖ్యమో బృంద సభ్యులకొరకు ప్రార్థిం చడం వ్యక్తిగత అనువర్తనల్ని ఆచరించడం కూడా అంతే ముఖ్యం.

- సలహాదారులు తాము బోధించేవాటిని ఆచరించి చూపడం అవశ్యకం. సలహాదారులు కూడా అనువర్తనల్ని వ్యక్తిగతంగా ఆచరించి చూపడం ప్రభావశాలిగా వుంటుంది.
- సలహాదారులు శిష్యులకొరకు చిత్తశుద్ధితో విజ్ఞాపన చేయడం అవశ్యకం. శిష్యత్వం బలపడి ఫలించాలంటే పరిశుద్ధాత్మ మీద ఆధారపడాలి.

శిష్యత్వపు తర్ఫీదులో వ్యక్తిగత సలహాలివ్వడం కూడా అత్యవసరమైనదే. కేవలం పాఠ్యాంశాల్ని బోధించి అనువర్తనల్ని చర్చించే సలహాదారులకంటె శిష్యుల్ని వ్యక్తిగతంగా కలుసుకొని వారి జీవితంలో ప్రమేయం కలిగివుండే సలహాదారులు మంచి ఫలితాల నివ్వగలరు. బృంద చర్చల నడుమ సలహాదారులు శిష్యులతో కనీసం రెండు స్థాయిల్లో ప్రమేయం కలిగి వుండే వీలుంది. ఈ రెండు విధానాల్ని యేసు తన శిష్యుల్ని తర్ఫీదు చేయడానికి వుపయోగించాడు.

- మొదటి స్థాయి: మాదిరి కలిగివుండడం. సలహాదారులు (1) తాము బోధించేవాటిని ఆచరించి చూపే ఉత్తమ జీవితాన్ని కలిగి వుండడం ద్వారా; మరియు (2) శిష్యులు నేర్చుకున్న పాఠ్యాంశాల్ని వారితోబాటు ఆచరించి చూపడం ద్వారా మాదిరి కలిగి వుంటారు.
- రెండవ స్థాయి: శిష్యుల జీవితంలో ప్రమేయం కలిగి వుండడం. సలహాదారులు అనువర్తనల విషయంలో శిష్యులకు సలహాలిస్తూ వారిని ప్రోత్సహిస్తారు. అయితే వారు శిష్యులతో సమయం గడిపి వారితో పరిచయం పెంచుకొని వారి జీవితంలో ప్రమేయం కలిగివుంటారు.

ఈ విధానానికి కొంత సమయం కావాలి. బయటి వాతావరణంతో కలవకుండా ఆదివారపు తరగతిలో బోధనా పద్ధతి లేదా గృహాల్లో బైబిలు అధ్యయన తరగతులు వంటివి విద్యార్థుల్ని తయారు చేయగలవుగానీ శిష్యుల్ని తయారుచేయడానికి యిది ఉత్తమమైన విధానం కాదు.

### శిష్యులు

శిష్యులకు సువార్త గురించి అంతకు ముందూ తెలిసివుంటుందనీ మరియు వారు క్రీస్తు ననుసరించడానికి నిర్ణయించుకున్నారనే భావనల్ని **బేసిక్స్** అంగీకరిస్తుంది. అవసరమైనట్లయితే **బేసిక్స్**–1లోని మొదటి మూడు పాఠాలు క్రీస్తులోని నూతన జీవం గురించి సరైన అవగాహననిస్తాయి.

యేసు శిష్యుడుగా వుండడమంటే ఏమిటో నిజంగా తెలుసుకోవాలనుకొని ఆయణ్ణి అనుసరించడానికి ఇంకా ఏ నిర్ణయం తీసుకోనివారిని  శిష్యత్వపు సమావేశానికి ఆహ్వానించవచ్చు. సలహాదారులు వారి అన్వేషణను అభినందిస్తూ వారు ప్రశ్నలడిగి తెలుసుకొనేలాగా అనుమతిస్తూ వారితో సమయం గడుపుతూ పరిశుద్ధాత్మ నడిపింపు మీద ఆధారపడ్తూ వారిని నడిపించాలి. వారిని విసికించవద్దు.

### నూతన సలహాదారులకు తర్ఫీదు

శిష్యులు **బేసిక్స్** పాఠాల్ని నేర్చుకుంటూ అనువర్తించుకుంటూ వున్నప్పుడు వారిలో ఎవరైనా సలహాదారులు కావాలనుకుంటున్నారేమోనని పరిశీలించండి. వారు కేవలం ఉత్తమ విద్యార్థులు, లేదా ఉత్తమ వక్తలు అయ్యుంటే సరిపోదు. వారిలో సలహాదారులకుండే లక్షణాలు వుండాలి.

సలహాదారుల తర్ఫీదులో మాదిరి జీవితం, తర్ఫీదు, మరియు అనుసరణ విధానాల్ని కూడా వుపయోగించవచ్చు:

- సలహాదారుడు ముందుగా **బేసిక్స్** పాఠాల్ని అధ్యయనం చేసి అనువర్తించుకొని వున్న వ్యక్తిని ఎన్నుకుంటాడు. తర్ఫీదులో వున్న సలహాదారుని వద్ద **బేసిక్స్** ప్రతి తప్పనిసరిగా వుండాలి.
- ఇరువురూ కలిసి నమూనా పాఠాన్ని, సలహాదారుని మార్గదర్శిని, మరియు సలహాదారుడు నడిపించే తదుపరి పాఠాన్ని సమీక్షించుకోవాలి.
- తర్వాత, సలహాదారుడు నడిపించే పలు సమావేశాల్ని తర్ఫీదులో వున్న సలహాదారుడు పరిశీలించాలి.
- సలహాదారుడి పరిశీలనలో మూల్యాంకనలో సహకారంలో తదుపరి కొన్ని పాఠాల్ని తర్ఫీదులో వున్న సలహాదారుడు నడిపించాలి.
- నూతన సలహాదారుడు క్రొత్త బృందాన్ని ప్రారంభించాలి. పాత సలహాదారుడు నూతన సలహాదారునికి అవసరమైనప్పుడు సలహాలివ్వాలి.
- నూతన సలహాదారుడు సలహాదారులుగా మరికొంతమందికి తర్ఫీదు యివ్వడానికి ఇదే విధానాన్ననుసరించాలి.

### పాఠ్యాంశాలమీద మరియు పాఠ్యాంశాల రూపంమీద తుది సూచనలు:

గతంలో గమనించిన విధంగా **బేసిక్స్** పాఠాలకు ఇతర పాఠాలకు పోలికే లేదు. **బేసిక్స్** పాఠాలు సాటిలేని పాఠాలు. ఉదాహరణకు, శిష్యత్వపు శీర్షకోణాన్ని మరియు సమాంతర కోణాన్ని ప్రతి

బింబించేలాగా **బేసిక్స్‌**లోని ప్రతి పాఠాన్ని ఉద్దేశపూర్వకంగా రూపొందించడం జరిగింది. **బేసిక్స్‌**లోని ప్రతి పాఠపు రూపం వయోజనుల అధ్యయన శైలి నియమాల మీద నిర్మాణమైంది. గతంలో గమనించినట్టుగానే సలహాదారుల్ని తయారు చెయ్యడం కొరకు వారి అవసరాలకొరకు **బేసిక్స్‌**ను రూపొందించడం జరిగింది.

- సలహాదారులు సమావేశాల్ని సంధానపర్చేటప్పుడు అన్ని పాఠాల్ని వుపయోగించాలి.
- అన్వేషణద్వారా అధ్యయనాన్ని ద్విగుణీకృతం చేసేటప్పుడు శిష్యులు బృందసమావేశాల్లో **బేసిక్స్‌** చివర్లో వున్న అధ్యయన మార్గదర్శిని మాత్రమే వుపయోగించాలి.
- శిష్యుల దగ్గర **బేసిక్స్‌** పుస్తకాలు లేనట్లయితే వారికొరకు సలహాదారులు అధ్యయన మార్గదర్శి ప్రతిని కంఠత వచనం కార్డుల్ని నకళ్లు తీసి సరఫరా చేయాలి.


పాఠ్యాంశాల విషయంలోను, మరియు పాఠ్యాంశాల రూపం విషయంలోను ఈ క్రింది విషయాల్లో **బేసిక్స్‌** సాటిలేనిదిగా పరిగణించబడుతోంది:

- ఏదైనా నిర్దిష్టమైన వేదాంతానికి సంస్థాగత సిద్ధాంతాలకు చెందని విధంగా **బేసిక్స్‌**ను రూపొం దించడం జరిగింది. **బేసిక్స్‌**కున్న ఈ సాటిలేని లక్షణాల్ని సలహాదారులు పాఠాల్లో చేర్చుకొని, లోతుగా చర్చించవచ్చు.
- వాక్యాన్ని అన్వేషించడంలోను అనువర్తించుకోవడంలోను **బేసిక్స్‌** పాఠాల్ని సాధనాలుగా వుపయోగించుకోవచ్చు. సలహాదారులు **బేసిక్స్‌** నమూనాలో అదనపు పాఠాల్ని కూడా రూపొం దించుకోవచ్చు.
- **బేసిక్స్‌**లో చర్చను ఉత్తేజపర్చడాన్ని పాఠం ముఖ్యోద్దేశాన్ని నొక్కి చెప్పడాన్ని సులభతరం చేసే సచిత్రవర్ణనలు కనిపిస్తాయి. అవసరమనుకున్నట్లయితే సలహాదారులు స్థానిక చిత్రకాలచేత మరికొన్ని సచిత్రవర్ణనలు కూడా గీయించవచ్చు.
- హార్వెస్ట్ ఇతర ప్రచురణల సమాచారం కొరకు, మరియు **బేసిక్స్‌**–2 తర్జుమా అనుమతికొరకు ఈ పుస్తకంలోని తొలి పుటల్ని చూడండి.

*మనమందరమును ముసుకులేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు .... ఆ పోలికగానే మార్చబడుచున్నాము.*

*-అపొస్తలుడైన పౌలు*

# Tools for Casting a Vision for the Church




## If Jesus Were Mayor


*Transformation and the Local Church*


Drawing on years of experience working with and training church leaders around the world, Bob Moffitt casts a challenging vision for local churches to put biblical principles into practice. He illustrates these teachings with real examples of local churches that have learned to serve their communities as if Jesus were their mayor, caring for the brokenness around them and giving visible evidence of His kingdom.

## The Church as a Window

*Seed Project Stories from Around the World*

In this video, you will observe six local churches from different parts of the world who find practical ways to serve their communities and demonstrate God's love for their neighbors. From a village community in Cambodia to the capital city of Uganda; from a middle class church group in Hong Kong to an urban slum church in Kenya, love may take different forms, but it never fails. Includes subtitles and audio tracks in several languages.





## Kingdom in the Slum

The story of a slum community in the Dominican Republic that experiences God's healing touch when the church discovers God's desire for them to care for more than just the spiritual needs of their neighbors. Illustrated in comic book style. Now also available on DVD video.


www.harvestfoundation.org

# Small Group Discipleship

## BASICS Wholistic Discipleship
*Book I: Jesus the King*





The first in the small group discipleship series, *Book I: Jesus the King* contains 11 lessons that emphasize the relationship believers have with Jesus as their king. These lessons encourage participants to understand that following Christ has implications in every area of one's life. Topics include *Salvation, The Meaning of Discipleship, The Kingdom of God, Commands of the King, Extending the Kingdom*, and more.




## BASICS Wholistic Discipleship
*Book II: The Image of God*

Book II contains 12 lessons that examine many of the characteristics of God, giving special consideration to the implications of how He wants His followers to be like Him. Topics include *Unity and Trinity, The Work of the Spirit, The Heart of the Father*, and more.

## BASICS Wholistic Discipleship
*Book III: The Church*





What we understand about the church comes mostly from tradition and our experience. This exciting volume looks at what Scripture says about various aspects of the Church, focusing on God's intentions for how we are to live out being the body of Christ.

www.harvestfoundation.org


# Ministry Training Materials

## On Earth As It Is In Heaven

*Making It Happen*




Featuring Bob Moffitt and Darrow Miller, this 12-session DVD video series is designed to challenge Christians to understand the broader task of discipling nations by introducing the concepts of biblical worldview, biblical wholism, and God's intended role for the church. An ideal resource for ministry groups, seminary classes, or adult Sunday school classes.





## Local Church Ministry Training

*Book I: Equipping God's People for Service*

Using an interactive teaching format, these eleven small group style Bible studies prepare churches to corporately demonstrate God's love to their neighbors. Participants search the Scriptures for themselves and seek ways to apply the principles they are learning.

## Local Church Ministry Training

*Book II: Mobilizing God's People for Service*




Building on the foundation laid by Book I, these lessons go further in helping churches be a window for the world to see God's good intentions for the healing of our brokenness and the coming of His kingdom.

www.harvestfoundation.org